సమావేశము - II
వాల్యూము - III
నెం. 2

వెల : రూ. 9-00
7 నవంబర్, 2014
శుక్రవారము,
(శక సం. 1936,
కార్తీకం - 16)

# తెలంగాణ శాసన పరిషత్ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | | |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | ... | 01 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 04 |
| 3. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 22 |
| 4. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు | ... | 22 |
| 5. | సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు | ... | 23 |
| 6. | 2014-2015వ సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) పై మొదటి రోజు సాధారణ చర్చ | ... | 23 |

# తెలంగాణ శాసన పరిషత్

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| **డెప్యూటీ చైర్మన్** | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | : | డా. వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## [రెండవ సమావేశము - రెండవ రోజు]

### శుక్రవారము, నవంబరు 7, 2014

[సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది]

[గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు]

### సభా కార్యక్రమము

శ్రీ డి. శ్రీనివాస్ : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఒక చిన్న పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : ముందు క్వశ్చన్ అవర్. క్వశ్చన్ నెంబర్ 268.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఈరోజు క్వశ్చన్ అవర్ ప్రారంభం చేసేముందు రెయిజ్ చేసిన ప్రశ్నలలో క్వశ్చన్ నెంబర్ 1 మరియు క్వశ్చన్ నెంబర్ 5 ఈ రెండు ప్రశ్నలు ఏ పాయింట్ ఆఫ్ ఆర్డర్ క్రింద చేశారు.

మిస్టర్ ఛైర్మన్ : బి.ఏ.సిలో మనం మాట్లాడుకున్న విధంగా దయచేసి పెద్దలు సహకరించాలి.

శ్రీ డి.శ్రీనివాస్ : క్వశ్చన్ అవర్ గురించి పాయింట్ ఆఫ్ ఆర్డర్ మాట్లాడుతుంటే, దీనికి మీరు క్లారిఫికేషన్ ఇవ్వాలి. నేనేమీ అడ్జర్న్‌మెంట్ మోషన్ మూవ్ చేయడంలేదు కదా? It is my right. దానికి క్లారిఫికేషన్ ఇవ్వాలి.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, నేను ఒక్కటే అడుగుతున్నాను. ఏ సభ్యులైతే క్వశ్చన్స్ నెం. 1, క్వశ్చన్ నెంబర్ 5 వేశారో మీరు మాకు ఇచ్చిన లిస్ట్ ఆఫ్ క్వశ్చన్స్‌లో కాంగ్రెస్ సభ్యులుగా ఉన్నారు. ఇవాళ మీరు వాళ్ళవి రెండు క్వశ్చన్స్ యాక్సెప్ట్ చేశారు. వాటిని ఏ రకంగా మనం కాంగ్రెస్‌పార్టీ సభ్యుల కింద చేశారా? ఏ రకంగా చేశారో తెలిస్తే మాకు అర్థమవుతుంది. ఎందుకంటే మీ ఆఫీసు నుండి మాకు వచ్చిన లిస్ట్‌లో వారు వేసిన క్వశ్చన్స్ అన్నీ కాంగ్రెస్‌పార్టీ సభ్యులు వేసినట్లుగా ఉన్నాయి. కాబట్టి ఆ రెండు క్వశ్చన్స్ మాకు వచ్చాయి. ఆ సభ్యులను ఏ పార్టీ కింద ట్రీట్ చేస్తున్నారు? దయచేసి క్లారిఫై చేయండి.

మిస్టర్ ఛైర్మన్ : యాస్ పర్ ది రూల్ ఏ విధంగా పర్మిట్ చేస్తున్నారో, ఆ విధంగానే పర్మిట్ చేయబడతది. సభ్యులు సభలో గతంలో ఉన్న సాంప్రదాయం ఎట్లుందో ఆ సాంప్రదాయం ప్రకారమే కొనసాగించబడుతుంది.

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, ఆ సాంప్రదాయమేందో మాకు చెప్పండి. ఆ రూలేందో మాకు చెప్పండి. మేము మిమ్మల్నేం అనట్లేదు కదా? మేము డిస్‌క్వాలిఫికేషన్ నోటీసు ఇచ్చినాం. దానిమీద I thank you for serving them the notice. దానిమీద మూడుమాసాలు టైమిస్తే దానివల్ల పర్పస్ సర్వ్ కాదు. యాక్ట్ యొక్క సాంక్టిటీనే పోతోంది. కనుక దయచేసి ఏ పార్టీ సభ్యుల కింద మీరు యాక్సెప్ట్ చేశారో చెప్పమని మేము చాలా మర్యాదపూర్వకంగా అడుగుతున్నాము. మేమేమీ డిస్టర్బ్ చేయడంలేదు.

(అంతరాయం)

I just want....... I am on my legs, I am not yielding, I don't want to answer them.

(అంతరాయం)

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : (శాసనసభ నియోజకవర్గం) హౌస్ జరుగుతోంది కాబట్టి ఆ ఇష్యూ ఇక్కడ లేవనెత్తడానికి వీలేలేదు ఏ రూలు ప్రకారంగా కూడా. Outside the House. How can it be allowed Sir?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి క్వశ్చన్ అవర్ కొనసాగించమని రిక్వెస్ట్ చేస్తా ఉన్నా. రెండవది మీరు ఏ క్వశ్చన్స్ అయితే అడగబడ్డాయో ఆ క్వశ్చన్స్‌నే మీకు అలా చేశాము. మీరు ఇచ్చిన క్వశ్చన్స్‌ను తీసుకున్నాము. మీరు నెంబర్ 1 కానీ, నెంబర్ 5 కానీ పెద్దలు ఆ

క్వశ్చన్ అడగలేదు కాబట్టి వాటి గురించి తరువాత మాట్లాడుకుందాం. క్వశ్చన్ అవర్ కొనసాగించాల్సిందిగా రిక్వెస్ట్ చేసుకుంటూ, 268 క్వశ్చన్.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్ : Sir, this is not fair, ఇప్పుడు మీరు మాకు సమాధానం చెప్పకుండా ఇలా దాటేస్తే అది కరెక్టు కాదు అధ్యక్షా. ఇప్పుడు మేము ఏమంటున్నాము?

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (శాసనసభ నియోజక వర్గం) గౌరవ ప్రతిపక్షనాయకులు అడిగేదానికి ఉలిక్కిపడాల్సిన పనిలేదు. అది స్ట్రెయిట్ రికార్డు. గౌరవ ఛైర్మన్‌గా చెప్పాల్సిన బాధ్యత ఉంది.

(అంతరాయం)

శ్రీ కె.తారక రామారావు : (సిరిసిల్ల) అధ్యక్షా, గౌరవ సభ్యులకు, గౌరవ ప్రతిపక్ష నాయకుల వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారిచ్చిన పిటీషన్‌ను మీరు విచారిస్తున్నారు. అది విచారణలో ఉన్న విషయాన్ని మీరు స్పష్టంగా చెప్పారు. సభ వెలుపల జరిగే కార్యకలాపాలకు సంబంధించి, సభవెలుపల జరిగే విచారణకు సంబంధించి ఈరోజు ప్రశ్నోత్తరాల సమయాని కంటే ముందు వారొక పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు కాబట్టి మీరు వారికి ఒక అవకాశమిచ్చారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటో వారు చెప్పలేదు. కేవలం సాంకేతికంగా సభ్యులు ఏ పార్టీకి సంబంధించినవారో అడిగారు. మీరు దానికి స్పష్టంగా చెప్పారు అధ్యక్షా. ఇది సభ వెలుపల జరుగుతున్న విచారణ. ఆ విచారణకు సంబంధించి దయచేసి వారితో సభ వెలుపల తీసుకోండి. మీరు బి.ఏ.సిలో అనుకున్న విధంగా ప్రశ్నోత్తరాలను కొనసాగించండి. దయచేసి సభ్యులందరికీ కూడా అవకాశమివ్వాలని కోరుతున్నాము.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : క్వశ్చన్ అడిగిన గౌరవ సభ్యులు కాంగ్రెస్ వారా? లేక టి.ఆర్.ఎస్ వారా? తెలియజేయండి. లేకపోతే మేము ప్రశ్నలు అడిగే అవకాశాన్ని కోల్పోతున్నాము. వారు ఏ పార్టీకి చెందినవారో దయచేసి చెప్పండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర్ రెడ్డిగారూ, మీరు చెప్పిన విషయం నా దృష్టిలో ఉంది. తప్పకుండా పరిశీలిస్తాను. రెండవది దీనిలో రాజ్యాంగపరమైనటువంటి సమస్యలుంటాయి కాబట్టి వారు సమయమడిగారు. సమయమివ్వడం జరిగింది. దయచేసి క్వశ్చన్ అవర్‌కు అడ్డుతగలవద్దని రిక్వెస్ట్ చేస్తా ఉన్నా.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : సమయం ఎట్లా ఇచ్చారు? కాంగ్రెస్ కోటాలో ఇచ్చారా?

మిస్టర్ ఛైర్మ[illegible]. ఒకసమస్య ఒకరిస్తే వారు సమయమడిగారు కాబట్టి సమయమిచ్చాము. ఒక సమస్య అడిగితే సమయమిచ్చాము. ఇది కోట కాంగ్రెస్‌దా, ఇంకొకరిదా అని ఉండదు.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : ప్రశ్నలడిగిన సభ్యులు కాంగ్రెస్ వారా? టి.ఆర్.ఎస్ వారా?

మిస్టర్ ఛైర్మన్ : ఈ విషయం ఎగ్జామిన్‌లో ఉంది. తప్పకుండా పరిశీలిస్తాం. క్వశ్చన్ అవర్, క్వశ్చన్ నెం .268.

(అంతరాయం)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) ఏ సభ్యుడైనా ఏ ప్రశ్న అయినా అడగడానికి అవకాశముంటుంది. పార్టీలతో సంబంధంలేదు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : అది పరిశీలనలో ఉందని చెప్పాను. అది పరిశీలనలో ఉంది పరిశీలించి చెప్తానని చెప్పాను కదా? దయచేసి మీరు కూర్చోండి.

(తీవ్ర అంతరాయం)

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు, అదే విధంగా గౌరవ ప్రతిపక్షనాయకులకు ఒక విజ్ఞప్తి. శాసనసభ్యులు కానీ, శాసనమండలి సభ్యులు కానీ పార్టీలు మారడమనేదేమీ కొత్త కాదు. గౌరవ ప్రతిపక్షనాయకులు కూడా ఇదివరకు అధికారపార్టీలో ఉన్నారు. వారికి ఈ విషయం అందరికంటే బాగాతెలుసు. ఎందుకంటే వారు మంత్రిగా పనిచేస్తున్న క్రమంలో 2004 నుంచి 2009 సంవత్సరం వరకు కూడా ఇలాంటి ఉదంతాలెన్నో చూశాము. ఇదేమీ కొత్తకాదు. ఇదేదో కొత్తగా మొట్టమొదటిసారి జరుగుతున్నట్లు, ఇదివరకు జరగనిదేదో జరుగుతున్నట్లు మాట్లాడడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. రెండవది, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటూ లేచారు. I would urge the Hon'ble Leader of Opposition to quote the Rule, if any. ఏ రూలు ప్రకారం వారు ఈ రోజు మిమ్మల్ని క్లారిఫికేషన్ అడుగుతున్నారు. ఏమైనా నోటీసు ఇచ్చారా? పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ బిజినెస్‌రూల్స్‌లో ఏ రూల్ ప్రకారం గౌరవ ప్రతిపక్షనాయకులు అడుగుతున్నారనేది చెప్పినట్లయితే ఈ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నదానికి అర్థముంటుంది. ప్రతి సందర్భంలో అవాంతరాలు, ఆటంకాలు కలిగించడమే ఒక సాంప్రదాయంగా పోవడమనేది

దయచేసి ఏమైనా పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటూ ఉంటే బిజినెస్ రూల్స్‌లో ఏదైనా రూల్ పొజిషన్ ఉంటే దానిని కోట్ చేయమని కోరండి అధ్యక్షా. లేని పక్షంలో ప్రశ్నోత్తరాలను కొనసాగించండి. వారు పదే పదే ఒక్కటే మాట అంటూ ఉన్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, సభ మెలుపల విచారణ జరుగుతోంది. అధ్యక్షా, They are questioning the authority of the Chair. ఛెయిర్ అథారిటీని క్వశ్చన్ చేసే అధికారం ఇక్కడ ఎవరికీ లేదు. ఇంకొక విషయం. సభ్యులెవరికైనా ప్రశ్నలడిగే హక్కుంది. ఇక్కడిదాకా వచ్చేవరకే ఒక పక్షానికి సంబంధించినవాళ్ళం తప్ప ఇక్కడికొచ్చిన తరువాత ప్రతీ సభ్యుడికీ కూడా ఖచ్చితంగా ప్రజల పక్షాన ప్రశ్నలడిగే హక్కుంది. కాబట్టి ఈ సభలో ఉండే ప్రతీ సభ్యుడు కూడా ఖచ్చితంగా ప్రశ్నోత్తరాల సమయంలో పాల్గొనే అవకాశం, అధికారముంది. మీ అధికారాన్ని ప్రశ్నించే అధికారం ఇక్కడెవరికీ లేదు. సభ మెలుపల విచారణ జరుగుతోందని మీరు స్పష్టంగా చెప్పిన తరువాత ఇంకా దానిమీద రాద్ధాంతం చేయడం తగదు. రూల్ పొజీషన్ ఏమైనా ఉంటే, రూల్ ఏమైనా ఉంటే బిజినెస్ రూల్స్‌లో కోట్ చేయమని చెప్పండి. లేనిపక్షంలో ప్రశ్నోత్తరాలను కొనసాగించండి.

(తీవ్ర అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర్ రెడ్డిగారూ, దయచేసి ఒక్క నిమిషం ఉండండి.

(తీవ్ర అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మీరు ఒక ప్రస్తావన చేశారు.

(తీవ్ర అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఒక్క నిమిషం ఆగండి. దయచేసి అందరూ కూర్చోండి.

(తీవ్ర అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్ : నేనొక్క విషయం చెప్తున్నాను. మాట్లాడే అవకాశమివ్వకపోతే ఎలా? మీరు మాట్లాడనివ్వాలి. That is very bad. సాంప్రదాయం ప్రకారం ఎల్. ఓ.పి మాట్లాడుతున్నప్పుడు మిగిలిన వారు కో-ఆపరేట్ చెయ్యాలి.

(తీవ్ర అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ప్లీజ్ దయచేసి కూర్చోండి. నేను మీ అందర్నీ రిక్వస్ట్ చేస్తున్నాను. మీరంతా ఎంతో అనుభవజ్ఞులు. ఎన్నో సంవత్సరాలుగా మంత్రులుగా చేసినటువంటివాళ్ళు మేధావులు ఈ సభలో ఉన్నారు. బి.ఏ.సిలో మాట్లాడిన తరువాతనే, మీ అందరి అభిప్రాయం తీసుకున్న తరువాతనే క్వశ్చన్ అవర్ తీసుకోవడం జరిగింది. ఎవరైతే కాంగ్రెస్ సభ్యులున్నారో, ఎవరైతే సభ్యులు టి.ఆర్.ఎస్‌లో కలిశామని చెప్పారో దానిని పరిగణనలోకి తీసుకోకుండా వాళ్ళకి నోటీసు ఇవ్వడం జరిగింది. వాళ్ళు సమయమడిగారు. ఆ సమయం ఇవ్వడం జరిగింది. రాజ్యాంగ ప్రకారంగా, చట్ట ప్రకారంగా చర్యలు తీసుకున్నాను. నేను మీ అందరికన్నా చిన్నవాడిగా ఉండవచ్చు. దయచేసి ఈ సీటును గౌరవించమని మిమ్మల్ని కోరుతున్నాను. సీనియర్ సభ్యులు సహకరించకపోతే నేను చేయగలిగేది ఏమి లేదు. దయచేసి కో-ఆపరేట్ చేయండి.

(తీవ్ర అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, ఇప్పుడు వీళ్ళు ఇంటర్‌ఫియర్ అవడం కరెక్టు కాదు.

(తీవ్ర అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : సార్, దయచేసి మీరు కూర్చోండి.

(తీవ్ర అంతరాయం)

శ్రీ డి.శ్రీనివాస్ : లేదుసార్, మీరొక మాట అన్నారు. మీతో సహకరించాలనే మాట అన్నారు. మేము ఈ హౌస్‌ను అడ్డగించాలని కానీ, క్వశ్చన్ అవర్‌ను సాగనియ్యవద్దనే ఉద్దేశ్యం ఏమాత్రమూ లేదు. మేము టెక్నికల్‌గా, ప్రజలందరూ గమనిస్తున్నారు కనుక, మేము డిస్‌క్వాలిఫికేషన్ నోటీసు ఒకటి ఇచ్చినాము. ఆ తరువాత మీరు మెంబర్స్‌కు క్వశ్చన్ వేసే అవకాశం ఇచ్చిన్రు. మీరు అవకాశమెందుకు ఇచ్చారని అనడంలేదు నేను. అయితే వాళ్ళని మీరు ఏ సభ్యులుగా ట్రీట్ చేసే అవకాశమిచ్చారని అడుగుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ : అది నా పరిశీలనలో ఉందని చెప్పాను.

(తీవ్ర అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు క్వశ్చన్ అవర్.

(తీవ్ర అంతరాయం)

డా. టి. రాజయ్య : (స్టేషన్ ఘన్‌పూర్) అధ్యక్షా, ఒక్కొక్కసారి ఒక్కొక్క ప్రశ్న వివిధ పార్టీలవాళ్ళు కూడా అడుగుతారు. ఆ ప్రశ్న అడగడానికి సభ్యుడైతే సరిపోతుంది. పార్టీతో సంబంధం లేకుండా ప్రశ్నలడుగుతారు. వివిధ పార్టీలు కూడా ఒకేరకమైన ప్రశ్న అడగడానికి ఉంటుంది. అప్పుడు రెండు, మూడు పార్టీలకు సంబంధించిన సభ్యుల పేర్లు కూడా దాంట్లో వస్తాయి. కాబట్టి సభ్యులుగా వారికి గౌరవమిచ్చి వారికి అవకాశమివ్వాలి తప్ప పార్టీలను బట్టి

అవకాశమివ్వడం ఉండదు. వివిధ పార్టీల వాళ్ళు కలిసి కూడా ఒకటే ప్రశ్న అడగడానికి అవకాశముంటుంది. సభ్యుడైతే చాలు ప్రశ్న అడగడానికి అవకాశము, హక్కు ఉంటుంది.

(తీవ్ర అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వరరావుగారూ, మాట్లాడండి.

డా. కె.నాగేశ్వర్ : (పట్టభద్రుల నియోజక వర్గం) అధ్యక్షా, లెజిస్లేచర్ ప్రొసీజర్స్‌కు సంబంధించిన సున్నితమైన అంశాలున్నాయి. ఒక వాదనేమంటే పది ప్రశ్నలుంటే సభ్యులందరూ అడిగిన ప్రశ్నలు లాటరీ తీసి ఏ ప్రశ్న వస్తే ఆ ప్రశ్న వెయ్యరు. ఇది మనకు కూడా తెలుసు. పార్టీలవారీగా ప్రశ్నల సంఖ్యను కేటాయిస్తారు. ఇది నిజము. రెండవది ఒకసారి ప్రశ్న అడిగిన తరువాత అది పార్టీవారి ప్రశ్న కాదు సభ్యుడి ప్రశ్న. దానిపైన ఎవరైనా అనుబంధ ప్రశ్నలు అడగవచ్చు. అందువల్ల ఈ రెండింటినీ పరిశీలించడానికి బిజినెస్ అడ్వయిజరీ కమిటీ మీటింగ్ మీరు మధ్యాహ్నం పెట్టుకోండి. ఎందుకంటే ఇది సభలో తేలే అంశంకాదు. బి.ఏ.సిలో తేల్చుకోండి. ఈలోగా క్వశ్చన్ అవర్‌లో మిగతా ప్రశ్నలన్నా కంప్లీట్ చేసుకుందాం అధ్యక్షా. దానికన్నా మిగతా ప్రశ్నలున్నాయి. ఇప్పుడు మా ప్రశ్నలున్నాయి. ఈ కాంట్రవర్సీ లేని ప్రశ్నలున్నాయి. నా కోరికకూడా ఇట్లాంటి కాంట్రవర్సీ ప్రశ్నలు మీరు మధ్యాహ్నం డిస్కషన్ చేసి బి.ఏ.సిలో ఒక అభిప్రాయానికి వచ్చాక కావాలంటే రేపు ఆ ప్రశ్నలు తీసుకోండి. ఈలోపు మిగతా ప్రశ్నలు కంప్లీట్ చేసుకుందాం.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి : (సూర్యాపేట) అధ్యక్షా, ఇక్కడ స్పష్టంగా రెండో ప్రశ్నలో కనబడుతోంది. సర్వశ్రీ ధర్మపురి శ్రీనివాస్‌గారు, ఎం.రంగారెడ్డిగారు, డాక్టర్ కె.నాగేశ్వర్‌గారు ఒకే ప్రశ్న వేశారు. వారు ముగ్గురూ ఒకేపార్టీ సభ్యులు కారు కదా? ఎవరు వేసినా ప్రశ్నలు వేసిన వారందరికీ కూడా ఇక్కడ కోట్ చేసి ఇచ్చినాము. ఏ పార్టీవారిని అక్కడ మెన్షన్ చేయలేదు. లేనప్పుడు దాంట్లో ఎల్.ఓ.పిగారికి ఎందుకు అనుమానం. దీనిమీద చర్చ ఏమవసరముంది. ప్రశ్నమీద చర్చ రానివ్వండి. మీరు వేసిన ప్రశ్న మీద మీకు విశ్వాసం ఉంటే చర్చ రానివ్వండి. దీనిమీద ఎందుకండి. దీనిమీద ఏమైనా ఏ పార్టీవాళ్ళు అని ఏమైనా రాసి ఉందా? స్పష్టంగా దీనిలో పేర్కొనబడింది. మొదటి ప్రశ్న సర్వశ్రీ వి.భూపాల్‌రెడ్డిగారు, ఎస్.జగదీష్‌రెడ్డిగారు, కొంపల్లి యాదవరెడ్డిగారు. రెండవ ప్రశ్నలో నాగేశ్వర్‌గారున్నారు. ఈ రకంగా స్పష్టంగా సభ్యులపేర్లు పేర్కొన్న తరువాత లేని సమస్య తీసుకొచ్చి, పార్టీల సమస్య తీసుకొచ్చి ఎందుకు ఎల్.ఓ.పిగారు సభా సమయాన్ని వృథా చేయాలనుకుంటున్నారో మాకైతే అర్థం కావడంలేదు.

శ్రీ డి.శ్రీనివాస్ : [illegible] అనుమానాన్ని మిమ్మల్ని అడిగినాం. టెక్నికల్ డౌట్ అడిగాం. మీరు దానికి జవాబివ్వండి. చెప్పండి మేము యాక్సెప్ట్ చేస్తాము. దీనికి సభ్యులు జవాబివ్వరు. రెండవదేమంటే సాంప్రదాయబద్ధంగా ఏదైతే నడుస్తూ ఉంటాయో అవి నడుస్తున్నప్పుడు మనకేం కాదు. ఇప్పుడు కాంట్రవర్సీ ఉంది కనుక ఇక్కడ నేను వాళ్ళకి ప్రశ్న ఎందుకిచ్చారని అడగడంలేదు. వాళ్ళని ఏ పార్టీకింద ట్రీట్ చేశారో చెప్పమన్నాను. నార్మల్‌గా ఏంటంటే పార్టీవైజ్‌గా క్వశ్చన్స్ ఇస్తారు.

(అంతరాయం)

శ్రీ జి. జగదీష్‌రెడ్డి : అధ్యక్షా, ఆల్‌రెడీ రూలింగ్ ఇచ్చారు మీరు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఒక్క నిమిషం ఓపిక పట్టండి.

శ్రీ డి.శ్రీనివాస్ : మీరు దయచేసి మాయొక్క ఇష్యూ ఏదైతే రెయిజ్ చేశామో దానిని పరిగణనలోకి తీసుకున్నాము, ఎగ్జామిన్ చేస్తామన్నారు. ఎగ్జామిన్ చేసిన తరువాత సోమవారం నాడు మీరు రూలింగ్ ఇవ్వండి. అది పద్ధతి కానీ ఇది కరెక్టు కాదు అధ్యక్షా. We are prepared to co-operate with the House. బి.ఏ.సిలో ఒకమాట వచ్చి క్వశ్చన్ అవర్ అయిన తరువాతనే అడ్జర్న్‌మెంట్ మోషన్స్ అంటే యాక్సెప్ట్ చేశామా మేము. ఇప్పుడు ఇది క్వశ్చన్ అవర్‌కు సంబంధించిన అంశం కనుక రెయిజ్ చేసినాము. లేకపోతే డిస్టర్బ్ చేసే ఉద్దేశ్యం ఏమీలేదు. మీ రూలింగ్ మీరు ఎగ్జామిన్ చేసిన తరువతే ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : థ్యాంక్యూ, ఇప్పుడు 268 క్వశ్చన్.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

### సింథటిక్ మిల్క్ విక్రయం

ప్రశ్న నెం. 268. (1)

సర్వశ్రీ వి. భూపాల్‌రెడ్డి, ఎస్ జగదీశ్వర్ రెడ్డి, కొంపల్లి యాదవరెడ్డి, ఎం.ఎల్.సి.లు.

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రిగారు (వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి) దయచేసి ఈ క్రింద విషయములు తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో సింథటిక్ మిల్క్‌ను విక్రయిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అధిక పాల దిగుబడి కొరకు పాల ఉత్పత్తిదారులు రసాయన ఇంజక్షన్లను ఉపయోగిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) [illegible] విషయంలో తీసుకున్న చర్య ఏమి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి) (డా. టి. రాజయ్య)

(అ) లేదండీ.

(ఆ) అవునండీ. దాదాపు పాలఉత్పత్తి అధికంగా రావడం కోసం.

(ఇ) ఈ ఆక్సిటోసిన్ ఇంజక్షన్ అనేది మన రాష్ట్రంలో తయారు కానప్పటికీ, మన దగ్గర ఉన్న డ్రగ్ కంట్రోల్‌వారు ఇన్వెస్టిగేట్ చేసి దాదాపు రెండు మందుల దుకాణాలు, నలుగురు పశువుల దాణా అమ్మకందారుల నుండి లేబుళ్లులేని 100 ఎంఐల ఆక్సిటోసిన్ ఇంజక్షన్లను 1328 వయల్స్‌ను స్వాధీనం చేసుకొని వాటిని గౌరవ న్యాయస్థానంలో ఉంచడమైంది. కేసులు దర్యాప్తులో ఉన్నాయి.

శ్రీ వి. భూపాల్ రెడ్డి : (స్థానిక సంస్థలు) విషయమేమంటే ఏదైతే వార్తలు పేపర్లో వచ్చిందో హెరిటేజ్‌వాళ్ళా, లేక ఏ కంపెనీ వాళ్ళు ఉపయోగించి, విక్రయించారనే సమస్య ఒకటి. నిజంగా ఇది జరిగినట్లుంటే ప్రభుత్వం దీనిమీద తీసుకున్న చర్య ఏమిటని అడగడం జరిగింది. నేను మంత్రిగారిని కోరుతున్నాను. వార్తలలో వచ్చిందేంటంటే హెరిటేజ్‌వాళ్ళు కల్తీ చేసినారనే మాట వచ్చింది. అది అవునా, కదా అని చెప్పండి.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చెప్పిన సమాధానం తప్పు చెప్పారని అనడంలేదు. కానీ క్వశ్చన్‌కు డిపార్టుమెంట్‌వారు దానిని ఏ రకంగా వారికి రిప్లై పంపించారో తెలియదు కానీ దీంట్లో ముఖ్యమైన విషయము మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున సింథటిక్ మిల్క్ తయారు చేస్తున్నారనే కంప్లైంట్ ఉంది. ఆ సింథటిక్ మిల్క్ ద్వారా ముఖ్యంగా చిన్న పిల్లలకు చాలా హాని జరుగుతుంది. కాబట్టి ఈ సింథటిక్ మిల్క్ ఎక్కడెక్కడ తయారౌతున్నదీ, వాటి ఆరిజినేషన్ ప్లేసులు ఏమిటనేది ముఖ్యంగా తెలుసుకోవల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉంది.

10.20 ఉ. ఈ సింథటిక్ మిల్కులో ఫార్మాలిన్ అనే కెమికల్‌ను కలుపుతున్నారు. ఇదొక ఇట్ప్రుటట్ర్బీజీర్ఛి. పాలు చెడిపోకుండా కొంత ఎక్కువ కాలం నిలువ ఉండేందుకు దీన్ని వాడుతున్నారు. ఈ ప్రిజర్వేటివ్ వలన చాలా అనారోగ్యానికి గురయ్యే దశలు చాలా వచ్చాయి. వాటి గురించి ఎంక్వయిరీ జరిగింది. అధ్యక్షా, మూడు బ్రాండెడ్ కంపెనీలను దాంట్లో హెరిటేజ్ కంపెనీ. కలిపి కేరళలో ఇన్వెస్టిగేషన్ జరిగిన తరువాత దానిని బ్యాన్ చేయడానికి ఒక జీ.ఓ కూడా ఇష్యూ చేయడం జరిగింది. నేను మంత్రిగారిని అడిగేదేమంటే ఈ ఫార్మాలిన్ అనేది మన రాష్ట్రంలో కూడా పెద్ద ఎత్తున వాడుతున్నారనేది చాలా ప్రచారంలో ఉంది. కాబట్టి దీనిపైన తక్షణమే చర్య తీసుకుని ఈ ఫార్మాలిన్ వాడకుండా కట్టుబడి చేయడమూ, ఈ సింథటిక్ మిల్క్ ఎక్కడైతే ఆర్జినేట్ అవుతుందో ఆ పాయింట్లన్నింటినీ కూడా గుర్తించి వాటిపైన తీవ్రమైన చర్య తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. వీటిపైన చర్య తీసుకోవాలని, కోరుతున్నాను. దీనిపై మంత్రిగారిని సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రంలో కేవలం విజయా డైరీయే కాకుండా ప్రైవేటు యాజమాన్యంలో ఎన్నో సంస్థలు పాల విక్రయాలు చేస్తున్నాయి. కల్తీ పాలు ఆ విక్రయాలు చేయడంవల్ల ప్రజలందరూ కూడా అనారోగ్యానికి గురవుతున్నటువంటి విషయాన్ని గమనించాలి. ఎందుకంటే లాభం ఎక్కువ రావాలనే సంకల్పంతోటి వివిధ పాల ఉత్పత్తిదార్లంతా ఎన్నో రకాలైన విష పదార్థాలు దాంట్లో కలిపి విక్రయిస్తున్నటువంటి విషయం మా దృష్టికి వచ్చింది. విజయా డైరీ కాకుండా ఇతర పాల ఉత్పత్తి సంస్థలు ఎన్ని ఉన్నాయి? మన రాష్ట్రంలో ఆ పాల ఉత్పత్తి సంస్థల్లో ఉత్పత్తి చేసే పాలను పరీక్ష చేసేటటువంటి యంత్రాంగం ప్రభుత్వంలో ఉన్నదా? ఉన్నట్లయితే, ఇదివరకు గతంలో పరీక్షించినట్లయితే ఏ ఏ సంస్థలల్లో అటువంటి విష పదార్థాలు కలిపినట్లుగా ఏమైనా ప్రభుత్వ దృష్టికి వచ్చాయా అనేటటువంటి విషయం మీద, స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి : (స్థానిక సంస్థలు) పాలు అనేది చిన్నపిల్లల ఆరోగ్యానికి సంబంధించిన విషయం. ఈ పాల ఉత్పత్తిదారులు చాలామంది ఫార్మాలిన్ కలపడం వల్ల చిన్న పిల్లల ఆరోగ్యాలు చెడిపోతున్నాయని తెలిసింది. కల్తీ పాలను ఉత్పత్తి చేస్తున్నటువంటి ఉత్పత్తిదారులను కేరళ రాష్ట్రంలో బ్యాన్ చేశారు. మరి ఇక్కడ కూడా ఎన్ని కేసులు గుర్తించడం జరిగింది. అటువంటి కేసులు మీ దృష్టికేమైనా వచ్చాయా? పాలను కల్తీ చేస్తున్నటువంటి వాళ్ళపైన ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? ఆ ఉత్పత్తిదారులను బ్యాన్ చేయడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ఆలోచన ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు : (స్థానిక సంస్థలు) అధ్యక్షా, ఒక స్టేజ్‌లో చిన్నపిల్లల దగ్గర్నుంచి విద్యార్థి దశ వరకు కూడా వాళ్ళ బ్రెయిన్ డెవలప్‌మెంట్ కొరకు పాలు త్రాగడం ద్వారా వల్ల కొంతవరకు అభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశ్యంతోనే ప్రతీ తల్లీ కూడా తల్లిపాలు ఆపిన తరువాత పాలు తాగించే పరిస్థితులు మన దేశంలో ఉన్నాయి. అయితే ఈ ఫార్మాలిన్ అనే కెమికల్‌ను కలపడంద్వారా ముఖ్యంగా

చిన్నపిల్లల్లో మెదడు అభివృద్ధి ఆగిపోతుందనీ, దానిపై పూర్తిస్థాయిలో ప్రభావం పడుతుందనేటటువంటి విషయం వాస్తవమేనా? ఒకవేళ మన ప్రక్కనున్నటువంటి కొన్ని రాష్ట్రాలు పాల ఉత్పత్తిదారులు అమ్ముతున్నటువంటి పాలను టెస్ట్ చేసి దాంట్లో ఈ కెమికల్ కలుపుతున్నట్లుగా నిర్ధారించడానికి టెక్నికల్ కమిటీలను ఏర్పాటు అప్పాయింట్ చేసి, ఆ టెక్నికల్ కమిటీస్ ఎగ్జామినేషన్ చేసి ఈ పాలలో కల్తీ జరుగుతున్నట్లు నిర్ధారించినందున నాలుగు ప్రయివేట్ పాలడెయిరీలకు సంబంధించిన విక్రయాలను బ్యాన్ చేసినటువంటి విషయం కేరళలో జరిగింది. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా ఇక్కడ అమ్ముతున్నటువంటి పాలపైన గతంలో ఇటువంటి పరీక్షలు చేయడం ఏమైనా జరిగిందా? లేకపోతే గతంలో నిర్వహించకపోయినా ఇకనైనా అటువంటివి నిర్వహించి ఎంత పెద్దవాళ్ళయినా, కూడా వాళ్ళందరిమీదా కూడా చట్టపరంగా చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యానికి ఎఫెక్టు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దయచేసి ఆ రకమైన చర్యలు తీసుకుంటారా అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కర్నె ప్రభాకర్ః (నామినేటెడ్) అధ్యక్షా, వ్యాపారమే ధ్యేయంగా పాలడెయిరీలు నడుస్తున్నాయి. దానిలో అనుమానంలేదు. ప్రభుత్వరంగ డెయిరీలను పక్కకు పెట్టేసి గతంలో ప్రైవేటు డెయిరీలను ఎంకరేజ్ చేసినటువంటి సందర్భంలో, ప్రొక్యూర్‌మెంట్ ఎప్పుడు ఎక్కడ స్టార్ట్ అవుతుందని గమనిస్తే, తెల్లవారుఝామున నాల్గైదు గంటలకు ప్రారంభమై చిల్లింగ్ సెంటర్‌కు వచ్చేసరికి దాదాపు తొమ్మిదిన్నర, పదవుతుంది. పాలను భద్రపరచుకోవడానికి కాస్టిక్ సోడాలను కూడా కలుపుతున్నారు. అదేగాకుండా, పాలు హైదరాబాద్‌కు వచ్చిన తరువాత ప్యాకింగ్ జరుగుతోంది. హైదరాబాద్‌దాకా ట్యాంకర్లద్వారా తీసుకువచ్చి ఇక్కడ ప్యాకింగ్ జరుగుతోంటే దాదాపు మూడుగంటలు పోతోంది. చాలా శ్రేష్ఠమైనటువంటి పాలు, చిన్నపిల్లలకి ఉపయోగపడేటటువంటి పాలు కాబట్టి దీనిపైన ప్రభుత్వం వైపుకెల్లి ప్రయివేటు డెయిరీలపైన నియంత్రణ ఉండే విధంగా చర్య తీసుకోవల్సిందిగా కోరుతున్నాను.

డాక్టర్ టి. రాజయ్యః అధ్యక్షా, సింథటిక్ మిల్క్ విషయంలో కృత్రిమంగా పాలు తయారుచేసి లాభార్జన కోసమో, ప్రజా ఆరోగ్యాన్ని చెడగొట్టడానికి కేరళ రాష్ట్రంలో హెరిటేజ్ మిల్క్‌కు సంబంధించిన విషయం బయటికి రావడం, తరువాత అక్కడ హెరిటేజ్ మిల్క్‌ను బ్యాన్ చేయడం, జీ.ఓ చేయడం లాంటిది జరిగింది. ఇప్పుడు మన రాష్ట్రంలో అక్కడో, ఇక్కడో పేపర్లో వచ్చింది చూశాము కానీ అఫీషియల్‌గా ప్రభుత్వానికి ఫిర్యాదు ఇప్పటివరకూ రాలేదు. గౌరవ సభ్యులు చెప్పినద[illegible] అంతేగాకుండా యూరియా వాడుతున్నారనీ, ఫార్మలిన్ వాడుతున్నారనీ, అదేవిధంగా వెజిటబుల్ ఆయిల్స్ ఇవన్నీ మిక్స్ చేసి ప్రజారోగ్యానికి హానికలిగే విధంగా కార్యక్రమాలు చేస్తున్నారు. తప్పకుండా ప్రభుత్వం దీనిగురించి తీవ్రంగా ఆలోచిస్తుంది. అంతేగాకుండా పాలను ర్యాండమ్ శ్యాంపుల్ తీసుకుని దానిని పరీక్షకు పంపించడం జరుగుతుంది. అవసరమైతే టెక్నికల్ కమిటీని ఒకటి వేసి ఎక్కడైతే ఇట్లాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయో, వాటిపై దాడులు జరిపి బాధ్యులపై తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ః ఇప్పటికే ముప్పై నిమిషాలు అయిపోయింది.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు కేటగరికల్ ఆన్సర్ ఇచ్చారు కానీ నా రిక్వెస్ట్ ఏంటంటే పోయిన ప్రభుత్వం ముందు చాలా కంప్లైంట్స్ వచ్చాయనే ఉదంతాలున్నాయి. కాబట్టి ఒక ఇన్వెస్టిగేషన్ వేయాలి. వాళ్ళేదో టెక్నికల్ కమిటీ అంటున్నారు. అది ఏ రూపంగా వేస్తారో తక్షణమే వేసి మన దగ్గర ఉన్న ఈ ఆర్గనైజేషన్ పాయింట్స్ పైన, మన దగ్గర కృతిమంగా తయారుచేసే సింథటిక్ మిల్క్ పైన చర్య తీసుకోవడానికి కమిటీని అతి త్వరగా వేయాలని కోరుతున్నాము.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావుః (స్థానిక సంస్థలు) అధ్యక్షా, దీని వల్ల పాజిటివ్ రిజల్ట్స్ రాదు సార్. ఆల్‌రెడీ డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తక్కువగా ఉన్నారు. ఇది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు చేసే పనికాదు. దీనికి పోలీసుల ద్వారా ప్రత్యేకమైన ఒక విజిలెన్స్ ఏర్పాటు చేయాలి. ఎందుకంటే గతంలో కూడా ఎన్నోకేసులు గుర్తించడం జరిగింది. ఫెర్టిలైజర్స్, యూరియా, పెయింట్ లాంటివి కలిపి ఎంతో దుర్మార్గమైన పనిచేస్తున్నారు. మన స్టేట్ గవర్నమెంట్‌లో దానికి సంబంధించి మానిటరింగ్ లేదు. దానికేదైనా విజిలెన్స్ పెట్టండి. డెయిరీ డెవలప్‌మెంట్ వాళ్ళ దగ్గర శ్యాంపుల్ టెస్టు చేయడమే ఉంది. విజిలెన్స్ లేదు.

డాక్టర్ టి. రాజయ్యః అధ్యక్షా, తప్పకుండా చేస్తాం, ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తుంది, విజిలెన్స్ కమిటీ వేస్తాం, టెక్నికల్‌గా దానిని చూస్తాం, మీ దగ్గర కూడా ఏదైనా ఇన్‌ఫర్మేషన్ ఉంటే ఆ వివరాలిస్తే దానిని కూడా చూస్తాం.

డాక్టర్ కె. నాగేశ్వర్ః సార్, చూస్తాం, చేస్తాం, ఇవి వద్దు సార్. అది మంత్రిగారి తప్పు కాదు. అధికారులు అలాగే సమాధానాలిస్తే మంత్రిగారు మార్చండి. ఖ్పి ఋఛ్ఛి ఇౌజూజ్జీజీఛ్చిజూజూఢ్చిటఋఛ్చిట్టజీర్ఛి. క్లియర్‌గా చెప్పండి. రీ ఇన్వెంటింగ్ తెలంగాణ అంటున్నారు. రీ

ఇన్వాల్వింగ్ లెజిస్లేచర్ కావాలి. ఈ ఆరు, ఏడు సంవత్సరాల నుంచి కూడా ఇట్లానే సమాధానాలు వింటున్నాము. ఇది వర్తించదు, ఇది ఉత్పన్నం కాదు, ఈ సమస్య ఉత్పన్న కాదు, కాదు, లేదు అని. ఇట్లా వద్దు సార్. తీవ్రంగా ఆలోచించే దశ కాదు సార్ ఇది. చర్యల దశ. ఇంకా తీవ్రంగా ఆలోచించుకుంటూ కూర్చుంటే చర్యలెప్పుడు తీసుకుంటారు?

## ఐ.టి.ఐ.ఆర్ ప్రాజెక్టు

ప్రశ్న నెం. 43 (2) సర్వశ్రీ డి.శ్రీనివాస్, ఎం.రంగారెడ్డి, ఫరూఖ్ హుస్సేన్, డా॥ కె.నాగేశ్వర్, ఎం.ఎల్.సిలు.,

గౌరవనీయులైన పంచాయతీరాజ్, సమాచార, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః-

అ) ఐటిఐఆర్ ప్రాజెక్టు ప్రస్తు స్థితిగతుల వివరాలు, రాష్ట్రానికి దీని నుండి చేకూరే ప్రయోజనాలు ఏమిటి?

ఆ) ఉపాధి రంగంలో ప్రయోజనం పొందుతున్న జిల్లాల సంఖ్య ఎంత ?

ఇ) టెక్నికల్, నాన్-టెక్నికల్ కేటగిరీలలో కలుగబోయే ఉద్యోగాల సంఖ్య ఎంత?

శ్రీ కె.తారక రామారావు ః అధ్యక్షా, గౌరవనీయులైన ఎల్.ఓ.పిగారు, వారితోపాటు వారి సహచర సభ్యులు ఐటిఐఆర్ ప్రాజెక్టు గురించి, వాటి స్థితిగతుల గురించి ప్రశ్న అడిగారు.

(అంతరాయం)

సహచర శాసనమండలి సభ్యుడు అని నా ఉద్దేశ్యం సార్. ఒకవేళ దానివల్ల సభ్యుల మనోభావాలకు ఏమైనా దెబ్బ తగిలితే నేను వాటిని కూడా విరమించుకుంటున్నాను. ఐటిఐఆర్‌కు సంబంధించిన ప్రశ్న అడిగారు. దానిలో భాగంగా ఇదొక ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు.

గౌరవనీయులైన పంచాయతీరాజ్, సమాచార, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి

(శ్రీ కె.తారక రామారావు) అ) (జీ) ఐటిఇ - సి శాఖతో ఉమ్మడిగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంటు రీజియన్ (ఐటిఐఆర్) కోసం సవివరమైన ప్రణాళికలను రూపొందించాల్సిందిగా హెచ్ఎండిఏను ఆదేశించడమయింది. హెచ్ఎండిఏ కన్సల్టెంట్‌ను నియమించే ప్రక్రియలో వుంది.

(ii) ఐటిఐఆర్ నుండి చేకూరే ప్రయోజనాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

* ప్రత్యక్ష రాబడులు - రూ.310,849 కోట్లు
* ఐటి పెట్టుబడి సామర్థ్యం - రూ.219,440 కోట్లు
* ఐటి ఎగుమతులు - రూ.235,000 కోట్లు
* రాష్ట్రానికి పన్ను రాబడిలో పెరుగుదల - రూ.30,170 కోట్లు

ఆ) ప్రత్యేకంగా హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలు, సాధారణంగా తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలు.

ఇ) ఐటిఐఆర్‌ను పూర్తిగా అమలుపరిచి ప్రారంభించినట్లయితే 15.4 లక్షల అదనపు ప్రత్యక్షఐటి ఉద్యోగాలను కల్పించబడుతాయని ఆశించడమయింది. (ఐటి/ఐటిఇఎస్‌లో 14 లక్షల ఉద్యోగాలు, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ - తయారి (ఇహెచ్ఎం) రంగాలలో 1.4 లక్షల ఉద్యోగాలు) నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ - సర్వీసు కంపెనీలు (ఎన్ఎఎస్ఎస్‌సిఓఎం) కనుగొన్న విషయాల ప్రకారం ఐటి రంగం ద్వారా కల్పించబడే పరోక్ష ఉపాధి, ప్రత్యక్ష ఉపాధి కంటే నాలుగు రెట్లు అధికంగా ఉంటుంది. అందువల్ల, ఐటిఐఆర్‌లో ఐటి కార్యకలాపాల వలన అదనంగా 50.6 లక్షల పరోక్ష ఉద్యోగాలు కల్పించబడుతాయి. ఇహెచ్ఎం పరిశ్రమ క్యాటరింగ్, హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ, ట్రాన్స్‌పోర్టు మొదలైన పారిశ్రామిక సర్వీసులలో 2.3 లక్షల మందికి అదనపు పరోక్ష ఉపాధిని కల్పిస్తుంది.

ఈ సబ్జెక్టుకు సంబంధించి గత నెల 11వ తారీఖునాడు ఒక ఉన్నతస్థాయి సమావేశాన్ని గౌరవ ప్రధాన కార్యదర్శిగారి నేతృత్వంలో ఏర్పాటుచేయడం జరిగింది. అంటే అన్ని విభాగాల సమన్వయం కూడా ఈ కార్యక్రమానికి అవసరం. ఇది ఒక బృహత్తరమైన ప్రాజెక్టు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తొందర్లో ప్రభుత్వం చెప్పడానికి సిద్ధంగా ఉంది.

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ ః అధ్యక్షా, చాలా సంతోషం. చాలా యాంబిషియస్ సమాధానం చెప్పారు యువ మంత్రిగారు. వారు చెప్పిన రకంగానే, వారిచ్చిన అంచనాలను బట్టి వ్యవహారం జరిగితే బాగానే ఉంటుంది. నేను ఒక విషయం అడగదలచుకున్నాను. ఈ ఐటిఐఆర్ ప్రాజెక్టుకు ఇస్తున్న ఇన్సెంటివ్స్ మీరు ఇప్పుడు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలన్నారు. అదేగాకుండా తెలంగాణాలో ఉన్న యువకులు ఐటికి సంబంధించి ముందుకొస్తే దానిని విస్తరించడానికి కూడా ఆలోచన చేస్తామన్నారు. ఈ ఇన్సెంటివ్స్ కేవలం ఐటిఐఆర్ ఐడెంటిఫైడ్ ఏరియాలో మటుకే ఉంటాయా? లేకపోతే ఇతర

ప్రాంతాలలో, ఇతర జిల్లాలలో కూడా సిమిలర్ ప్రాజెక్టు తెచ్చుకుంటే ఆ ఇన్సెంటివ్స్ వాళ్ళకు వర్తిస్తాయా? We want to know the volume of business in the last year through software exports, as to how much was the domestic consumption? దీని ఇంపాక్టు జాబ్ మార్కెట్ మీద ఎంతవరకూ ఉన్నది? ఈ విషయాన్ని కూడా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : రాష్ట్ర ఐ.టి మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఎందుకంటే వారు ఐటి మంత్రిత్వశాఖ తీసుకున్నప్పుడే బెస్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవార్డు మన రాష్ట్రానికి రావడం జరిగింది. ఇది ఇండియాటుడే వాళ్ళిచ్చిన అవార్డు. బహుశా ఇది గత రెండు మూడు సంవత్సరాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం చేసినందుకు వచ్చిందని నేను అనుకుంటున్నాను. ఏది ఏమైనా కూడా రాష్ట్రానికి మాత్రం అవార్డు రావడం చాలా సంతోషం. అధ్యక్షా, ఇందాక మంత్రిగారు అన్నట్లు ఇది చాలా ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు. దీనికోసం మనకి 50,000 ఎకరాల భూమిని గుర్తించాలని నేను అందులో చదివాను. అయితే 50,000 ఎకరాల భూమి ఇవాళ హైదరాబాద్‌లో అందుబాటులో ఉందా? లేదా? ఎందుకంటే మనది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్. రాష్ట్ర ప్రభుత్వం రెస్పాన్సిబిలిటీ ఇంటర్నల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. కేంద్ర ప్రభుత్వ రెస్పాన్సిబిలిటీ ఎక్స్‌టర్నల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. ఎక్స్‌టర్నల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంటే ఎయిర్‌పోర్టు కానీ, రైల్వే కానీ, ఐటిఐఆర్ కానీ దీనికిందక వస్తాయి. ఇంటర్నల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంటే పవర్ కానీ, రోడ్ కానీ, డ్రైనేజి కానీ, వాటర్ కానీ, ఇవన్నీ కూడా దానికిందక వస్తాయి. వీటన్నింటినీ చేయడానికి ఎన్ని కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది? ఇప్పుడు ఉద్యోగాలు వస్తాయని చెప్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : కొద్దిగా బ్రీఫ్‌గా మాట్లాడండి.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : ఉద్యోగావకాశాలు మనవాళ్ళకి రావాలి. స్థానికులకు రావాలి. తెలంగాణా బిడ్డలకు రావాలి. చాలా సంతోషం. కానీ ఈరోజు ఏం జరుగుతుంది? మీరు చూడండి.

(సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి నుంచి అంతరాయం)

మేము మంచిది కూడా చెప్తే అధికార పక్ష సభ్యులకు మీకు కోపమేనా?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ప్రభాకర్ గారు... సమయం తక్కువుంది బ్రీఫ్ చేయండి.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, మన రాష్ట్రానికి ఇది ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు. మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇప్పుడు చెప్పినదాన్లో ఏదైనా తప్పుంటే చెప్పండి. మాట్లాడనియ్యకుంటే ఎలా? ఉద్యోగాల విషయంలో 50 లక్షల ఉద్యోగాలు వస్తాయంటున్నారు. అలా వస్తే చాలా సంతోషం. 50 లక్షల ఉద్యోగాలు రావాలని నేను కూడా కోరుకుంటున్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మీతోటి సభ్యులు మాట్లాడవలసిన వారు కూడా ఉన్నారు. వారిని కూడా గౌరవించండి. నాగేశ్వర్‌రావుగారూ మాట్లాడండి.

(అంతరాయం)

DR K.NAGESWAR : Sir, House is not in order. నాకు కూడా అవకాశం ఇవ్వకపోతే ఎలా? నేను కూడా గట్టిగా మాట్లాడడం నేర్చుకుంటాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మాట్లాడండి.

డాక్టర్ కె.నాగేశ్వర్ : ఆయనే మాట్లాడుకోనివ్వండి. నేను మాట్లాడలేను సార్.

మిస్టర్ ఛైర్మన్ : ప్రభాకర్ రావు గారు .. దయచేసి కూర్చోండి. అర్థం చేసుకోవాలి. నాగేశ్వర్‌గారూ మాట్లాడండి.

(అంతరాయం)

DR K.NAGESWAR : Sir, House is not in order. I can not put a question. మొదటిది ఐటిఐఆర్ ప్రాజెక్టు ప్రయోజనాలు........

(అంతరాయం)

ఏంటిసార్ ఇది. కానీ మీరే మాట్లాడుకోండి.

(అంతరాయం)

శ్రీ ధర్మపురి శ్రీనివాస్ : నాగేశ్వర్‌గారూ ఒక్క నిమిషం. I will not disturb you. Take your own time. ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. నిజానికి ప్రభాకర్ రావు గారు రిలెవెంట్ క్వశ్చన్ అడుగుతున్నారు. ఆయన సమయం వృధా చేయడంలేదు. ఆయనకు ఇచ్చే సమయం ఇచ్చిన తరువాత నాగేశ్వర్‌గారికి కావలసినంత సమయం ఇవ్వండి. ఉద్యోగాలు తెలంగాణా వాళ్ళకి రావడంలేదు. బయటివాళ్ళకి వస్తున్నాయని ఆయన అంటున్నారు. Let him clear. సుధాకర్ రెడ్డి గారి పొజీషన్ ఏమిటో మాకు

దాంట్లో ఆయన ఇంటర్‌ఫియర్ అవడం బాగాలేదు. Kindly control him. Let Mr. Prabhakar complete it. ఆ తరువాత నాగేశ్వర్‌గారికి తప్పకుండా సమయం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ః సార్, ప్రభాకర్‌గారికి సమయమిచ్చాము. వారిని బ్రీఫ్ చేయమని చెప్పాను. మైకు బంద్ చేశాక కూడా ప్రభాకర్ గారు అట్లే కంటిన్యూ చేయడం మర్యాదకరమా? దయచేసి మీరు మీ సభ్యులను కంట్రోల్ చేయండి. పద్ధతి కాదు అది.

(అంతరాయం)

SRI M.S.PRABHAKAR RAO: Sir, I am only trying to bring to the notice of Hon'ble Minister. He is a learned man. I know what efforts he is putting in. What I am trying to say is, so many companies are there. ఇప్పుడు ఏముందిసార్ అక్కడ. మల్టీ నేషనల్ కంపెనీలు వచ్చాయి. It's very nice. గూగుల్ కానీ, ఫేస్‌బుక్ లాంటి పెద్ద పెద్ద కంపెనీలలో మన తెలంగాణ బిడ్డలు చాలా తక్కువగా ఉన్నారు. ముంబాయి, ఢిల్లీ వంటి చోట్ల నుండి నార్త్ ఇండియన్స్ వచ్చి చేరుతున్నారు. They are taking all incentives. ట్యాక్స్ కన్సెషన్, బెనిఫిట్స్ తీసుకుంటున్నారు. కానీ మన పిల్లలకు బెనిఫిట్ రాలేదని మా ఆవేదన. దానికేమైనా చర్యలు తీసుకుంటారా? దానికేమైనా కమిటీ వేస్తారా? ఇక రాబోయే ఐటిఐఆర్‌లో 50 లక్షల ఉద్యోగాలంటున్నారు. So we welcome. We will support that. At least justification should be done to the Telangana students and unemployed youth. అది మా ఆవేదన అధ్యక్షా. Internal Infrastructure, external infrastructure వంటి చాలా విషయాలున్నాయి. వాటికి ఎంత డబ్బు కేటాయించారు, ఎన్ని రోజుల్లో చేస్తారు, ఇంత పెద్ద ప్రాజెక్టును ముందు కారిడార్ ప్రకారం చేస్తారు, లేక హైదరాబాదు చుట్టు ప్రక్కల చేస్తారా? ఈ విషయాల గురించి చెప్పాలని అడుగుతున్నాను.

10.40 ఉ. డా.కె.నాగేశ్వర్ః ఐటిఐఆర్ ప్రాజెక్టు వల్ల వచ్చే ప్రయోజనాలు ఇంతకు ముందే గత సంవత్సరం ఎకనామిక్ సర్వేలో ఉన్నాయి. మళ్లీ మనం ఇప్పుడు అడిగాము గనుక మంత్రి గారు చెప్పారు అందులో తప్పేమి లేదు. కానీ present status of implementation ఏమిటి? ఐటిఐఆర్ ప్రాజెక్టులో లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయి. కానీ, ప్రైవేటు రంగంలో వస్తాయి. తెలంగాణ బిడ్డలకి ఇవ్వాలన్న గ్యారంటీ లేదు, ఇవ్వాలనే రూలు కూడా లేదు. దానికి వారిని ఫోర్సు చేయలేరు. దీనికి పరిష్కార మార్గం ఏమిటంటే, తెలంగాణ ప్రాంతంలో ఉన్న యువతరాన్ని ఐటిఐఆర్ ప్రాజెక్టు రాకముందే ఆ జాబ్ అపాయింట్‌మెంట్ ఇస్తూ మనం రడీమేడ్‌గా తయారు చేసుకొని ఉంచుకోవాలి. ఈ ప్రయత్నం ఇప్పటి వరకు ఈ ఆరు మాసాల్లో మొదలైనట్టుగా నాకైతే సమాచారం లేదు. మొదలు కాకపోతే రేపు ఐటిఐఆర్ వస్తుంది, దాని ప్రయోజనాలు తెలంగాణ యువతకు రావు. ఇది గత సమావేశంలోనే లేవనెత్తినప్పుడు, లేదు ఇది మీరు మంచి ప్రశ్న వేశారు, దీనిపైన ఆరా తీస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు తెలిపారు. కానీ, ఇంతవరకు గత సమావేశం నుండి ఈ సమావేశం వరకు నాకైతే సమాచారం లేదు. మరి మీరు ఏమి చేశారు. ఉదాహరణకు ఈరోజు 10శాతం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ కూడా ఎంప్లాయిమెంట్ కాదు. ఇంజనీరింగ్ కాళాశాలల్లో ఏం చదువు చెబుతున్నారో మాకైతే ఏమి అర్థం కావడం లేదని గౌరవ ముఖ్యమంత్రి గారే చెబుతున్నారు. నేను అనుభవంతో చెబుతున్నాను. Birla Institute of Science and Technology లో Visiting Professor గా ఉన్నాను. ఇంజనీరింగ్ విద్యలో స్టాండర్డ్స్ చాలా లోయర్‌గా ఉన్నాయి. దీనికి ఒక మిషన్ మోడ్‌లో మీరు ఏమి చేయబోతున్నారు. What is the present implementation status of the ITIR Project? కానీ, ఈ ప్రయత్నం ఎక్కడా జరిగినట్టు కనబడడం లేదు. ఏవైనా ప్రయత్నాలు జరిగితే హౌజ్ ముందు పెట్టండి. మీ యాక్షన్ ప్లాన్ ఏమిటి? సాంకేతిక నిపుణులు తయారు చేసిన దానికి స్కిల్ అండ్ గతంలో గౌరవ మంత్రిగారు ప్రకటించారు. అది ఏమయిందో మాకు తెలియదు. Please give the details to the House as to what is your future action plan.

శ్రీ కె. తారక రామారావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా పాజిటివ్‌గా ప్రభుత్వానికి అదే విధంగా రాష్ట్రానికి మంచి పేరు తెచ్చే విధంగా మన దగ్గర ఉన్న తెలంగాణా పిల్లలందరికీ ఉద్యోగావకాశాలు పెంచే విధంగా నిర్మాణాత్మకమైన సూచనలు చేసినందుకు ముందుగా వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఇది చాలా ప్రతిష్టాత్మకమైన ambitious ప్రాజెక్టు. నేను చెప్పిన సంఖ్యలేవీ నా స్వంత కవిత్వాలు కావు. మా డిపార్ట్‌మెంట్ నుండి మేము వడ్డించి వార్చిన సంఖ్యలు కావు. పూర్తి స్థాయిలో NASSCOM వంటి ప్రధానమైన సంస్థలు ఇచ్చిన ఎస్టిమేట్స్, దాంతోపాటు డా. కె. నాగేశ్వర్ చెప్పినట్లుగా గత సంవత్సరం చేసిన సర్వేలో చెప్పిన అంచనాలు. గౌరవ పెద్దలు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు శ్రీ డి. శ్రీనివాస్ గారు ఇన్సెంటివ్స్ ఐటిఐఆర్‌లో మాత్రమే అప్లికబుల్ అవుతుందా లేక బయట కూడా అప్లికబుల్

అవుతుందా అని ఒక మాట అడిగారు. ITIR (Information Technology Information Region) ఒక ప్రత్యేకమైన లక్ష్యంతో ఏర్పడిన బృహత్తరమైన ప్రణాళిక. దీనికి సంబంధించినంతవరకూ ప్రత్యేకమైన ఇన్సెన్టివ్స్ ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకూ కేంద్రప్రభుత్వం మనకు స్పష్టత ఇవ్వనప్పటికీ సభ్యులు శ్రీ ప్రభాకర రావు గారు చెప్పినట్లుగా ఈ ప్రాజెక్టు ప్రతిష్ఠాత్మకంగా గ్రౌండ్ కావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కమిట్‌మెంట్స్ ఎంతైనా అవసరం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి దాదాపుగా రూ.3,275కోట్ల నిధుల గురించి ప్రపోజల్ పంపించడం జరిగింది. దానితోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా రాబోయే 15 ఏళ్లకాలంలో రూ.13వేల కోట్లు ఖర్చు పెట్టాల్సిన అవసరం కూడా ఉంది. ఈ ఫైనాన్షియల్ ఇయర్‌కి కేవలం నాలుగు మాసాలు మాత్రమే మిగిలి ఉంది కాబట్టి, ఈ బడ్జెట్‌లో రూ.90కోట్లు కేటాయించుకోవడం జరిగింది. దానితోపాటు Export verses Domestic Consumption గురించి కూడా వారు అడిగారు. I can give you the figures. Information Technology exports from Hyderabad stands at Rs. 57,000 crores. At present I don't have any break-up with me, but I will certainly give them at a later stage. అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు గారు హైదరాబాద్ చుట్టు ప్రక్కల స్థలం లభ్యత గురించి మాట్లాడారు. వారికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే, ఒకమంచి అవకాశం ఈ విషయంలో ఎందుకు ఉందంటే, హైదరాబాద్, రంగారెడ్డి చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టుకు సంబంధించినంతవరకు దాదాపు 41వేల ఎకరాలు వినియోగంలోకి తీసుకురావడానికి అవకాశం ఉంది. ఇందులో కీలకమైన అంశమేమంటే, ఐటిఐఆర్ ప్రాజెక్టులో భాగంగా మనకున్న పాలసీ గైడ్‌లైన్స్ ప్రకారం 41శాతం ప్రాసెసింగ్ ఏరియా అయి ఉండాలి. మిగతా 59 శాతం నాన్ ప్రాసెసింగ్ ఏరియా అయి ఉండాలి. నాన్ ప్రాసెసింగ్ ఏరియా అంటే ఎక్కడైతే ఐటి కంపెనీలు పెట్టి తద్వారా ఉద్యోగాలు జనరేట్ చేయాలో దానికి సంబంధించి 41శాతం ఉండాలి. అలాగే అక్కడ పనిచేసే ఉద్యోగులకు సంబంధించి ఇతరత్రా హౌజింగ్‌కు గాని, వారికి సంబంధించిన ఇతర సదుపాయాల గురించి 59శాతం ఇయర్ మార్క్ చేయాల్సి ఉంటుంది. మీరన్న మాట వాస్తవం. ఇది పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌లో జరగాల్సిన కార్యక్రమం. మౌళిక వసతులు కల్పించడం ప్రభుత్వం యొక్క లక్ష్యంగా ఉండాలి. దానితోపాటు ఇన్‌సెంటీవ్స్ ఇవ్వాలి. ప్రైవేట్ కంపెనీల వారు ముందుకు వచ్చి ఈ ఇన్‌సెంటీవ్స్ ఆలంబనగా చేసుకొని వారు పరిశ్రమలను స్థాపించాలనేది మన లక్ష్యం. తెలంగాణ యువకులకు ఉద్యోగాలు రావాలి. మీరన్నది అక్షర సత్యం. ఎందుకంటే పోరాటం జరిగి[illegible]కాల కోసం. నియమాకాల్లో తెలంగాణ పిల్లలకు తప్పకుండా వాటా రావాలంటే, తప్పకుండా వాటి కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఒక బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మాకూ, మా విద్యా శాఖ మంత్రి గారికి కూడా స్పష్టమైన ఆదేశాలిచ్చారు. వారి ఆదేశాలకనుగుణంగానే ఒక్క ఐటీకి సంబంధించినంత వరకే కాకుండా అన్ని పరిశ్రమలను కూడా ఖచ్చితంగా కాలేజీలకు అనుసంధానం చేసి, ఎందుకంటే సభ్యులు డా.కె.నాగేశ్వర్ గారు చెప్పిన మాట అక్షర సత్యం. ఈరోజు హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ కాలేజీలు కోకొల్లలుగా ఉన్నాయి. అందులో ఉత్తీర్ణత పొందుతున్న విద్యార్థులు నేరుగా ఉద్యోగాలు చేసేటువంటి పరిస్థితిలో లేరు. ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన రోజు వారు పూర్తి స్థాయిలో నైపుణ్యం సంతరించుకోవడం లేదని అని చెప్పి పరిశ్రమలో ఉన్నటువంటి పెద్దలు చెబుతున్నారు. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకొని టాస్క్‌కు (Telangana Academy for Skill and Knowledge) అని ఏర్పాటు చేయడం జరిగింది. దానికి సంబంధించి సభ్యులు శ్రీ కె.నాగేశ్వర్ గారికి చేసే విజ్ఞప్తి ఏమంటే, టాస్క్‌కు సంబంధించి ప్రస్తుతానికి ఒక సిఈఓను హైర్ చేస్తున్నాం. ఈసిఈఓను హైర్ చేయడానికి నెల రోజుల క్రింద నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. రాబోయే నెల రోజుల్లో టాస్క్ పూర్తి స్థాయిలో పనిచేస్తుంది. ఇప్పటికే రెండు సమావేశాలు సిఈఓతో మరియు అకాడమిక్ ఇనిస్టిట్యూషన్స్‌తో ఏర్పాటు చేయడం జరిగింది. తొందర్లోనే అకాడమిక్ ఇనిస్టిట్యూషన్స్‌ని మరియు పరిశ్రమలని అనుసంధానం చేసి పిల్లల్లో స్కిల్ అభివృద్ధి చేసి రాబోయే రోజుల్లో వచ్చే అవకాశాల కోసం విద్యార్థులలో నైపుణ్యంతో పెంపొందించాలనే ఆలోచనలో ఉన్నాం. ప్రస్తుతానికి ఐటిఐఆర్ రంగానికి సంబంధించి చాలా ఇనిషియల్ స్టేజిలోనే ఉన్నాం.

ఇప్పటికే మేము మూడు క్లస్టర్స్ గుర్తించడం జరిగింది. నానక్‌రాం గూడా, గచ్చిబౌలి మరియు మాదాపూర్ ఒక క్లస్టర్ అయితే, శంషాబాద్ ప్రాంతంలో రెండవది మరియు పోచారం, ఉప్పల్ ప్రాంతంలో మూడవదాన్ని గుర్తించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఏం సూచించారంటే, ఐటి గాని ఏ పరిశ్రమ గాని నగరానికి ఒకే వైపు ఉన్నట్లయితే దానివల్ల లాభం ఉండదు. నలువైపులా కూడా క్లస్టర్లు ఏర్పడాలని వారు ఆదేశించారు. దానికి సంబంధించి ఈ నెల 11వ తేదీన గౌరవ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి నేతృత్వంలో అన్ని శాఖలకు సంబంధించిన ముఖ్య కార్యదర్శులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఐటిఐఆర్‌కు ఒక ప్రత్యేక అథారిటీ ఏర్పాటు చేయాలనే డిమాండు కూడా ఉన్నది. వీటన్నింటికి

[illegible] అన్ని పార్టీలను [illegible] తప్పకుండా ఈ సమావేశంలో తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. కె.నాగేశ్వర్ ః ఐటిఐఆర్‌లో వచ్చే ఉద్యోగాల్లో ఐటి, నాన్ ఐటి అనేటివి రెండు ఉంటాయి. ఐటిఐఆర్‌లో Massive Skill Mapping చేయాలి. స్కిల్ మ్యాపింగ్ చేశాక, స్కిల్ ఇంపార్ట్ చేసేసి ఎక్కడెక్కడ ట్రైనింగ్ అవసరముందనేది ట్రైనింగ్ సోర్సింగ్ చేయండి. స్కిల్స్‌ని ఇంపార్ట్ చేసుకోడానికి హ్యూమన్ రిసోర్సెస్‌ని గుర్తించండి. Skill Mapping, Skill Sourcing and Skill Resources వాటిని ఇంటిగ్రేట్ చేయండి. నా సలహా ఒక సిఈఓని అపాయింట్ చేస్తున్నారు. అది ఒక టెక్నోక్రాట్. కానీ ఇది ఒక పొలిటికల్ ప్రాజెక్టుగా టాస్క్‌ని చేపడితేనే ఇది సాధ్యమవుతుంది. ఎందుకంటే, రాష్ట్రంలో ఉన్న ప్రతి పబ్లిక్ మరియు ప్రైవేట్ ఎంటర్‌ప్రైజ్ తెలంగాణాలో ఉండే ప్రతి బిడ్డకు స్కిల్ ఇచ్చే Massive machine ను టేకప్ చేయాలి. దీనికి ఒక Strong Leadership ని రాజకీయ నాయకత్వమంటే నేనేదో పొలిటికల్ నిరుద్యోగిని పెట్టమని అనడం లేదు. ఆ Political Vision తో దీనిని నడపాలి. మీరు దీనిని ఏదో సిఈఓని పెట్టి ఒక టెక్నోక్రాట్‌గా మాత్రమే నడుపుతామంటే రాష్ట్రంలో ఉన్న మొత్తం ఇండస్ట్రీయల్ ఎంటర్‌ప్రైజెస్, పబ్లిక్ అండ్ ప్రైవేట్ ఎంటర్‌ప్రైజెస్ వినడం అంత సులభం కాదు. దయచేసి ఈ ఎక్సర్‌సైజ్ చేయండి. మొత్తం సిస్టమ్‌నే స్కిల్ మిషన్‌ని ఓరియంట్ చేసి ఒక పెద్ద బాధ్యత చేపట్టినట్లయితే దీనిపైన సంబంధిత అనుభవం ఉన్నటువంటి సభ్యులతో కూడా సమావేశం ఏర్పాటు చేస్తే మరింత వివరంగా చర్చించడానికి మనకు అవకాశం ఉంటుంది.

శ్రీ డి.శ్రీనివాస్ ః అధ్యక్షా, దీనిలో ఉద్యోగ అవకాశాలు చాలా ఉన్నాయి గనుక, క్వాలిఫై అయి ఉన్నటువంటి తెలంగాణ యువకులకు సముచితమైన రిజర్వేషన్ పెట్టే అవకాశం ఉందా? దానికోసం ప్రభుత్వం ప్రయత్నం చేసి, 30, 40, 50 whatever it is అంతమందికి ఖచ్చితంగా, ఎందుకంటే దానిలో Hard and Fast rule చేయలేము. ఎందుకంటే అది democratic rigుt వాళ్లకి. But still, మనం అన్ని ప్రొవిజన్స్ ప్రభుత్వం యొక్క సహకారం ఉంది గనుక ఒక సముచితమైన శాతాన్ని నిర్ణయించి తెలంగాణ వారు ఎవరైతే క్వాలిఫై అయి ఉన్నారో వారికి ఏమన్నా ఇవ్వగలుగుతామా?

శ్రీ ఎం. రంగారెడ్డి ః (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఎంతమంది ఇంజనీర్లు? ఎన్ని కాలేజీల్లో ఎంత మంది నిరుద్యోగంతో ఉన్నారు. ఇదేమి బ్రహ్మ విద్య ఏమి కాదు. దీనిలో ఆరు మాసాలు గాని మన విద్యార్థులకు శిక్షణను ఇస్తే, ఉద్యోగం అడగాల్సిన అవసరం లేదు. కానీ, ఆర్థిక పరమైన స్థోమత గానీ, ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలపైన గానీ వారికి అవగాహన లేదు. దానికి ఇప్పుడున్నటువంటి ఎస్సీ/ఎస్టీ, మైనారిటీ పిల్లలకు గాని మనం టాస్క్‌లో ఆరు మాసాలు గాని శిక్షణను ఇస్తే, ఇంజనీరింగ్‌లో నాలుగు సంవత్సరాలు చదివింది ఒక ఎత్తైతే, ఆరు మాసాల్లో నేర్పించింది ఒక ఎత్తు అవుతుంది. దీనికి ఏదైనా స్కీమ్ ఉందా? దీనిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఇంత ముందుకు వస్తుంది కాబట్టి మన ప్రాంతం నుండి ఎవరైనా ముందుకు వస్తే ఇంతకు ముందు ఏ.పి.ఐ.ఐ.సి క్రింద కంపెనీకి ఈక్విటీ పెడుతుండేది. అటువంటి కంపెనీలు పెట్టడానికి ప్రభుత్వం ఏమైనా ముందుకు వస్తుందా? వస్తే దీనివల్ల ప్రజలకు చాలా లాభం జరుగుతది. మన వాళ్లకు లేదు, లేదు అన్నది కాకుండా అవకాశం లేదు కాబట్టి, మనం ఇన్ని పోరాటాలు, ఉద్యమాలు చేశాం కాబట్టి దానికేమైనా ప్రభుత్వ పరంగా ఉన్నదా? ఇక్కడ ఉద్యోగాలు వస్తున్నాయి, ఉద్యోగాలు పోతున్నాయని కాకుండా ఇటువంటి ప్రయత్నం ప్రభుత్వ పక్షాన ఏమైనా ఉన్నదా?

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః (పట్టభద్రుల నియోజక వర్గం) అధ్యక్షా, మన దగ్గర చాలా కాలం ఉద్యమాలు జరిగాయి. విద్యార్థులు వారికి ఉన్నటువంటి పరిస్థితుల్లో విద్యా సంస్థల్లో క్లాసులకు అటెండు కాకుండా సరైనటువంటి విద్యను అభ్యసించే పరిస్థితి లేదనే విషయం ఉద్యమ నేతలుగా మనందరికీ తెలుసు. కాబట్టి మన దగ్గర ఏ ప్రాజెక్టు అయితే ప్రపోజ్ చేసి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అయితే తయారు చేసుకుంటున్నామో, గతంలో ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులందరినీ దృష్టిలో పెట్టుకొని A Fast Track system లో తెలంగాణా విద్యార్థులకు శిక్షణను ఇస్తే బాగుంటుంది. అసలు మన దగ్గర పరిశ్రమలు ఎన్ని ఉన్నాయి. వాటిలో పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌లో ఎన్ని ఉన్నాయి. ప్రైవేటులో ఉన్నటువంటి అవకాశాలు ఏమిటి. వీటితో ఒక comprehensive list తీసుకొని ఏదైతే మీరు చెబుతున్నటువంటి టాస్క్‌లో శిక్షణను తీసుకోవచ్చనే అవకాశాన్ని తెలంగాణ విద్యార్థులకు కల్పిస్తే, వీలందరికీ కూడా ఉద్యోగ అవకాశాలు కలిగేటువంటి అవకాశం ఉంటుంది.

ఉదాహరణకు మన రాష్ట్రంలో ఆపిడ్కో ఉంది. వారు చేసేది స్కిల్ డెవలప్‌మెంటే, నెస్మే (NESME) ఉంది. ఈమధ్య కల్రాజు మిశ్రా గారు వచ్చారు. ఆయన కూడా జాబ్ మేళా ఒకటి నిర్వహించారు. ఇంతకు మునుపే ఉన్నటువంటి ఇలాంటి సంస్థల యొక్క నిపుణులను కూడా వాడుకునేటువంటి అవకాశం ప్రభుత్వం దగ్గర ఏమైనా ఉన్నదా పరిశీలించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః తెలంగాణా నిర్మాణంలో, టాస్క్ కమిటీ లాంటివి ఏమైనా వేసినప్పుడు ప్రతిపక్షాలను కూడా

కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలని, ఎందుకంటే ఎంతో మూవ్‌మెంట్ తర్వాత తెలంగాణ రాష్ట్రం వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర రావు గారు మొట్టమొదటనే ఈ సభలో అందరం కలసి ప్రయాణం చేద్దామని చెప్పారు. పోలవరమైతే గాలికి వదిలివేశారు. ఇలాంటివి ఏవైనా ఉంటే, వాటిమీద సలహా మండలి గాని ఏదైనా వేస్తే బాగుంటుంది. ఐటిఐఆర్ అనేది చాలా పెద్ద సబ్జెక్ట్. ప్రతిపక్షాలను కూడా కలుపుకొని కేవలం బ్యూరోక్రాట్స్, అధికార పక్షమే కాకుండా అందరం భాగస్వాములం అవుదాం. అందరిదీ తెలంగాణ మీ పేటెంట్ కాదు. మాది కాదు. తెలంగాణ మనందరిదీ మంచిగా అభివృద్ధి చేసుకుందాం.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, పేటెంట్ల పంచాయితీలు మాకు ఎప్పుడూ లేవు. కాకపోతే గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ గారు అదేవిధంగా పెద్దలు కూడా చాలా విషయాలు చెప్పారు. రెండు విషయాలు క్లుప్తంగా చెప్పదలచుకున్నాను. స్కిల్స్ విషయానికి వస్తే అది వాస్తవం. పెద్దలు ఎల్వోపి గారు చెప్పినా, శ్రీ ఎం.రంగారెడ్డి గారు, దిలీప్ కుమార్ గారు, చెప్పినా ఎవరు చెప్పినా వాస్తవం. నైపుణ్యాన్ని సంతరించుకున్న యువత ఉంటేనే ఈరోజు ప్రపంచంతో పోటీపడే పౌరులుగా, ఎందుకంటే ఐటి రంగంలో మన ప్రక్కనే ఉన్నటువంటి బెంగుళూరుతోనో, చెన్నైతోనో, కలకత్తాతోనో కాదు. ఈరోజు ఐటి రంగంలో యువకుడు గాని, యువత గానీ ఉద్యోగాన్ని సంపాదించుకొని ముందుకు వచ్చే క్రమంలో వాటి పోటి ప్రపంచ పౌరులుగా, ప్రపంచంలోని ఇతర దేశస్థులతో ఉంటుంది కాబట్టి, పూర్తి స్థాయిలో ఆ నైపుణ్యాన్ని సంతరించుకోవాల్సిన అవసరం ఉంది. ఇందాక నేను చెప్పినట్లుగా దానికి సంబంధించి కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం. కాకతాళీయంగా గ్రామీణాభివృద్ధి శాఖకు కూడా నేనే ప్రాతినిథ్యం వహిస్తున్నాను. ఇందాక వారు చెప్పినట్లుగా గ్రామీణాభివృద్ధి శాఖలో కూడా ఒక అద్భుతమైన కార్యక్రమం ఉంది. EGMM అనే ప్రత్యేకమైన సంస్థ కూడా మనకు ఉంది. ఆ సంస్థను అదేవిధంగా సభ్యులు శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ గారు చెప్పినట్లుగా చాలా రకాలుగా ఇతర శాఖల్లో కూడా స్కిల్ డెవలప్‌మెంట్‌కి సంబంధించిన సంస్థలున్నాయి. గతంలో గత ప్రభుత్వం కూడా REMAP అనే సంస్థ ద్వారా కొన్ని కార్యక్రమాలు చేసే ప్రయత్నం కూడా చేసింది. వాటన్నింటిని కూడా ఒకే గొడుకు క్రిందకు తీసుకువచ్చి ఈ స్కిల్ మిషన్ మీద చాలా ఆలోచించి పెద్ద ఎత్తున చాలా ముందుకు పోవాలనే ఆలోచనతోటి ప్రభుత్వం ఉంది. దానికి సంబంధించి మాకు అభ్యంతరం ఏమీ లేదు. పెద్దలు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లు ఒకవేళ Council అంటూ ఏర్పాటు చేసే అవకాశం ఉ[illegible] గౌరవ పెద్దలు పార్టీలకు అతీతంగా శాసనసభ సభ్యులు గాని, శాసనమండలి సభ్యులు గానీ తప్పకుండా ముందుకు రావచ్చు తప్పకుండా నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఇవ్వవచ్చు. ప్రభుత్వం కూడా అటువంటి వాటిపట్ల సానుకూలంగా ఉంటుంది. లోకల్ రిజర్వేషన్‌కు సంబంధించి గౌరవ సభ్యులు శ్రీ ఎం.రంగారెడ్డి గారు మరియు తదితర సభ్యులు మాట్లాడిన దానికి, దీనిలో రెండు భాగాలున్నాయి. ఉద్యోగాలకు సంబంధించి, Un Skilled and Semi Skilled అంటే ప్రత్యేక నైపుణ్యం గానీ లేని పొజిషన్స్ ఏవైతే ఉంటాయో వాటి విషయంలో ఖచ్చితంగా we can insist some level of local employment. కానీ, స్కిల్డ్ పొజిషన్‌లో మాత్రం ఇందాక వారు అన్నట్లుగానే మనం పరిమితులు పెట్టే అవకాశం లేదు. ఉదాహరణకు ఒక్క ఉదాహరణ వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. రెండు రోజుల క్రిందట ఆదిభట్లలో టిసిఎస్ అనే కంపెనీని నేను సందర్శించాను. ఆ టిసిఎస్ అనే సంస్థ ఈరోజు ఆదిభట్లలో నెలకొల్పడం వల్ల ఆదిభట్ల మరియు చుట్టుప్రక్కలో ఉన్నటువంటి నాలుగు గ్రామాల యువకులకు అందులో ఉండే Un-skilled and Semi-skilled పొజీషన్‌లో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ఆ రకంగా పరిశ్రమలను లోకల్ గ్రామాలతో అనుసంధానం చేసినట్లయితే అక్కడున్నటువంటి యువకులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుంది. తప్పకుండా అది మంచి ఆలోచన.

లోకల్ ఎంటర్‌ప్రైనర్ గురించి గౌరవ సభ్యులు శ్రీ ఎం. రంగారెడ్డి గారు అడిగినట్లుగా తెలంగాణాకు సంబంధించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి తెలంగాణ వచ్చింది కాబట్టి మాకు కూడా అవకాశాలు ఇవ్వండని, incentives ఇవ్వండని అంటే, ఆ విషయం కూడా తప్పకుండా ఆలోచిస్తాం. Industrial Policy కూడా ఇప్పుడు తుది దశలో ఉంది. నాకు తెలిసినంత వరకు ఈ బడ్జెట్ సమావేశాల్లోనే గౌరవ ముఖ్యమంత్రి గారు టేబుల్ చేయబోతున్నారు. అందులో తప్పకుండా Local Entrepreneurs సంబంధించి తప్పకుండా ఒక పాలసీ ఉన్నట్టుగా నాకున్న సమాచారం. ఐటి పాలసీ కూడా ప్రత్యేకంగా తీసుకొని వస్తున్నాం. మీరు చెప్పిన సూచనను అందులో తప్పకుండా incorporate చేస్తాం. ఇది చాలా మంచి ఆలోచన. ఎందుకంటే తెలంగాణాకు సంబంధించిన పిల్లలు బయటకు వెళ్లి చాలా పెద్ద పారిశ్రామిక వేత్తలుగా ఎదిగిన వారున్నారు. వారందరీ ఊతమివ్వాల్సిన బాధ్యత మామీద ఉంది అది కూడా చేస్తాం. చివరగా

[illegible] సంబంధించి Governing Council అనుకుంటున్నాం. ముఖ్యంగా అందులో దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి ఐటి రంగానికి సంబంధించిన నిపుణులను ఆహ్వానించాలని అనుకుంటున్నాం. గౌరవ సభ్యులు ఇచ్చే సూచనలను సలహాలను ప్రభుత్వం తప్పకుండా నిర్మాణాత్మకంగా స్వీకరిస్తుందని తెలియజేస్తున్నాను.

11.00 ఉ. చివరిగా నేను అడ్వైజరీ బోర్డు గురించి చెప్పేదేమంటే గవర్నింగ్ కౌన్సిల్ ఐటి గురించి అనుకుంటున్నాము. ఐటి రంగానికి సంబంధించి దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులను ఆహ్వానిద్దామనుకుంటున్నాము. తప్పకుండా గౌరవ సభ్యులు ఇచ్చే నిర్మాణాత్మకమైన సూచనలను సలహాలను ప్రభుత్వం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

### గిరిజన తండాల స్థాయిని పెంచుట

ప్రశ్న నెం. 185 (3) శ్రీ సబావట్ రాములు నాయక్, ఎం.ఎల్.సి., గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) రాష్ట్రంలోని గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా స్థాయిని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఆ) అయితే, ఈ ప్రక్రియ ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, సమాచార సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు)

(అ) అవునండీ.

(ఆ) ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ కె. తారక రామారావు : గౌరవ సభ్యులు శ్రీ రాములు నాయక్ గారు తండాలను గ్రామ పంచాయతీలుగా చేసే విషయంలో ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా అని అడిగారు. ఇది దశాబ్దాల కాలంనుండి లంబాడా హక్కుల పోరాట సమితి, ఆదివాసీ పోరాట సమితి వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సమైక్యాంధ్ర ఉన్నప్పుడు ఏ ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించలేదు. కానీ, తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన వెనువెంటనే గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు స్పందించి మొట్టమొదటి కాబినెట్ సమావేశంలోనే ఈ మేరకు తీర్మానం చేయడం జరిగింది. ఖచ్చితంగా ఈ ప్రభుత్వం 500మంది జనాభా పైబడిన ప్రతి తండాను ప్రతి గిరిజన గూడెంను పంచాయితీగా గుర్తించేందుకు సిద్ధంగా ఉన్నది. ఆ విషయంలో ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చి వివరాలు సేకరిస్తున్నాము. మాకున్న ప్రాథమిక సమాచారం మేరకు ఈ రాష్ట్రంలో 500జనాభా పై బడిన తండాలు దాదాపు 1193 ఉన్నాయి. రాబోయే రోజులలో ఒక ప్రణాళిక ప్రకారం వాటన్నింటినీ గ్రామ పంచాయతీలుగా గుర్తించడం జరుగుతుంది.

శ్రీ సబావట్ రాములు నాయక్ : (నామినేటెడ్) అధ్యక్షా, మొదటిసారిగా ఒక గిరిజన నాయకుని మాట్లాడేందుకు అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముందుగా గౌరవ ముఖ్యమంత్రిగారికి, పంచాయతీరాజ్ శాఖామాత్యులకు ధన్యవాదాలు. నా తరపున, పది జిల్లాల గిరిజనుల తరపున మొదటి క్యాబినెట్ సమావేశంలో గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేస్తామని నిర్ణయం తీసుకున్నందుకు క్యాబినెట్ మంత్రులకు గిరిజనుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారు నాడు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం మొదటి క్యాబినెట్ సమావేశంలోనే గిరిజన గ్రామాలను, గూడెంలను పంచాయితీలుగా గుర్తిస్తామని చెప్పడం జరిగింది. గిరిజనులు గత 20 సంవత్సరాల నుంచి 'గిరిజన గ్రామాలను, గూడెంలను పంచాయితీలుగా గుర్తించాలని' అనేక ప్రభుత్వాలకు మొరపెట్టుకోవడం జరిగింది. కానీ, నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కల సాకారమైనందుకు చాలా సంతోషంగా ఉంది. పది జిల్లాల్లో ఉన్న గిరిజనులు కూడా చాలా సంతోషంగా ఉన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు పూర్తయినప్పటికీ స్వయం పాలనకి గిరిజనులు నోచుకోలేదు. నేడు ప్రజల ముఖ్యమంత్రిగా శ్రీ కె.చంద్రశేఖరరావు గారు గిరిజనుల బిడ్డలను తన బిడ్డలుగా దత్తత తీసుకుని గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా గుర్తించడం, మూడెకరాల భూమి వారికి కేటాయించడం, వారికి 12 శాతం రిజర్వేషన్లు కల్పించడం, కళ్యాణలక్ష్మి పథకం లాంటి అనేక వరాలు గిరిజనులకు ఇవ్వడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్: మీరు దయచేసి ప్రశ్నకు సంబంధించి మాట్లాడండి.

శ్రీ సబావట్ రాములు నాయక్ : అధ్యక్షా, గిరిజన తండాలను, గూడెంలను గ్రామపంచాయితీలుగా మన రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటిలోగా చేస్తుందనేది మేము ఎదురుచూస్తున్నాము. దీనికి గౌరవ మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా తమరి ద్వారా వారిని నేను కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: (స్థానిక సంస్థలు) అధ్యక్షా, గిరిజన తండాలను గ్రామపంచాయితీలుగా ప్రభుత్వం చేస్తున్నందుకు నా ధన్యవాదాలు. అయితే, తండాలను గ్రామపంచాయితీలుగా మార్చడం మాత్రమే సరిపోదనేది నా భావన. ఎందుకంటే, వాస్తవానికి తండాలలో నివసించేవారి ఆర్థికపరిస్థితి బాగుండదు. రాష్ట్రబడ్జెట్ నుంచి ఆ గ్రామపంచాయితీ నడవడానికి మౌలికసదుపాయాలు కల్పిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. మంత్రిగారు దీనిపై స్పందించాలని నేను తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ బోడకుంటి. వెంకటేశ్వర్లు: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఎన్నో సంవత్సరాల నుంచి తండాలను గ్రామపంచాయితీలుగా చేస్తామని ఎన్నో ప్రభుత్వాలు హామీ ఇవ్వడం జరిగింది. కానీ, అవి ఆ హామీలను నెరవేర్చలేదు. ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖరరావు గారి నాయకత్వంలో మరియు పంచాయితీరాజ్ శాఖామాత్యులు శ్రీ కె. తారకరామారావు గారి నాయకత్వంలో మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే తండాలను గ్రామపంచాయితీలుగా మార్చడానికి నిర్ణయం తీసుకోవడం, అణగారిన వర్గాలైన గిరిజనులకు ఎంతో సంతోషదాయకమని నేను తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈ అంశంపై శాసన పరిషత్తు ఏకగ్రీవంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయవలసిందిగా నేను కోరుకుంటున్నాను.

మేము వరంగల్ జిల్లాలో గిరిజనుల దుర్భర పరిస్థితులను కళ్లారా చూడడం జరిగింది. వారు మంచినీరు కావాలన్నా ఎంతో దూరం వెళ్లవలసిన పరిస్థితి ఉంది. ఈ కార్యక్రమం ద్వారా వారందరికీ మంచి జరగాలి. తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేసినట్లయితే ఈ ప్రభుత్వానికి ఇంకా మంచి పేరు వస్తుంది. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు హామీలిచ్చి కూడా వాటిని నెరవేర్చలేదు. తండాలను గ్రామపంచాయితీలుగా మారుస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నందుకు నేను ఈ ప్రభుత్వానికి తమరిద్వారా నా అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కె.తారక రామారావు: అధ్యక్షా, గిరిజనుల అభివృద్ధికోసం మేము ఏ వాగ్దానాలైతే గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఇవ్వడం జరిగిందో పూర్తిస్థాయిలో వాటికి కట్టుబడి ఉన్నాము. గౌరవ సభ్యులు శ్రీ అరికెల నరసారెడ్డిగారు, శ్రీ బి. వెంకటేశ్వర్లు గారు, శ్రీ రాములు నాయక్ గారు రెండు ముఖ్యమైన విషయాలు చెప్పారు. గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వారు నివసించే తండాలు స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వ సహాయంతో చేయాలని గౌరవ సభ్యులు చెప్పారు.

రాష్ట్రప్రభు[illegible]బడ్జెట్‌లో[illegible]చెప్పడం జరిగింది. గిరిజనులకు 'కళ్యాణలక్ష్మి' లాంటి కొత్త పథకాలతోపాటు ట్రైబల్ సబ్‌ప్లాన్‌లో వారికి మూడెకరాల భూమితోపాటు ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో గిరిజనులందరికీ తప్పకుండా అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గౌరవసభ్యులు శ్రీ రాములు నాయక్‌గారు ఎప్పటిలోగా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేస్తారని అడిగారు. సభ్యులు ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ తీర్మానం చేద్దామని అన్నారు. ఏ ప్రయాణం అయినా ముందుగా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుంది. గౌరవసభ్యులకు తెలుసు. ప్రభుత్వం అన్నాక ఒక ప్రక్రియ ప్రకారం జరుగుతుంది. దానిలో కీలకం, ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో క్యాబినెట్ నిర్ణయం. ఆ నిర్ణయం జరిగిన తర్వాత జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది. సంఖ్య ఎంతనేది పూర్తిస్థాయిలో ఒక నిర్ధారణ జరగబోతోంది. నేడు ఈ వేదిక ద్వారా ఒక కమిట్‌మెంట్‌ను స్పష్టంగా రాష్ట్రంలోని గిరిజనులందరికీ ఇస్తున్నాము.

రాబోయే పంచాయితీ ఎన్నికలు ఖచ్చితంగా వారివారి గ్రామ పంచాయితీలలో జరుగుతాయని నిర్దిష్టంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన సోదరులందరికీ మేము హామీ ఇస్తున్నాము. సభ్యులు శ్రీ అరికెల నరసారెడ్డిగారు మాట్లాడుతూ, కొత్త గ్రామపంచాయితీలుగా ఏర్పడే తండాలకు ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వాలని సూచించారు. అది పంచాయితీరాజ్ స్ఫూర్తికి విరుద్ధం. ఎందుకంటే, ఏ గ్రామపంచాయితీ అయినా స్వయం సమృద్ధిని సాధించే దిశగా ఏ ప్రభుత్వం అయినా ముందుకు తీసుకుపోవాలని రాజ్యాంగంలోని పంచాయితీరాజ్ చట్టం కూడా సూచిస్తోంది. సభ్యులందరికీ కూడా తెలుసు. 13వ ఆర్థిక సంఘం ప్రకారం గతంలో ఏనాడు ఇవ్వనన్ని నిధులను గ్రామపంచాయితీలకు ఇచ్చిన మొట్టమొదటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం. రాబోయే కాలంలో ఏర్పడబోయే పంచాయితీలను కూడా పూర్తిస్థాయిలో పరిపుష్టం చేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. కానీ, స్వయం సమృద్ధివైపే మా అడుగులున్నాయి. రాజ్యాంగంలోని 73 మరియు 74వ చట్టం ప్రకారంగానీ, పంచాయితీరాజ్ చట్టం ప్రకారం గానీ పంచాయితీలకు పూర్తిస్థాయి స్వేచ్ఛను ఇచ్చి వాటిని స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించాలనే ఆలోచనలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. వారు చెప్పిన సూచన దానికి భిన్నం కాబట్టి అది ఆచరణకు సాధ్యం కాదని నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గిరిజనుల విషయంలో చేసిన వాగ్దానాలను నెరవేరుస్తామని

[illegible]దాలు. ముఖ్యంగా, మూడెకరాల భూమిని కూడా గిరిజనులకు ఇస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికలలోగా తండాలను గ్రామపంచాయితీలుగా మారుస్తామని చెప్పారు. కళ్యాణలక్ష్మి పథకం గురించి కూడా చెప్పారు. కానీ, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ గురించి వారు చెప్పలేదు. ఆ విషయం గురించి కూడా మంత్రిగారు వివరించవలసిందిగా తమరిద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, ఈనాడు తండాలను కొత్తగా గ్రామ పంచాయితీలుగా మారుస్తామని చెప్పారు. దానికోసం ఒక జి.ఓ.ను మాత్రమే ఇస్తే సరిపోదు. వాటికి కావలసిన మౌలికసదుపాయాలను కూడా ప్రభుత్వం తలచుకుంటే సమకూర్చవచ్చు. కొత్త గ్రామపంచాయితీలు సరిగా నడవాలంటే చట్టాలను మార్పులు, చేర్పులు చేసి అయినా చేయాలనేది నా భావన. ఆ విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని నేను ఆశిస్తున్నాను.

శ్రీ కె.తారక రామారావు: అధ్యక్షా, గౌరవపెద్దలు శ్రీ నర్సారెడ్డిగారు నేను చెప్పిన విషయాన్ని అపార్థం చేసుకున్నట్టున్నారు. పంచాయితీలను బలోపేతం చేసే దిశగా ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు పోతోందని నేను వారికి వివరించే ప్రయత్నం చేసినాను. అలా అని రేపు తండాలను గ్రామపంచాయితీలుగా మార్చిన తర్వాత వాటికి నిధులు ఇవ్వకూడదని కాదు. నేను చెప్పిన ఉద్దేశ్యం, ప్రతి పంచాయితీ కూడా స్వయం సమృద్ధిని సాధించే దిశగా ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందని మాత్రమే నేను వారికి చెప్పే ప్రయత్నం చేశాను.

గౌరవ పెద్దలు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు 12 శాతం రిజర్వేషన్ల గురించి కూడా ప్రస్తావించమని చెప్పారు. నేను వారికి విజ్ఞప్తిచేస్తున్నాను, ఇంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఆరునెలల్లో ఎన్నో కార్యక్రమాలను తీసుకుని ముందుకు పోతూ ఉన్నాము. మేము ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి మాటకు తు.చ. తప్పకుండా కట్టుబడి ఉన్నామని ఈ ఆరునెలల్లో మేము చేసిన కార్యక్రమాలే అందుకు నిదర్శనం. గౌరవసభ్యులకు కూడా తెలుసు. అనుబంధప్రశ్నకు, దానికి సంబంధం లేదు. అయినప్పటికీ నేను జవాబు చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు త్వరలోనే ఆ విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటారు. మొన్ననే ట్రైబల్ కౌన్సిల్ సమావేశం కూడా వారు ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రసమితి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి మాటకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆ సమావేశంలో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పినారు. ఎటువంటి అనుమానాలు వద్దని నేను అందరినీ కోరుతున్నాను.

## పేద విద్యార్థులకు కే.జి. నుండి పీ.జి. వరకు ఉచిత విద్య

ప్రశ్న నెం. 14 (4) సర్వశ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి, అరికెల నర్సారెడ్డి, ఎం.ఎల్.సి.లు., గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలోని పేద విద్యార్థులకు కేజి నుండి పిజి వరకు ఉచిత విద్యను అమలు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

(ఇ) ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు కూడా ఉచిత విద్యను అందించే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి (శ్రీ జి.జగదీష్‌రెడ్డి) (అ) అవునండీ. ఈ అంశం ప్రభుత్వ స్థాయిలో నిశిత పరిశీలనలో ఉంది.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) వర్తింప చేయబోయే విద్యార్థుల కేటగిరిని కూడా సదరు ప్రతిపాదనలో చర్చించడమవుతున్నది.

శ్రీ జి.జగదీష్‌రెడ్డి: వాస్తవానికి ఈ అంశాన్ని గతంలోనే మేము ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే కె.జి. నుంచి పి.జి. వరకూ ఉచిత విద్యను అందించడం అనేది గౌరవ ముఖ్యమంత్రిగారికి ఒక కలల ప్రాజెక్టు. ప్రపంచంలోనే ఒక గొప్ప విద్యావ్యవస్థగా తెలంగాణ విద్యావ్యవస్థను రూపొందించాలని, చదువు అనేది కేవలం డిగ్రీలు, పట్టాలు తీసుకోవడానికి మాత్రమే కాకుండా, విద్య అనేది విజ్ఞానంతోపాటు ఉపాధిని కూడా కల్పించే విధంగా ఉండాలనేది గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన. విద్యార్థులు పాఠశాలలో చేరినప్పటి నుంచి వారి శారీరక ధారుఢ్యాన్ని, శారీరక, మానసిక ఉల్లాసాన్ని కూడా పెంచడం కొరకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలి. ఇంతకుముందే సభలో ఐ.టి.ఐ.ఆర్.కు సంబంధించి కూడా చర్చించడం జరిగింది. ప్రపంచంతో పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారుచేయాలంటే తప్పకుండా ఒక మంచి విద్యావ్యవస్థను రూపొందించాలి.

నేడు ప్రజల వద్ద డబ్బులున్నా, లేకపోయినా ఎన్నో కష్టాలు పడి వారు ప్రయివేటు విద్య మోజులో పడిపోతున్నారు. వాస్తవానికి అక్కడ కొంత విద్య లభించినా మిగిలిన అనేక అంశాలలో విద్యార్థులు అన్యాయానికి గురవుతున్నారు. ఈ పరిస్థితి పోవాలి. తెలంగాణ రాష్ట్రంలో 85 శాతానికి పైగా ఉన్న దళిత, గిరిజన, బడుగు, బలహీన,

మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలందరికి కూడా సమాన స్థాయిలో విద్యను అందించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుత విద్యావ్యవస్థలో ఉన్న అన్ని లోపాలను సరిచేస్తూ ఉన్నతమైన విద్యావ్యవస్థను రూపొందించాలని, ఆ పాఠ్యాంశాల్లో ఒకవైపు తెలంగాణ సంస్కృతిని, విలువలను ప్రతిబింబిస్తూ, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో కూడా ప్రపంచంతో పోటీపడి త్వరలో మనకు రాబోతున్న ఐ.టి.ఐ.ఆర్.కు సంబంధించిన అన్ని ఉన్నత ఉద్యోగావకాశాలను తెలంగాణలో కనీసం ఇంటికి ఒక్కరైనా సాధించే విధంగా మన విద్యావ్యవస్థను రూపొందించాలనేది గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన.

ఈ విషయంలో తొందరపడకుండా ఒక పద్ధతి ప్రకారం సింపోజియంలను నిర్వహించి దేశంలో ఉన్న మన వాళ్లందరినీ సంప్రదించి మంచి విలువలతో కూడిన విధానాలను రూపొందించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. విద్యారంగానికి సంబంధించి శాసనపరిషత్తులో కూడా ఎంతోమంది గౌరవ సభ్యులున్నారు. మంచి విద్యావిధానాన్ని రూపొందించడంలో పాలుపంచుకోగలిగే సభ్యులు మన సభలో కూడా ఉన్నారు కాబట్టి తప్పకుండా గౌరవ సభ్యులందరి సలహాలు కూడా తీసుకుంటాము. అదే విధంగా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన సభ్యులను కూడా అందరినీ ఆహ్వానించి, అఖిలపక్షం కూడా ఏర్పాటు చేసి రేపటి తెలంగాణా సమాజానికి గొప్పగా ఉపయోగపడే విధంగా ఈ విద్యావ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందుకని ఈ సంవత్సరం దానికి సంబంధించి సింపోజియమ్‌లు కొన్ని ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగింది. త్వరలోనే ఒక ప్రాథమికమైన పాలసీని రూపొందించి దానిని ఫైనలైజ్ చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు కొందరు ప్రైవేటు పాఠశాలల గురించి ప్రస్తావించారు కాబట్టి, ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే అవసరమే లేకుండా ప్రభుత్వమే అన్ని విధాలా పిల్లలకు విద్యనందించాలనే ఉద్దేశ్యంతో ఉన్నది.

**11.20 ఉ.** అందుకే ఈ సంవత్సరం దీనికి సంబంధించి కొన్ని సింపోజియమ్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. త్వరలో ఒక ప్రాథమికమైన పాలసీని రూపొందించి దాన్ని ఫైనలైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. గౌరవ సభ్యులు ప్రైవేటు పాఠశాలల గురించి ప్రస్తావించారు కాబట్టి అసలు ఆ ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే అవసరం లేకుండా ప్రభుత్వమే అన్ని విధాల మన పిల్లలకు విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ఉంది కాబట్టి ఆమేరకు ఒక పాలసీని తయారు చేస్తున్నాం. మన తెలంగాణాలో 85శాతానికి పైగా ఉన్న బడుగు, బలహీనవర్గాల, మైనారిటీ పిల్లలకు ఒక మంచి ఉన్నత విద్యను అందించడానికి ఒక పాలసీ తయారు చేస్తున్నాం కాబట్టి, ఆ పాలసీ తయారు చేసేటపుడు మిమ్ములను సంప్రదించి, మిమ్ములను అందులో భాగస్వాములను చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: గౌరవ మంత్రివర్యులు కాన్సెప్ట్ గురించి సుదీర్ఘంగా చెప్పారు. టి.ఆర్.ఎస్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రావుగారు ఎన్నికల సందర్భంగా కెజి టు పిజి ఉచిత విద్య అని చాలా పాప్యులర్‌గా చెప్పినటువంటి అంశం. దీనిని ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టారు. ఈ బడ్జెట్‌లో రు.25 కోట్లు టోకెన్ అమౌంట్ ప్రాణాళిక రూపొందించడానికి పెట్టారు. ఇంత పాప్యులర్ స్లోగన్ అయ్యి, ఇంత యాంబిషియస్ ప్రోగ్రాం అయిన కెజి టు పిజి ప్రమాణాలను పెంచాలని కోరుతున్నాము. అలాగే మన జాతీయ సగటు కంటే తెలంగాణలో మన డ్రాపవుట్లు అదీ ముఖ్యంగా ఎస్.సి, ఎస్.టిలలో ఎక్కువగా ఉన్నాయి. వాటిని తగ్గించడానికి 15 ఎకరాల స్థలంలో గురుకుల పాఠశాలలను నిర్మించి అయిదారు గ్రామాలకు కలిపి చేస్తామనీ, ఎస్.ఐ, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసులను కూడా ఇన్‌వాల్వ్ చేసి, లా అండ్ ఆర్డర్‌తోపాటు దీనిని కూడా నిర్బంధ విద్యలా చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే విద్యాహక్కు చట్టాన్ని తెచ్చి పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది.

గౌరవ మంత్రిగారికి నేను మనవి చేసేదేమంటే మీరు మొదటి మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న అతి ముఖ్యమైన నిర్ణయాలలో మేనిఫెస్టో అమలు ఒకటి. మరి అలాంటప్పుడు దీనిని ఇగ్నోర్ చేయడానికి కారణమేమిటి? ఇంత ఇంపార్టెంట్ ప్రోగ్రాం. మేము ప్రణాళిక డిఫైన్ చేయడంకొరకే రు.25 కోట్లు మాత్రమే కేటాయిస్తున్నామంటున్నారు. గౌరవ మంత్రి తారకరామరావుగారి స్టేట్‌మెంట్‌లోనో, ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్‌లోనో ‘Three D’ పరిపాలన అని చెప్పారు. అంటే డిఫైన్, డిజైన్ అండ్ డెలివర్. మేము ఏమనుకుంటున్నామంటే ఎప్పుడు చేస్తారు? ఎప్పుడు డిజైన్ చేస్తారు? ఎప్పుడు డెలివర్ అవుతుంది? అవన్నీ చేస్తే, తరువాత ‘Four D” అంటే డోలుపట్టి మేము ప్రతిపక్షాలం కూడా అభినందించే కార్యక్రమముంటుంది. అదీ మంచి చేసినప్పుడే.

విడివిడిగా ఉన్న ఎస్.సి, ఎస్.టి, బి.సి హాస్టల్స్ కూడా తీసేసి, కులతత్వం లేకుండా ఒకే దగ్గర పెడతామని మీరు సుదీర్ఘంగా చెప్పారు. కాన్సెప్ట్ బ్రహ్మాండంగా డిజైన్ చేశారు. డిఫైన్ చేస్తున్నారు. అయితే అమలులో మీకు చిత్తశుద్ధి ఉండాలని నేను కోరుకుంటున్నాను. కెజి టు పిజికి రు.25 కోట్లు ఎక్కడ సరిపోతుంది? అలాగే ప్రైవేటు

[illegible] దోపిడీ గురించి చెప్పారు. దీనిని అరికట్టడానికి ప్రైవేటు పాఠశాలలలో 25 శాతం తప్పనిసరిగా ఉచితంగా ఇవ్వాలనే డైరెక్షన్ ఇవ్వండి. స్పెషల్ కమీషన్ ఫర్ ఫీజు అథారిటీ అని ఇలా అనేక అంశాలు చెప్పారు. ప్రతిపక్షాలను, ఎక్స్‌పర్ట్స్‌ను సంప్రదించి అందరి అభిప్రాయాలను కూడా తీసుకోండి. మీరిచ్చిన వాగ్దానం ప్రకారం దీనిని అమలుచేస్తే ఇది మంచి ప్రోగ్రాం. నేను కాదనడంలేదు. కానీ మీరు ఇగ్నోర్ చేశారు. బడ్జెట్‌లో రు.25 కోట్లా? కెజి టు పిజి ప్రణాళిక రూపొందించడానికే పెడితే ఈ సంవత్సరం అయిపోతుంది. వచ్చే సంవత్సరం డిజైన్ చేయడానికి అయిపోతుంది. ఇంక డెలివరీ ఎప్పుడవుతుంది? సిబియస్‌సి ఎడ్యుకేషన్ ఇస్తామన్నారు. బ్రహ్మాండంగా చేస్తామన్నారు. చివరికి బాత్రూములు లేని స్కూల్స్ చాలా ఉన్నాయి. అమ్మాయిలు ఇబ్బందిపడే స్కూల్స్ చాలా ఉన్నాయి. దీనిమీద మీరు కసరత్తు చేయండి. మేమందరమూ కూడా సహకరిస్తాం.

అందుకే యుపిఏ ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని తీసుకొచ్చి వేలాది కోట్ల రూపాయలిచ్చింది. దానికి కొనసాగింపుగా చేయండి. తప్పులేదు. నవనిర్మాణంలో కలిసొస్తాం. విద్య ఉంటేనే వినయముంటుంది. వినయముంటేనే విధేయత ఉంటుంది. ఆ రకంగా సమాజానికి మంచిది. మేమందరమూ సహకరిస్తాం. మీరు చెప్పే మాటలు కోటలు దాటుతున్నాయి కానీ వాస్తవానికి కాగితాల్లో రు.25కోట్ల టోకెన్ అమౌంట్ ఏ మూలకు వస్తుంది?

కెటిఆర్ గారిని ఉటంకిస్తూ, మీరు సివిల్ సర్వీసెస్ చేస్తామంటే నేను అమెరికా పంపించాను. షిప్పింగ్ కంపెనీలో ఉద్యోగం కూడా చేశారని కె.సి.ఆర్‌గారు చెప్పారు. అంటే ప్రతిభ ఆ రకంగా ఉందనే ఎగ్జాంపుల్‌లో చెప్పారు. మనదగ్గర బ్రహ్మాండమైనటువంటి ప్రతిభావంతులున్నారు. వారి ప్రతిభను వెలికి తీసుకురండి. మేమందరమూ కూడా కో-ఆపరేట్ చేస్తాము. చెప్పేదానికి, చేసేదానికి పొంతన లేకుండా కార్యక్రమాలుంటున్నాయి. ఈ క్వశ్చన్ ద్వారా సభని ఆకర్షించే ప్రయత్నం, ఆ విధమైన సమాధానం రాబట్టాలనే ఉద్దేశంతోనే నేను ఈ రకంగా చేస్తున్నాను. ఎంత బడ్జెట్, ఏ రకంగా చేస్తున్నారు? ప్రైవేటు యాజమాన్యాల మీద ఏ రకంగా చర్యలు తీసుకుంటున్నారు? ఈ దోపిడీకి ఏ రకంగా అడ్డుకట్ట కడతారు? 25 శాతం ఉచిత విద్యతో కనీసం మొదలుపెట్టండి. అది ఎప్పటి నుండి మొదలుపెడతారు? తదితర అంశాలపై సమాధానాలను గౌరవ మంత్రిగారు తెలియజేయండి.

శ్రీ అరికెల నర్సారెడ్డి: అధ్యక్షా, వీళ్ళు సమాధానం చెప్పడంతోటే ఉన్నారు. ఎందుకంటే వీళ్ళ మాటలకు కానీ, సమాధానానికి కానీ సంబంధం లేనట్లు కనబడింది. మరి మంత్రిగారిని నేను అభినందిస్తున్నాను. ఎందుకంటే చాలాసేపు ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పారు. కానీ ప్రశ్నలలో ఎందుకు చెప్పలేదని నేను అడుగుతున్నాను. మొదటి ప్రశ్నకు అవునండీ, ఈ అంశం ప్రభుత్వ స్థాయిలో నిశితంగా పరిశీలనలో ఉందీ అన్నారు. సంతోషం. రెండవ ప్రశ్నకు వచ్చేసరికి అసలు ఈ ప్రశ్న ఉత్పన్నమే కాదంటున్నారు. ఉత్పన్నమే కాదు అన్నప్పుడు మంత్రిగారు అంతసేపు చెప్పాల్సిన అవసరముందా? మీ ప్రభుత్వం ఏమేం చేస్తుందో, మీ ఆలోచనలను చెప్పారు. మీరు చెప్పినవన్నీ చేయాలనే మనసారా కోరుకుంటున్నాం. అందుకే చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన లేకుండా ప్రభుత్వం ఉందనేదే ఈ ప్రశ్న సారాంశం.

రెండోది ఇందాక మా సుధాకర్‌రెడ్డిగారు చెప్పింది వాస్తవమే. కెజి టు పిజి మంచి స్లోగనే. ఇవాళ మీరు అధికారంలోకి రావడానికి అది ఉపయోగపడ్డది. ముఖ్యమంత్రిగారు ఆ పార్టీ అధ్యక్షులుగా గతంలో అనేక సందర్భాలలో "మనం పాత రాష్ట్రంలో, సమైక్యాంధ్రలో నష్టపోయినాం. కొత్త రాష్ట్రమొస్తే మన రాష్ట్రంలో, మన ముఖ్యమంత్రి మనకొస్తే మన ఎడ్యుకేషన్ విధానంలో మార్పు తెచ్చుకుని, ఒక పదిహేను ఎకరాల మంచి భూమిని కొని, నిర్బంధ ఉచిత విద్యను చేద్దాం. ఒక రెసిడెన్షియల్ పాఠశాలను అక్కడ్నే కట్టుకుందాం. స్టార్ హోటల్ లెవల్‌లో రూం కట్టుకుందాం. స్విమ్మింగ్‌పూల్ కట్టుకుందామని" చెప్పారు. ఈ ప్రజలు టెంప్ట్ అయిపోయి వాస్తవానికి ప్రభుత్వం వస్తే న్యాయం జరుగుతుందని చెప్పి ఈ ప్రభుత్వాన్ని తెచ్చారు. కానీ ప్రభుత్వం సమాధానం చెప్పడంలో మాత్రం కెజి టు పిజి ఉచిత విద్య అనేది గాలికి వదిలేస్తున్నదని అర్థమవుతున్నది. మంత్రిగారికి చేయాలనే ఆలోచన ఉన్నా, ప్రభుత్వానికి ఆ ఆలోచన లేనట్లుగా కనబడుతోంది. దీనికి మంత్రిగారు సమాధానం చెప్పాల్సిన అవసరముంది.

డాక్టర్ కె.నాగేశ్వర్: ఈ ప్రశ్న ఉత్పన్నమే కాదు, వివరాలు ఇంకా రూపొందించలేదన్నారు. వివరాలే రూపొందించనప్పుడు రూ.25 కోట్లు ఎందుకు కేటాయించినట్లు? లేని వివరాలకు రు.25 కోట్లు ఖర్చు పెడతారా? రూ.25 కోట్లు దేనికి ఖర్చు పెడతారు? హెడ్స్‌లో ఉండాలి కదా క్లారిటీ. ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు అయిపోయింది. సింపోజియా పెడతామంటున్నారు. ప్రపంచంలో ఎక్కడైనా ఒక కమిటీ వేసి, ఆ కమిటీ ఒక రిపోర్టు ఇచ్చాక, ఆ రిపోర్టు సమాజం ముందుంచి చర్చ పెడతారు కానీ మీరు జనరల్‌గా సింపోజియాలు పెట్టుకుంటూ పోతే ఎవరికి తోచింది వాళ్ళు చెప్పుకుంటూ పోతే అవన్నీ క్రోడీకరించేదీ లేదు, ఏమీలేదు. బీహార్‌లాంటి వెనుకబడిన రాష్ట్రంలో కూడా

ముచుకుందుబే నాయకత్వంలో ఒక కమిటీ వేసి చాలా అప్రిషియబుల్‌గా కామన్ స్కూల్ సిస్టమ్‌పైన ఒక రిపోర్టు తయారుచేశారు. దీనిమీద దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా అధ్యయనాలున్నాయి. మళ్ళీ మీరు కొత్తగా సింపోజియాలు పెట్టి ఏం కనుక్కుంటారు? పెట్టండి నాకు అభ్యంతరంలేదు.

ప్రభుత్వ పాఠశాలల్లో, ఉస్మానియా యూనివర్సిటీవంటి వాటిలో ఇప్పటికే కెజి టు పిజి ఉచితంగా విద్యనందిస్తున్నారు. కొత్తగా కెజి టు పిజి ఉచితమేంటో నాకర్థం కాలేదు. కెజి టు పిజి ఉచిత విద్యలో స్పష్టంగా మీ ఆలోచన ఒక బ్లూ ప్రింట్ తయారుచేశారా? పోనీ ఈ అయిదు నెలలో తయారుచేయడానికి నిపుణులనేవ్వైనా నియమించారా? ఒక నిపుణుల బృందాన్ని కూడా నియమించలేనంత తీరికలేని పరిస్థితులలో ప్రభుత్వముందా? నిపుణలను కూడా గుర్తించలేని పరిస్థితిలో ఉందా? పోనీ నిపుణులను గుర్తించకపోయినా సెర్చ్ కమిటీ అయినా వేశారా? మరి ఏదీ లేకుండా కెజి టు పిజి అంటూ మాకింకా ఆలోచన ఉందనీ, చాలా గొప్పగా, ఉత్తమంగా అద్భుతంగా ప్రపంచ వ్యాప్తంగా అని అంటూ ఉంటే, ఆ పదాలకు నిఘంటువులో అర్థాలు వెతుక్కునే పరిస్థితి రాగలదు. ఇప్పటికైనా ఒక నిపుణుల బృందాన్ని వేయండి. నిపుణులెవరో తెలియకపోతే ఒక సెర్చ్ కమిటీ అయినా వేయండి. ఆ నిపుణులతో ఒక బ్లూప్రింట్ తయారుచేయండి. ఆ బ్లూప్రింట్ రెండు సభల ముందు, తెలంగాణ సమాజం ముందు పెట్టండి. దానిమీద సింపోజియం పెట్టండి. ఒట్టిగా సింపోజియాలు పెడితే ఏమొస్తుంది. ఆ సింపోజియాలతోటే రు.25 కోట్లు అయిపోతుంది.

శ్రీ యం.రంగారెడ్డి : మా మిత్రుడు జగదీశ్‌రెడ్డి మొదటన్నించి కూడా ఉద్యమకారుడే. ఆ పోర్టుఫోలియో వారికిచ్చినందుకు మేము నిజంగా సంతోషపడినాం. కానీ కెజి టు పిజి ఉచితంగా చేసే ఉద్దేశం వీళ్ళకి లేనట్లుంది. ఈ సభద్వారా ఒక్క రిక్వెస్ట్ ప్రజలలోకి పోనీయండి. మొన్న చనిపోయిన 14 మంది పిల్లలంతా కూడా ఇంగ్లీషు మీడియంలో చదువుతున్న వారే.

సిబిసియస్‌సిలో చదువుకున్నవాళ్ళు, ఒక వరల్డ్‌క్లాసు ఎడ్యుకేషన్ ఇవ్వాలని వారు పెట్టినప్పటికీ కనీసం అది ఇంప్లిమెంట్ అయ్యేవరకైనా అన్ని ప్రైవేటు ఇంగ్లీషు మీడియం స్కూళ్ళ ఫీజులు ప్రభుత్వం భరించమనండి. అలా భరించకుండా, కాలయాపన చేయకుండా ఉండడానికి, మా మిత్రులు జగదీశ్‌రెడ్డిగారు దీనిపైన చెప్పినాక మిగిలిన అంశాలు చెప్పమనండి. కెజి టు పిజి ఉచిత విద్యకు రు.25లక్షలు (రూ.25కోట్లకి బదులుగా రూ.25లక్షలని చెప్పారు.)పెట్టినప్పుడే మాకర్థమైపోయింది. అది గాలికి విడిచిపెట్టినారని. కనీసం దీనిమీద స్పందించమనండి.

శ్రీ జి.జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, గాలికి విడిచిపెట్టడానికి మాది కాంగ్రెస్‌పార్టీ కాదు, ఆంధ్రా పరిపాలకులం కాదు.

(అంతరాయం)

మీరు రాజకీయాలు మాట్లాడినారు కాబట్టి నేను మాట్లాడుతున్నా. గాలికి వదిలేశాడని మీ సభ్యుడు మాట్లాడిండు. మీరు విత్‌డ్రా చేసుకోండి.

(అంతరాయం)

గాలికి వదిలేశారనే మాట మీరు మాట్లాడిండ్రు. గాలి పరిపాలన చేసినవాళ్ళు మీరు. గాలి మనుష్యులు మీరు. మేం కాదు. 68 ఏండ్లు గాలి పరిపాలన చేసి నాశనం చేశారు ఈ రాష్ట్రాన్ని. 68 సంవత్సరాలు ఆంధ్రావాళ్ళకి అప్పజెప్పి గాలికి తిరిగింది మీరు. గాలి పరిపాలన చేసింది మీరు. అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారు మీరు.

(అంతరాయం)

గాలికి తిరిగాక ఇట్లయ్యింద్రు. ఇవాళ గాలిలో ఉన్నారా? లేదా?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు సమాధానం పూర్తికానివ్వండి.

(అంతరాయం)

శ్రీ జి.జగదీశ్‌రెడ్డి : మీరు మాట్లాడుతున్నప్పుడు నేను రాలే. కూర్చోండి మీరు .

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు సమాధానం పూర్తికానివ్వండి. రాములుగారూ మీరు కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ జి.జగదీశ్‌రెడ్డి : మీరు మాట్లాడినప్పుడు అవకాశమొచ్చింది. కూర్చోండిక. దయచేసి గౌరవ సభ్యులు కూర్చుంటే నా సమాధానం అయిపోయినాక మళ్ళీ మాట్లాడండి. అధ్యక్షులు ఇక్కడ అవకాశమిచ్చారు. మీరు కూర్చుంటే మంచిది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి మంత్రిగారి సమాధానం పూర్తికానివ్వండి.

(అంతరాయం)

శ్రీ జి.జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, పెద్దలు నాగేశ్వర్‌గారు ఒక విషయం లేవనెత్తిండ్రు.

(అంతరాయం)

సమాధానం చెప్పడానికే నేను ఉన్నది.

(అంతరాయం)

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మా రంగారెడ్డిగారు రూ.25 కోట్లకి బదులు రూ.25 లక్షలు అని చెప్పి గాలికి వదిలేశారన్నారు కానీ అది అన్‌పార్లమెంటరీ భాషఏమీ కాదు. కానీ దాంట్లో ఒక పొలిటికల్ పార్టీ గురించి..................

(అంతరాయం)

ఏయ్ ఆగు. మేము మాట్లాడేవరకూ ఆగాలి మీరు. అట్లా బాగుండదు. కానీ సోనియాగాంధిగారి నాయకత్వంలో తెలంగాణ ఇచ్చింది మేము, మా కాంగ్రెస్ పార్టీనే. ఇవాళ ఫీజు రీయింబర్స్‌మెంట్ తెచ్చింది మేము. స్కాలర్‌షిప్ ఇచ్చింది మేము. అయితే కాంగ్రెస్‌పార్టీ అని ఒక పార్టీ పేరు ఇవ్వడం మంచిది కాదు. సభ్యులు ఏమైనా చెప్తే ఆ సభ్యుల గురించి చెప్పండి మీరు. కానీ మొత్తం కాంగ్రెస్ పార్టీ మీద చెప్పడమేమిటి? మేము ఒక సభ్యుడిని, మంత్రిని అంటాము. అంతేకానీ మేము టి.ఆర్.యస్ అని అంటున్నామా?

(అంతరాయం)

శ్రీ జి.జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, ఈ సభ పెద్దల సభ. పెద్దల సభలాగానే మంచిగానే జరుగుతోంది సంతోషం. నేను గౌరవ సభ్యులు ఉపయోగించిన పదాన్నే తిరిగి ఉపయోగించాను తప్ప వేరే పదాన్ని ఉపయోగించలేదు. అందరూ విన్నారు. తమరు కూడా విన్నారు. కాబట్టి దాంట్లో వేరే ఇబ్బంది ఏమీ అక్కర్లేదు.

(అంతరాయం)

అధ్యక్షా, పెద్దలు నాగేశ్వర్‌గారు ఒక విషయాన్ని లేవనెత్తినారు. వారు చెప్పినదాంట్లోనే ఉంది.

(అంతరాయం)

నేను సమాధానం కూడా చెప్తాను కూర్చోండిక. నేను బ్రహ్మాండంగా సమాధానం కూడా చెప్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మీకేమైనా అభ్యంతరకరముంటే తరువాత పరిశీలించి తీసేస్తాను. దయచేసి మీరు కూర్చోండి. సమాధానం చెప్పనియ్యండి. సభ నడవనియ్యండి.

(అంతరాయం)

శ్రీ జి.జగదీశ్‌రెడ్డి : అధ్యక్షా, వాళ్ళ విజ్ఞతకే వదిలేద్దాం. మనం కూర్చుందాం. నేను మాట్లాడేది అన్‌పార్లమెంటరీనా? వాళ్ళు మాట్లాడేది అన్‌పార్లమెంటరీనా వాళ్ళ విజ్ఞతకే వదిలేద్దాం.

(అంతరాయం)

మీకు కూడా ఇస్తాం రండి. వారి తరపున మీరు వకాల్తా ఎందుకో? అధ్యక్షా, సభా సమయం వృథా అవుతోంది. మంచి పద్ధతి కాదు. పెద్దలు నాగేశ్వర్‌గారు మంచి విషయాన్ని లేవనెత్తిండ్రు. ఒక కొత్త పాలసీని తీసుకుంటున్నప్పుడు దానికి సంబంధించి తప్పకుండా చర్చలు చేయాల్సిన అవసరముంటది. మనం మంచి పాలసీని తీసుకోవాలనుకుంటున్నాం కాబట్టి ఈ రాష్ట్రంలోనే కాదు, తెలంగాణలోనే కాదు దేశంలో అవసరమనుకుంటే ఇంకా విదేశాల్లో ఉన్న విద్యా వ్యవస్థలన్నింటినీ కూడా పరిశీలించి ఒక మంచి పాలసీ చెయ్యాలి. తొందరపడి, హడావిడిపడి చెయ్యొద్దనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది కాబట్టి ఆ ఏర్పాట్లు చెయ్యడం కొరకు మాత్రమే ఆ రూ.25 కోట్లు ఈ సంవత్సరం పెట్టినామనే విషయం కూడా స్పష్టంగా చెప్పినాము.

ఇంక రెండవ విషయం. నర్సారెడ్డిగారు మాట్లాడుతూ పాలసీలకు సంబంధించి రెండవ ప్రశ్న ఇక్కడ ఉత్పన్నం కాదు అని చెప్పినప్పుడు, పాలసీలు తయారుచెయ్యలేదు కాబట్టి, ఆ వివరాలు అవసరంలేదు కాబట్టే ఆ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పినాము. మిగతా నేను చెప్పిందంతా కూడా మొదటి ప్రశ్న, మూడవ ప్రశ్న గురించిన జవాబు మాత్రమే. ఇక మిత్రులు సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతున్న సందర్భంలో పోలీసులు, గురుకుల పాఠశాలలు, విద్యాహక్కు ఇలా అన్నీ చెప్పిండ్రు సంతోషం. బాత్రూములే లేవు ఎక్కడా అని చెప్పిండ్రువారు. అంటే గత ప్రభుత్వం మాకిచ్చిపోయిన వారసత్వం ఆ స్కూళ్ళు ఏ ఒక్కటీ కూడా ................

(అంతరాయం)

మీరు మాట్లాడిండ్రు. మధ్యలో లెయ్యకండి. మీరు లేవనెత్తిన అంశానికి నేను సమాధానం చెప్తున్నాను. సొంతంగా అనలేదు. మీరు చేసుకుంటున్నారు. మీరే మాట్లాడుతున్నారు అనవసరంగా. మీరే పదాలంటున్నారు. ఆ పదాల్నే నేనంటే తప్పు పడతారు. మీరు మాట్లాడితే రామా అయితది. మేము మాట్లాడితే బూతు అయితదా? ఏం పద్ధతి అది? మీరు మాట్లాడకండి అట్లా మధ్యలో. అందుకే మీరు మాట్లాడేటప్పుడు ఏం మాట్లాడాలో, ఏం మాట్లాడవద్దో ఆలోచన చేసుకోండి. మీరు మాట్లాడినట్లుగానే మా సమాధానం వస్తది. మీరు రాసిచ్చింది మేము మాట్లాడాలనుకుంటున్నారా?

(అంతరాయం)

అధ్యక్షా, మేము చాలా స్పష్టంగా చెప్పినాం. అంత సమయం లేకుండెనా అని చాలామంది గౌరవ సభ్యులు అన్నారు. అంత సమయం లేదు అందులో ఏం అనుమానంలేదు. ఎందుకింత గట్టిగా

చెప్తున్నానంటే రాష్ట్రప్రభుత్వమేర్పడింది జూన్ 2వ తేదీన. పాఠశాలలు ప్రారంభమైంది జూన్ 12వ తేదీన.

అధ్యక్షా, ఇప్పటికీ 10 వ షెడ్యూలు లో వున్న సంస్థల విభజన పూర్తి కాలేదు. ఒక వైపు పక్క రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరించకుండా ఏరకంగా ఇబ్బంది పెడుతుందో గౌరవ సభ్యులకు తెలుసు. ఇంకొకవైపు కేంద్రప్రభుత్వం నుండి మనుకు రావలసిన అధికారులు కేవలం 5% మాత్రమే వచ్చారు. 300ల మంది అధికారులు మన రాష్ట్రప్రభుత్వానికి అవసరమయితే, కేవలం 60 మందిని సర్వ్ టు ఆర్డర్ మీద ఇచ్చి ఈ ప్రభుత్వం పని చేయకుండా ఇబ్బంది పెడ్తున్నారు. 5, 6 నెలలుగా కేవలం ఒక 60 మంది సివిల్ సర్వీస్ అధికారులతో ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో గౌరవ సభ్యులు ఆలోచించాలి. విద్యాశాఖకు కూడా 10 మందికి పైగా ఐ.ఎ.ఎస్ అధికారులు అవసరమవుతారు. కానీ కేవలం ముగ్గురితో నడిపిస్తున్నాము. మళ్లీ దానిలో కూడా మాకున్న కమీషనర్‌కు నాలుగు అదనపు శాఖలున్నాయి. అంటే ఈ రాష్ట్రప్రభుత్వం మీద, రాష్ట్రప్రభుత్వ అధికారుల మీద ఎటువంటి పనిభారం ఉందో గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. ఒకవైపు రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యా సంవత్సరం ప్రారంభమవడం, ఇంకొకవైపు సమాచారం తీసుకోవడానికి సరిపోయే అధికారులు లేకపోవడం, మరొకవైపు విద్యావ్యవస్థకు సంబంధించి, అడ్మిషన్స్‌కు సంబంధించి ప్రక్కరాష్ట్ర ప్రభుత్వం సహకరించకుండా, ఏవిధంగా గందరగోళం సృష్టిస్తుందో కూడా గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి.

(అంతరాయం)

సమయం దొరకలేదా అని సభ్యులు అన్న దానికి సమధానం నేను చెబుతున్నాను. మిత్రులు ప్రశ్న వేసినందుకు కాదు.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి వారిని సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి : గౌరవ సభ్యులు ప్రశ్న ప్రశ్న కొరకు వేస్తున్నారా, సమాధానం కోసం అడుగుతున్నారా మాకు తెలియడం లేదు. సమాధానం వినడానికి సభ్యులు ఎందుకు భయపడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ప్రశ్న అడిగే ముందే జాగ్రత్తగా ఆలోచించి అడగాలి. సమాధానం వుందన్నట్టు చెబితే, ప్రభుత్వం వాస్తవాలు చెప్పాల్సి వస్తుంది. వాస్తవాలను వినడానికి కూడా గౌరవసభ్యులకు ధైర్యం వుండాలి. ప్రభుత్వం వాస్తవాలు చెబుతుంది. వాస్తవాలు తెలుసుకునే ధైర్యం లేకపోతే ప్రశ్న వేయకండి. అడిగిన ప్రశ్నకు సమాధానం పూర్తిగా వినండి. ఇటువంటి ప్రతికూల పరిస్థితులలో కూడా వచ్చే విద్యాసంవత్సరం లోపు ప్రారంభించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. దానికి సంబంధించి పెద్దలు నాగేశ్వరరావుగారు అవి ఇప్పటికే కొ[illegible] లేవనెత్తారు. మాప్రభుత్వం ఆలోచనేంటంటే వాటన్నింటిని క్రోడీకరించాలి. ఈ దేశంలో ఏ రాష్ట్రంలో మంచి విద్య వుంది, ఇతర దేశాల నుంచి మనం తీసుకోగలిగినవి ఏమున్నాయి, ఏ పాలసీని రూపొందించుకోవడం ద్వారా మనం మంచి పౌరులని రూపొందించుకోగలుగుతాము మన సమాజ అవసరాలు తీర్చే పద్ధతిలో ఏ, ఏ ఉద్యోగాలను వారికోసం తయారు చేయగలుగుతాము, పిల్లవాడు బడిలో చేరితే బయటకు వెళ్లేప్పుడు కేవలం డిగ్రీ పట్టాతీసుకుని వెళ్లే పద్ధతిలో కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే రీతిలో ఏ రంగంలోకి ఆ అమ్మాయి లేదా అబ్బాయి వెళ్లడానికి అవకాశముంటుందో అవన్నీ కూడా పరిశీలించి ఒక మంచి విద్యావ్యవసను రూపొందించడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. అందువల్ల దానిలోతొందరపడే అవసరం లేకుండా ఒకమంచి పద్ధతిలో మీ అందరి ఆలోచనలు కూడా తీసుకుని, మీ అందరి ఆలోచనలను పంచుకొని అందరం సంతోషపడే విధంగా, తెలంగాణా మొత్తం గర్వించే విద్యావిధానాన్ని చేయాలని పాలసీ రూపొందించాలని ఈ ప్రభుత్వం బావిస్తుంది.

ప్రశ్న నెం. 100 సర్వశ్రీ కె.యాదవ రెడ్డి, కె. ఆర్.ఆమోస్, ఎం.ఎల్.సి.లు., గౌరవనీయులైన పంచాయతీరాజ్, సమాచార సాంకేతిక విజ్ఞాన, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా !

అ) హైదరాబాద్ నగరాన్ని వై-ఫై నగరంగా మార్చాలనే నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవమేనా ;

ఆ) తెలంగాణ రాష్ట్రంలో కొన్ని నగరాలకు 4జి సర్వీసులను కల్పించాలనే నిర్ణయం తీసుకున్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) అయితే, ఈ విషయంలో బడ్జెట్ కేటాయింపుల వివరాలు ఏమిటి ?

(గౌరవనీయులైన పంచాయతీరాజ్, సమాచార సాంకేతిక విజ్ఞాన, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామా రావు)

అ) అవునండీ,

ఆ) లేదండీ, టెలికమ్యూనికేషన్లశాఖ (డిఓటి) మార్గదర్శకాల ప్రకారం సెల్యులార్ ఆపరేటర్లు తెలంగాణలోని కొన్ని నగరాలకు 4జి సర్వీసులను సమకూర్చుతారు.

ఇ) లేదండీ.

(అంతరాయం)

SRI K. TARAKA RAMA RAO : You can...... మీరు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాను. You come in some other form.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు అన్ని ప్రశ్నలకు సమాధానం వచ్చే ప్రయత్నం చేయమని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, వేరే సభ్యుల ప్రశ్నలు కూడా ఉన్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : మళ్లీ ఇంకో ఫార్మెట్ లో అడగవచ్చు.

శ్రీ కె.తారక రామారావు : ఇంకో రూపంలో రండి సార్. Sir, you can always come in other form. Sir, Are you allowing this or not. అధ్యక్షా, గౌరవ సభ్యులు యాదవరెడ్డి గారు, గౌరవనీయులు ఆమోస్ గారు హైదరాబాద్ నగరాన్ని wifi enabled నగరంగా మార్చాలని నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవమేనా అని ప్రశ్న అడిగారు. అవునండి, నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమే. ఇప్పటికే ఈ విషయంలో త్వరిత గతిన కొన్ని కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. దీనికి సంబంధించి మరిన్ని విషయాలు కూడా చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను. తెలంగాణా రాష్ట్రంలో కొన్ని నగరాలకు 4ఎ సర్వీసులు కల్పించాలని నిర్ణయం తీసలకున్న మాటవాస్తవమేనా అని కూడా నన్ను అడిగారు. ఇది ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాదు, కేంద్ర ప్రభుత్వం 4ఎ స్పెక్ట్రమ్ లైసెన్సువేలం వేసినపుడు, ఎవరైతే cell phone cellular service providers వున్నారో, వారు ముందుకు వచ్చి తెలంగాణలోని కొన్ని నగరాలకు 4ఎ ట్చటరిజీఛ్చి ఏర్పాటు చేయబోతున్న మాట వాస్తవం. ఇది రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాదు కాబట్టి, దీనికి బడ్జెటు కెటాయింపు అనే ప్రస్తావన లేదు. ఇది ప్రభుత్వ పరంగా చేయాల్సిన కార్యక్రమం కాదు. ప్రైవేటు సంస్థలు ముందుకు వచ్చి చేసేటువంటి కార్యక్రమం కాబట్టి బడ్జెటు కేటాయింపులు ప్రత్యేకంగా లేవు.

శ్రీ కె. యాదవ రెడ్డి : చాలా సంతోషం, హైదరాబాదు నగరాన్ని ఠీజీజజీ నగరంగా తీర్చిదిద్దడానికి తీసుకున్న నిర్ణయం హైదరాబాదు ప్రెస్టేజ్ను, బ్రాండ్ ఇమేజ్ను పెంచడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి, ప్రభుత్వ అధినేతలకు, ముఖ్యమంత్రి గారికి, యువకుడైన ఐటి మంత్రి గారికి ధన్యవాదములు. మరి ఈ విషయంలో కొన్ని ప్రభుత్వపరంగ ప్రకటనలు రాకపోయినా కొన్ని వార్తాపత్రికల్లో కొన్ని ప్రింట్ అయిన విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాము. దీనిలో ఇంటర్నెట్ చాలా స్పీడ్గా ఉంటుంది. టి.వి లు కేబుల్ లేకుండా నడవడానికి వీలు అవుతుంది. ఇది చాలా గొప్పగా అభివృద్ధి కొరకు తోడ్పడే అవకాశం వుందని ఒక న్యూస్ వచ్చింది. ఒక ప్రకటనకు రూ.1200/- లు దానికి అద్దె కింద చెల్లించాల్సి వుంటుంది. ప్రతి కుటుంబానికి ఇంటర్నెట్ అవసరం ఉండదు. ఇంటర్నెట్ లేకుండా టివి ఇతర సౌకర్యాలు ఉపయోగించుకోవడానికి దీనిని రెండుగా విభజించి పేదలకు ఉపయోగపడే విధంగా రూ.200లు, రూ.300 లు అద్దె వచ్చేవిధంగా రెండవ ఆల్టర్నేటివ్ సిస్టమ్ ఏర్పాటు చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఏమైనా వుందా? ఒకవేళ వుంటే దానికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పవలసిందిగా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులకు నేను నివేదించేది 4G services ( 4 generations) కు సంబంధించి, ఖచ్చితంగా ఈ 4G services అందుబాటులోకి వచ్చిన తరువాత మనకు మెరుగైన సేవలు మరింత వేగవంతంగా అందే అవకాశం ఉన్న మాట వాస్తవం. వినియోగంలో ఉన్న ఇతర దేశాల్లోకూడా ఇది ఖచ్చితంగా ఋజువు అయింది, తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం కూడా వుంది. యాదవరెడ్డి గారు ఇంకొక మాట కూడా అన్నారు. 4G services అందుబాటు లోకి వచ్చిన తరువాత ప్రైవేటు మరియు కొన్ని సంస్థలు ఇంటర్నెట్ను కేబుల్ను అన్నింటిని అనుసంధానం చేసి ఒక ప్యాకేజ్గా తయారు చేసి వారు పత్రికల్లో వచ్చాయని ప్రస్తావించిన విధంగా రూ.1200 లేక రూ.1000 లు ఇచ్చే అవకాశం వుందా దానికి సంబంధించి దారిద్ర్యరేఖకు దిగువున వున్న కుటుంబాలకు ఏం చేయబోతున్నారని అడిగారు. ఇది ఖచ్చితంగా ప్రజాస్వామ్యదేశంలో ప్రైవేటు ఫ్రీ మార్కెట్ ఎకానమీలో ప్రైవేటు సంస్థలు వారు, వారి ప్యాకేజ్లను నిర్ణయించుకోవడం గాని , వారు వారి వినియోగదారులకు సేవలందించే విషయంలో గాని ప్రభుత్వం నియంత్రించే పరిస్థితి ఉండదు. కాకపోతే ఖచ్చితంగా ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా మాత్రం ప్రభుత్వం త్వరితగతిన 4G services అందించడానికి కట్టుబడి వుంది. ఈ సంవత్సరాంతానికి ఒక సర్వీసు ప్రొవైడర్ 4ఎ సేవలు అందించడానికి సిద్ధంగా వున్నారు. మరొక సర్వీసు ప్రొవైడర్ కూడా రాబోయే సంవత్సరం మొదటి క్వార్టర్లోమార్చి వరకు రానున్నారు. ఈ రెండింటిని ప్రక్కన బెడితే ఈ wifi ప్రతిపాదనకు కూడాకొంత వివరంగా చెప్పాల్సి వుంది. Internet for all అనే ఒక నినాదంతో మన రాష్ట్ర ఐటి డిపార్టుమెంటు ఉంది. సమాచార విప్లవం ఏదైతే ఈరోజు మొత్తం ప్రపంచ వ్యాప్తంగా వుందో, ఇంటర్నెట్ అందరికి అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చనే ఒక మంచి ఆలోచనతో దీన్ని తీసుకున్నాము.

ఒక పైలెట్ ప్రాజెక్టు కూడా ఇప్పటికే ప్రారంబించాము. మాదాపూర్ పోలీస్ స్టేషన్‌నుంచి కొండాపూర్ వరకు 8 కి.మీ ల స్ట్రెచ్‌లో ఇప్పటికే ఈ పైలెట్ ప్రాజెక్టు ప్రారంభమయింది. ప్రభుత్వ సహకారంతో ఎయిర్‌టెల్ అనే సంస్థ ఈ కార్యక్రమాన్ని చేస్తుంది. రాబోయే రోజుల్లో మన హైదరాబాదు నగరం మొత్తాన్ని మొత్తం భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా ఏ మెట్రో నగరంలోలేని విధంగా పెద్ద wifi enabled నగరంగా మారుస్తారు. దీనివల్ల ఐటిఐఆర్ రంగంలోకి వచ్చే పిల్లలకు గాని లేదా రాబోయే రోజుల్లో ఇంకా ఇంటర్నెట్ ద్వారా సమాచారం పొందాలనే ఔత్సాహికులకు గాని వెసులుబాటు ఉంటుందనే ఉద్దేశ్యంతో Internet for all అనే కార్యక్రమాన్ని చేయబోతున్నాము. రాబోయే ఆరు నెలల్లో ఈ కార్యక్రమం మొత్తాన్ని పూర్తి చేసి మొత్తం హైదరాబాదు నగరాన్ని మొట్టమొదటి wifi enabled నగరంగా దేశంలోనే తెలంగాణా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. 4G services కేవలం హైదరాబాదులోనే కాదు, మిగతా తెలంగాణాలోని కొన్ని ప్రధాన పట్టణాలలో, మున్సిపాలిటీలలో కూడా ప్రైవేటు కంపెనీలు తమ వెసులు బాటు కోసం ఏర్పాటు చేసుకున్న షెడ్యూలు. కానీ 42 పట్టణాలలో తెలంగాణా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ సహకారంతో ప్రైవేటు రంగం చేయబోతుంది.

MR. CHAIRMAN: Rest of the questions are deemed to have been answered.

Dr. K.NAGESHWAR: Chairman, Sir, I request that instead of treating the rest of the questions as deemed to have been answered, let them be postponed to some other day.

MR.CHAIRMAN: O.K., we will take-up the rest of the questions on some other day. మూడు వాయిదా తీర్మానాలు రావడం జరిగింది.

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. శ్రీ డి. శ్రీనివాస్ మరియు ఇతరులు––

రాష్ట్ర ప్రభుత్వము రైతులకు వాగ్దానం చేసిన మేరకు కనీసం 7 గంటలు విద్యుత్ సరఫరాచేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు మరియు ఆత్మహత్యలకు పాల్పడుతున్నందుకు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని –– తిరస్కరించడమైనది.

2. శ్రీ [illegible]–

రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తూ ఖరీఫ్‌సాగులోని పంటలు ఎండిపోతున్న తరుణంలో ప్రభుత్వము వ్యవసాయరంగానికి సరిపడ విద్యుత్‌ను సరఫరా చేయని కారణంగా, రైతాంగం ఆర్థికంగా నష్టపోయి, బతుకు మీద విరక్తి కలిగి ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని –– తిరస్కరించడమైనది.

3. శ్రీ కె. దిలీప్ కుమార్

రాష్ట్రంలో దాదాపు 320 మంది రైతుల ఆత్మహత్యల విషయమై చర్చించేందుకు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని –– తిరస్కరించడమైనది.

MR.CHAIRMAN: Now tea break for fifteen minutes.

(The House then adjourned at 11.54 a.m. for tea break for fifteen minutes)

THE HOUSE RE-ASSEMBLED AT 12:22 P.M.

(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Item No.II - All the papers are deemed to have been laid on the Table:

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. A copy of the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Ordinance, 2014 (Ordinance No.1 of 2014), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Letter No. 1/35/2014-B, dated the 25th August,2014 from the Secretary-General, Rajya Sabha together with a copy in each of the following Bills, as required under Rule 329 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council:

(i) The Constitution (One Hundred Twenty First Amendment) Bill, 2014, as passed by the Houses of Parliament.

And

The National Judicial Appointments Commission Bill, 2014, as passed by the Houses of Parliament.

(ii) Relevant debates of Lok Sabha and Rajya Sabha.

Item No.III: All the papers are deemed to have been placed on the Table:

### సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు

A Copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 5th November, 2014.

MR. CHAIRMAN: Item No.IV –

## 2014-2015వ సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై మొదటి రోజు సాధారణ చర్చ

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2014-2015

Now, Sri D. Srinivas will initiate discussion on the Budget.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఇదొక చారిత్రాత్మకమైన ఘట్టం. తెలంగాణా ఆవిర్భవించిన తరువాత మొట్టమొదటి బడ్జెట్ సమావేశాలలో బడ్జెట్‌పైన చర్చను మొదలుపెట్టే అవకాశం లభించినందుకు ఎంతో ఆనందపడుతున్నాను, గర్వపడుతున్నాను. ఎన్నో దశాబ్దాల పోరాట ఫలితమిది. తెలంగాణాలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షల లక్ష్యమిది. రైతులు, కూలీలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, యువకులు, న్యాయవాదులు, పిల్లలు, పెద్దలు ఒక్కరేమిటి తెలంగాణాలోని ప్రతి ఒక్కరి సమిష్టి పోరాట ఫలితమిది. వందలాది మంది యువకుల ఆత్మబలిదానాలు చూసి చలించిపోయిన శ్రీమతి సోనియా గాంధీ గారు ధృఢ నిర్ణయం తీసుకుని సాకారం చేసిన తెలంగాణా ప్రజల చిరకాల స్వప్నమిది. ఈ చారిత్రాత్మక సందర్భంలో తెలంగాణా రాష్ట్ర మొట్టమొదటి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినందుకు మిత్రుడు, సహోదరుడు, తెలంగాణా తొలి ఆర్థిక శాఖామంత్రి, సామ్యుడు శ్రీ ఈటెల రాజేందర్ గారిని అభినందిస్తున్నాను. కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టిన డా.టి. రాజయ్య గారిని కూడా హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. కానీ, ఏ మాటకామాట చెప్పుకోవాలి. తెలంగాణా రాష్ట్రం కోసం ఎదురు చూసినట్లే, తెలంగాణా బడ్జెట్ కోసం కూడా ఎదురు చూడవలసి వచ్చింది. ఏదేమైనా 5 నెలల తరువాత పది నెలల కొరకు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడమంటే మాటలు కాదు. ఇది అందరివలన అయ్యే పని కూడా కాదు. ఈ ఆర్థిక విన్యాసాన్ని అవలీలగా చేసినందుకు ఆర్థిక శాఖామంత్రి గారిని అభినందించాల్సిందే. తెలంగాణా ప్రజలకు ఇమానం ఎక్కువ. అధ్యక్షా, ఆ విషయం తమకు బాగా తెలుసు. ఎవరైనా ఏ చిన్న మేలు చేసినా తలచుకోకుండా ఉండరు. అలాంటిది ఈ రాష్ట్ర తొలి బడ్జెట్ ప్రవేశ పెడుతున్న చారిత్రాత్మక సందర్భంలో ఈ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రధాన కారణమైన శ్రీమతి సోనియా గాంధీ గారిని కనీస ధర్మంగానైనా ప్రస్తావించకపోవడం తెలంగాణా సంస్కృతికి విరుద్ధమని చెప్పక తప్పదు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానమప్పుడు కూడా ఈ ప్రస్తావనను మేము తెచ్చాము. ముఖ్యమంత్రిగారు ఆరోజు సోనియాగాంధీ గారి వల్ల తెలంగాణా వచ్చింది ఆవిడ తప్ప ఎవరు ఆ స్థానంలో ఉన్నా తెలంగాణా వచ్చేది కాదు అని చాలా రకాలుగా అభినందనలు తెలియచేశారు. మరేదైనా సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా ఈ అంశాన్ని పొందుపరుస్తామన్నారు గానీ, ఈ రోజు లేకపోవడం చాలా బాధాకరమైన విషయం.

అధ్యక్షా, ఈ బడ్జెట్ విషయానికివస్తే, 23 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ఆర్థిక శాఖామంత్రి స్వర్గీయ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు 1956-57వ సంవత్సరంలో 23 బీ కోట్ల రెవెన్యూ రాబడితో రాష్ట్ర తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. పది జిల్లాల తొలి తెలంగాణా రాష్ట్ర తొలి బడ్జెట్‌ను ఆర్థిక శాఖామంత్రి శ్రీ ఈటెల రాజేందర్ గారు పది నెలలకే రూ.80వేల కోట్ల రెవెన్యూ రాబడితో మన తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత దక్కించుకున్నారు. మరోవైపు 13 జిల్లాల నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు రూ.92వేల కోట్ల రెవెన్యూ రాబడితో ఆ రాష్ట్ర తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రెండు తెలుగు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నడుస్తున్నదని భావిస్తున్నాను. ఇది చాలా సంతోషకరమైన విషయం. అయితే, ఇన్ని సంవత్సరాల బడ్జెట్ వేరు. మన కలల సాకారపు తెలంగాణా రాష్ట్ర తొలి బడ్జెట్ వేరు. ఇందులో

ప్రతి పైసా పరమాత్మతో సమానం. ప్రభుత్వం ఖర్చుపెట్టే ప్రతి రూపాయిలో మూడు సింహాల బొమ్మతోపాటు తెలంగాణా అమరవీరుల ఆశయాలు కూడా కనిపించాలి. ఖర్చుపెట్టే ప్రతి రూపాయి మీద గాంధీజీ చిరునవ్వుతోపాటు తెలంగాణా ప్రజల ఆకాంక్షలు కూడా కనపడాలి. ప్రభుత్వం ఖర్చుపెట్టే లక్ష కోట్ల రూపాయలతో నాలుగు కోట్ల తెలంగాణా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి. అప్పుడే మీ లక్ష కోట్ల బడ్జెట్ లక్ష్యాన్ని సాధించగలుగుతుంది. అవినీతికి అలసత్వానికి, నిర్లక్షానికి, ఆడంబరాలకు తావు లేకుండా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెట్టాలి. ఒక ముసలవ్వ తన పెన్షన్ డబ్బులను ఎంత జాగ్రత్తగా వాడుకుంటుందో, ఒక తెలంగాణా సగటు గృహిణి తమ సంపాదనను అవసరమైన మేరకు ఏ విధంగా ఖర్చు పెట్టుకుంటుందో ఈ సొమ్మును కూడా అలాగే ఖర్చుపెట్టాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మా చెల్లెమ్మ ఆర్థిక మంత్రిగారి సతీమణి శ్రీమతి జమున గారు తన ఇంటి ఆర్థిక వ్యవహారాలను ఎంత సమర్థవంతంగా నిర్వహిస్తుందో, మన తొలి సంవత్సరపు తెలంగాణా రాబడిని కూడా మంత్రిగారు అంతే చక్కగా ఖర్చు పెట్టాలని కోరుతున్నాను, ఆశిస్తున్నాను. ప్రజలు తమ కాళ్ల మీద తాము నిలబడి, గౌరవప్రదమైన జీవితం గడిపేలా చేయగలిగినప్పుడే ప్రజా ప్రభుత్వాలకు అర్థముంటుందన్న విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను. ఈ పనిలో రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వానికి అన్ని పక్షాలు మద్దతునివ్వవలసిందే. అందుకే ప్రతిపక్ష నాయకుణ్ణే కాబట్టి తప్పులు వెతికి మరీ విమర్శించాలి అనే దృక్పథంతో నేను మాట్లాడడం లేదు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి దోహదపడే విధంగా కొన్ని కార్యక్రమాలను చేపట్టినందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను.

చెరువుల పునరుద్ధరణ, దళితులకు మూడెకరాల భూమి, వాటర్ గ్రిడ్స్, విత్తన భాండాగారం, గ్రీన్ హౌస్ కల్టివేషన్, ప్రభుత్వాసుపత్రులను మెరుగుపరచడం, పారిశ్రామిక అభివృద్ధి, విద్యుత్తు, రహదారులు, హరితహారం, గృహనిర్మాణం మొదలైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిచ్చారు. అయితే, వాటికి తగ్గట్లుగా కేటాయింపులు జరిగినట్లు నేను భావించడం లేదు. వీటితోపాటు పెన్షన్లు, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టడాన్ని అభినందించాల్సిందే. అయితే, ప్రతి ప్రభుత్వం యొక్క వార్షిక బడ్జెట్‌లోనూ అటూ, ఇటూగా ఇవన్నీ ఉంటాయి. నూతన రాష్ట్ర తొలి బడ్జెట్ అంటే ఎంతో విప్లవాత్మకంగా, అభివృద్ధి దాయకంగా ప్రగతి చక్రాన్ని పరిగెత్తించేదిగా ఉండాలి. ఆర్థిక వేగం ఉంటేనే అభివృద్ధి సాకారమవుతుంది. మొన్నటివరకూ తెలంగాణా రాకుండానే పోతామేమో అనుకునే పెద్దలకు వారి జీవిత కాలంలోనే అసలైన తెలంగాణాను, రత్నాల తెలంగాణాను చూపించేలా మరింత వేగవంతంగా పనిచేయాల్సి ఉంటుంది. ఇక పర్ క్యాపిటా ఇన్‌కం విషయానికి వస్తే, 2013-14లో మన దేశ తలసరి ఆదాయం రూ.74,900లు ఉంటే మన తెలంగాణా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.93,150లు ఉన్నట్లుగా ఆర్థికమంత్రి వెల్లడించారు. జాతీయ తలసరి ఆదాయం కన్నా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.19వేలు ఎక్కువ. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని ఇవ్వడమే కాకుండా ఇచ్చేటప్పుడే బంగారు తెలంగాణాను ఈ ప్రభుత్వం చేతుల్లో పెట్టింది. దీనిని రత్నాల తెలంగాణాగా మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది, అందుకు మా సహకారం ఉంటుంది. తెలంగాణాలోని పది జిల్లాలలో 9 జిల్లాలు కేంద్రప్రభుత్వం ప్రకటించిన వెనుకబడిన జిల్లాల జాబితాలో ఉన్నాయని ఆర్థిక మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆ జాబితా నిజానికి extremists ప్రభావిత జిల్లాలవి. ఆ జాబితాలో వాటిని చేర్చడమంటే వెనుకబడినట్లు కాదు. ఆ జాబితాలో ఉన్న జిల్లాలకు అదనంగా కేంద్రప్రభుత్వ నిధులు వస్తాయి. ఉదాహరణకు మన తెలంగాణాలో అతి తక్కువ తలసరి ఆదాయం ఉన్న జిల్లా వరంగల్ జిల్లా. ఇది కూడా యు.పి, బీహార్, జార్ఖండ్ ఇంకెన్నో రాష్ట్రాల తలసరి ఆదాయం కంటే ఎక్కువ. పట్టణాలు, గ్రామాల తలసరి ఆదాయంలో తేడాలు ఉండడమనేది సహజమే. మాట్లాడితే బంగారు తెలంగాణా చేస్తామని అంటున్నారు గానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మనకు రాష్ట్రాన్ని ఇచ్చినప్పటికీ అయిదు నెలల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకన్నా మనం మంచి పొజిషన్‌లో ఉన్నామనే విషయాన్ని మనం గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. 1993-94 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.15,502లు ఉంటే 2004వ సంవత్సరం నాటికి కూడా రూ.23,448కి పెరిగింది. అంటే పది సంవత్సరాలలో రూ.7,906లు మాత్రమే పెరిగింది.

2014 నాటికి రూ.89,000లకు పెరిగింది. అంటే పది సంవత్సరాలలో రూ.65,766లు పెరిగింది. అంటే 9 బీ సంవత్సరాల తెలుగుదేశం పాలనలో మన రాష్ట్ర తలసరి ఆదాయం రూ.7,906లు పెరిగితే, పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రూ.65,766లకు పెరిగింది.

ఈ తేడాను గమనించవలసిన అవసరమున్నదని నేను మనవి చేస్తున్నాను. రాష్ట్ర విభజన తరువాత గణాంకాల ప్రకారం జాతీయ తలసరి ఆదాయం రూ.74,000లు ఉంటే తెలంగాణా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.93,000లుగా ఉన్నది. అంటే రూ.19,000 ఎక్కువగా ఉన్నది. మరి మన రాష్ట్రం వెనకబడిందని ఎలా అంటారు? ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేస్తే .....

శ్రీ కె. తారకరామారావు : ఆర్థికమంత్రిగారు బడ్జెట్ ప్రసంగంలో చెప్పిన విషయం ఏమిటంటే – తెలంగాణాలోని హైదరాబాదు జిల్లాను మినహాయిస్తే మిగతా 9 జిల్లాలను కేంద్ర ప్రభుత్వం BRGF జిల్లాలుగా గుర్తించింది. అంటే Backward Region Grant Fundను ఇచ్చే జిల్లాలుగా వెనుకబడిన జిల్లాలుగా గుర్తించింది. గౌరవ సభ్యులు extremist affected జిల్లాలగురించి చెబుతున్నారు. IAP ( Integrated Action Plan) క్రింద గుర్తించిన జిల్లాలు వేరు. ఆఖఋఊ క్రింద గుర్తించిన జిల్లాలు వేరు. వెనుకబాటుకు ప్రాతిపదికగా కేంద్రప్రభుత్వం తీసుకుంటున్నది బ్యాక్‌వర్డ్ జిల్లాలుగా గుర్తించినవాటి గురించి ఆర్థికమంత్రిగారు చెప్పారు తప్ప ఎవరినీ కించపరచాలనో, ఇతర ప్రభుత్వాలను కించపరచాలనో కాదు. ఇంకా బాగా చేసుకోవాలనే మంచి స్ఫూర్తితో తీసుకోవలసిన మాటను దయచేసి వక్రభాష్యం చెప్పవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, వారు చెప్పినదానికి నేను చెప్పినదానికి తేడా లేదు. నేను చెప్పినదేమంటే ఇవి వెనుకబడిన జిల్లాలు కావు, ప్రత్యేక పరిస్థితులలో కేంద్రప్రభుత్వం గుర్తించింది. నేను చెప్పవచ్చో చెప్పకూడదో నాకు తెలియదు కానీ, తెలంగాణా పట్ల ఉన్న ఒక చక్కని భావనతో ఈ ప్రాంతం వెనకబడి ఉన్నదని తద్వారా మనకు ఆఖఋఊ ద్వారా అడిషనల్ ఫండ్స్ రావడమనేది ఈరోజు ఉన్న జ్ఞుజ్ఞుజిత్థ్రుఝౌఇఛిట్చ గురించి నేను చెబుతున్నాను. అంతేగానీ, ఆర్థిక మంత్రిగారిని, గాని ఈ బడ్జెట్‌లో పాలుపంచుకున్నవారిని గానీ కించపరచే ఉద్దేశ్యం ఏ మాత్రం లేదు. నేను చెప్పేదేమంటే, we are definitely a developed State. 9 జిల్లాలు కూడా బాగున్నాయి. అదే మాట రామారావుగారు కూడా చెబుతున్నారు. Indicator is normally per capita income. మన జిల్లాలో ఉన్న పర్‌కాపిటా ఇన్‌కం వేరే ఇతర రాష్ట్రాల కంటే కూడా మెరుగైన స్థితిలో ఉంది.

సాధారణంగా అర్బన్ ప్రాంతానికి, రూరల్ ప్రాంతానికి ఖచ్చితంగా తేడా ఉంటుంది. ఏ రాష్ట్రంలోనైనా అంతే ఉంటుంది. ఇప్పటికీ కూడా భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న వంద జిల్లాలలో మన రాష్ట్రంలోని పది జిల్లాలు కూడా ఉన్నాయి. ఈ ఘనత ఎవరిది? 2004-2005వ సంవత్సరంలో 29.6 శాతం పేదరికం ఉంటే 2011-12 సంవత్సరాల నాటికి 9.2కి తగ్గిపోయింది. ఇది నేను చెబుతున్న లెక్క కాదు. 2012-13 గణాంకాలపైన ఆర్‌బిఐ పబ్లిష్ చేసిన హ్యాండ్‌బుక్‌లో ఉన్నది. అధ్యక్షా, ఇది నేను తమకు పంపిస్తాను.

ఒక దశాబ్దం కన్నా తక్కువ సమయంలో పేదరికాన్ని ఇంతగా తగ్గించగలిగిన మరో రాష్ట్రం లేదు. Rangarajan Commission on poverty, Tendulkar Committee Report on poverty కూడా ఇలాగే వెల్లడించాయి. RBI Report కూడా ఇదే విధంగా వెల్లడించింది. 20 సూత్రాల కార్యక్రమం అమలులో దేశంలో 23వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం 2012-13వ సంవత్సరంలో మొదటి స్థానానికి చేరుకుందంటే చాలా గర్వించాల్సిన విషయం. 2004-14 సంవత్సరాల మధ్య కాలంలో ఎలాంటి పన్నులు పెంచకుండా మన రాష్ట్రం అమితమైన ఎకనామిక్ గ్రోత్‌ను, జిఎస్‌డిపిని సాధించింది. ఇలా పెంచుకున్న ఆర్థిక ప్రగతిలో వచ్చిన ఆదాయాన్ని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల మీద ఖర్చుపెట్టడం ఆరోగ్యశ్రీ, మార్కెట్‌లో కిలో బియ్యం రూ.25లు ఉన్నప్పుడు ప్రభుత్వం రూపాయికి కిలో బియ్యం ఇవ్వడం, పెన్షన్లు, బలహీన వర్గాలకు పక్కా ఇళ్ల నిర్మాణం, విద్యార్థులకు ఫీజు రీయంబర్సుమెంటు మొదలైన ఎన్నో కార్యక్రమాలను చేశాము. రాష్ట్ర జనాభాలో దాదాపు 80 శాతం జనాభాకు లబ్ధి చేకూరేలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను 2004 నుండి 2014 మధ్య కాలంలో చేసి చూపించాము. అందువల్లనే దేశంలో మిగతా అన్ని రాష్ట్రాలకన్నా మన రాష్ట్రంలో పేదరికం గణనీయంగా తగ్గింది. 2005-10 సంవత్సరం నాటికి రాష్ట్ర ఆర్థిక స్థితి వృద్ధిరేటు సగటున 10.5శాతం నమోదు కాగా, 2012-13 నాటికి అది 4.5 శాతానికి పడిపోయిందని పారిశ్రామిక రంగంలో కనిపించిన ప్రతికూల వృద్ధి రేటు దీనికి కారణమని ఆర్థిక మంత్రి అన్నారు. కానీ, గత రెండేళ్ళలో దేశంలోని ఉత్పత్తి రంగం దెబ్బతిన్న కారణంగా దేశంలోని జిడిపి గ్రోత్ కేవలం నాలుగు శాతానికి మాత్రమే ఉంది. కానీ, అధ్యక్షా, 2004-05; 2012-13 సంవత్సరముల మధ్య తొమ్మిది సంవత్సరాల కాలంలో గుజరాత్ రాష్ట్రం 9.76 యావరేజ్ శాతం కాగా, జిఎస్‌డిపి గ్రోత్ రేట్ సాధిస్తే, మన రాష్ట్రం అదే కాలంలో 10 శాతాన్ని సాధించింది. ఆర్థిక మంత్రిగారు ఈ విషయాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలి.

12.40 ప. Fiscal Management - రాష్ట్ర జనాభాలో 80శాతం మందికి ప్రత్యక్షంగా మేలు కలిగేలా పన్నులను పెంచకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసినా 2006-2014 సంవత్సరాల వరకు ఎలాంటి రెవెన్యూ లోటు రానీయకుండా సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నడిపాం. 1994 నుంచి 2000 వరకు టిడిపి హయాంలో చాలా సమస్యలున్నా పన్నుల మీద పన్నులు వేసి రూ. 21,994/ల రెవెన్యూ లోటు చూపించారు. అదే 2004-2014 సంవత్సరాల మధ్యలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి పన్నులు విధించకుండానే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి కూడా రూ. 10వేల కోట్ల రెవెన్యూ మిగులును సాధించామని తెలియజేస్తున్నాను. ప్రభుత్వాన్ని నడిపే వారికి చిత్తశుద్ధి ఉంటే లేదా లేకుండా ఉంటే ఎంత తేడా ఉంటుందో మీరే గమనించండి. టిడిపి ప్రభుత్వ హయాంలో financial mismanagement ఎంతో ఘోరంగా జరిగింది. 31.3.1994 నాటికి ఆస్తులు – అప్పుల నిష్పత్తి 1001:100 ఉంటే 31.3.2004 నాటికి టిడిపి పాలకులు 50:100కి దిగజార్చారు. These are all facts and figures. ఆ పేపర్స్ కూడా మీకు అందజేస్తాను. సరైన ఫిస్కల్ మేనేజ్‌మెంటు వల్ల 2004-2014 మధ్య కాంగ్రెస్ హయాంలో ఆస్తులు-అప్పుల నిష్పత్తిని 110:100 స్థాయికి మెరుగుపరచాం. ఏ రకంగా చూసినా తెలంగాణ రాష్ట్రం మంచి ఆర్థిక పరిపుష్టితో ఆవిర్భవి

తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఛత్తీస్‌ఘడ్ నుంచి విద్యుత్ తెచ్చుకునేందుకు వీలుగా సాధ్యమైనంత త్వరలో తగు చర్యలు తీసుకోవాలి. ట్రాన్స్‌మిషన్ లైన్స్ ఏర్పాటు చేయడానికి టైము పట్టేటట్లయితే, if there is a possibility, మనం ఛత్తీస్‌ఘడ్ నుంచి పవర్‌ని యన్‌టిపిసి కి ఇచ్చి, ఇక్కడ యన్‌టిపిసి వాళ్లు మనకు సబ్‌స్టిట్యూట్ చేసే అవకాశం ఉంటే చాలా వరకు సమస్య పరిష్కారమవుతుంది. వాటర్ గ్రిడ్ పనుల కోసం ప్రతిపాదించిన రూ.2వేల కోట్లతో ఏమి చేయగలరు, ఎలా చేయగలరో స్పష్టత లేదు. ఆ ఆలోచనను అభినందిస్తున్నాం. కానీ దీనికి సత్వరంగా చర్యలు తీసుకోవాలి. ఇది ఒక రోజులో, ఒక సంవత్సరంలో అయ్యేది కాదు. వీలైనంత త్వరగా చర్యలు తీసుకుని ఆ దిశలో మూవ్ కావలసిన అవసరం ఉంది. ఎందుకంటే మొత్తం పథకానికి రూ.25వేల కోట్లు అవుతుందన్నారు. అది పూర్తి కావడానికి ఎంత కాలం పడుతుంది? రూ.2వేల కోట్లు మాత్రమే ఇప్పుడు ఖర్చు పెడితే ఇంకా రూ.23వేల కోట్లు ఎలా ఖర్చు పెడతారు? డబ్బు కంటే ముఖ్యంగా మీకు రోడ్ మ్యాప్ చాలా అవసరం, చిత్తశుద్ధి చాలా అవసరం. ఎందుకంటే ఇది యావత్ రాష్ట్రానికి అవసరం ఉన్న ప్రాజెక్టు కనుక ఆ ప్రాజెక్టుని తీసుకోవాలనే మీ ఆలోచనని అభినందిస్తూ, మంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి ఖచ్చితంగా సరైన రీతిలో దీనిపై స్పందించాలని కోరుతున్నాను.

విద్యుత్ సమస్య ఉన్న మాట నిజమే. అయితే మనకున్న సమస్య – పవర్ కెపాసిటీస్ అందుబాటులో లేక కాదు. మన తెలంగాణ రాష్ట్రానికి చాలినంత ఉత్పత్తి సామర్థ్యం ఉంది. సరిపడ బొగ్గు, గ్యాస్ అందుబాటులో లేకపోవడం అసలు సమస్య. ఉత్పత్తి సామర్థ్యం ఉండి కూడా విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే కాదు, ఇంకా చాలా ఉన్నాయి. ఒకవేళ గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టులకు సరిపడ గ్యాస్ లభిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ – రెండు రాష్ట్రాలకు విద్యుత్ సమస్య అన్నది లేకుండా పోతుంది. వీటన్నంటిని దృష్టిలో పెట్టుకుని శ్రీమతి సోనియా గాంధీ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలోనే ఉమ్మడి రాష్ట్ర ఉత్పత్తిలో 56శాతం తెలంగాణాకి దక్కేలా తగు చర్యలు తీసుకున్నారు. ఊరకే గత ప్రభుత్వం మీద విమర్శలు చేయడం కాకుండా 1600 మెగావాట్ల కృష్ణపట్నం విద్యుత్ ప్రాజెక్టు సత్వరమే పూర్తి అయ్యేలా శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. భూపాల్‌పల్లి, సింగరేణి విద్యుత్ ప్రాజెక్టులు వెంటనే పూర్తయ్యేలా సమర్థవంతంగా చర్యలు

రైతు రుణాల మాఫీకి మొదటి విడతగా రూ.2250కోట్లు మాత్రమే కేటాయించారు. అసలు మొత్తం రైతు రుణాలు ఎన్ని ఉన్నాయి? వచ్చే మూడేళ్లలో మిగతా విడతలు చెల్లిస్తారా? అంటే మీరు మాఫీ చేసే పంట రుణాలు రూ.17వేల కోట్లని అర్థం అవుతోంది. 2008లో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా రైతుల రుణాలు మాఫీ చేసింది. అప్పుడు లిమిట్ లేదు. టోటల్ ఎమౌంట్ రూ. 90వేల కోట్లు మాఫీ చేశారు. అప్పుడు వాళ్లు బ్యాంకర్స్‌తో చర్చించి ఒక నిర్ణయానికి వచ్చి లోన్స్ ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు. Government of India has taken care of it. మీరు లక్ష రూపాయల వరకు మాఫీ చేస్తామన్నారు కాబట్టి మీరు బ్యాంకర్స్‌తో మాట్లాడి, అంత వరకు రైతులను ఇబ్బంది పెట్టకుండా, ఆ లక్ష రూపాయల వరకు ప్రభుత్వం తరఫున వచ్చినట్లుగా మీరు బ్యాంకర్స్‌తో ఒక అగ్రిమెంటుకు వస్తే తక్షణమే చెల్లించిన వారవుతారు. మీకు మంచి పేరు వస్తుందని మనవి చేస్తున్నాను. ఎవరైతే రుణాలు కట్టేశారో, ఎవరికైతే రుణ మాఫీ వర్తించలేదో, అటువంటి వారికి ప్రతి కుటుంబానికి, ప్రతి

ఎకౌంటుకి రూ.5వేలు ప్రోత్సాహకరంగా ఆరోజు మేము 2008లో కాంగ్రెస్ హయాంలో ఇవ్వడం జరిగింది.

హౌసింగ్ విషయానికి వస్తే – టూ బెడ్ రూమ్ హౌస్ అన్నారు. హౌసింగులో ఎలోకేషన్ చాలా తక్కువగా ఉంది. ప్రత్యేకంగా కె.సి.ఆర్. గారు కన్న కల ఈ టూ బెడ్ రూమ్ హౌస్ అని, ఆయన స్వయానా ఇది తన బ్రెయిన్ ఛైల్డ్ అని చెప్పారు కాబట్టి దీనికి ఎక్కువ కేటాయింపులు చేసి, సత్వరమే ప్రారంభించి, ఒక సముచితమైన సంఖ్యలో ఇళ్లు నిర్మించడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

కమతాల ఏకీకరణ అన్నారు. ఏ రైతులకు చేస్తారు, ఎలా చేస్తారు? దీనికి ఎలాంటి కేటాయింపులు చేయలేదు. మరేవిధంగా చేస్తారు? కోళ్ల పరిశ్రమకి వ్యవసాయ హోదా ఇస్తామని ప్రకటించారు. అలాంటప్పుడు వ్యవసాయానికి ఇచ్చినట్లుగా దీనికి ఎందుకు ఉచిత విద్యుత్‌ని ప్రకటించలేదు? విద్యుత్ విషయంలో సబ్సిడీలు అందించాలని నిర్ణయించామన్నారు. ఆ సబ్సిడీ ఎంత? కోళ్ల పరిశ్రమకి ఉచిత విద్యుత్‌ని ఇవ్వనపుడు దానికి వ్యవసాయ హోదా ఇచ్చి ఏమి ప్రయోజనం? దేశీయ కోళ్ల పెంపకం – ఇది తెలంగాణ కల్చర్, దీన్ని కె.సి.ఆర్. గారు బాగా డిసైడ్ చేశారు. దీన్ని రాష్ట్రంలో ప్రోత్సహిస్తామని సియం గారు ఇంతకు ముందే చెప్పారు. కానీ బడ్జెటులో ఆ ప్రస్తావనే లేదు.

అధ్యక్షా, నేను దురుద్దేశ్యంతో చెప్పడం కాదు, వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చెబుతున్నాను. బడ్జెట్ విషయానికి వస్తే – ఇది నిజంగా బడ్జెటా? అనే ఆశ్చర్యం కలుగుతోంది. అందులో తెలంగాణ రాష్ట్ర తొలి బడ్జెటంటే అసలే నమ్మబుద్ధి కావడం లేదు. అన్నీ తప్పుడు లెక్కలే, అన్నీ కాకి లెక్కలే. తప్పుదారి పట్టించే విధంగా ఉన్నాయి. గణాంకాల గారడీతో అభివృద్ధి సాధ్యం కాదు. పది నెలల కాలంలో రూ.21720కోట్లు గ్రాంట్–ఇన్–ఎయిడ్ క్రింద వస్తాయని మీరు ఊహించుకోవడం, దేని ఆధారంగా అంచనా వేశారో నాకైతే అర్థం కావడం లేదు. సమైక్య రాష్ట్రంలో 2012–13లో యాక్చువల్ గ్రాంట్స్ రూ.7853కోట్లు వచ్చాయి. 2013–14లో రూ. 8991కోట్లు వచ్చాయి. పది జిల్లాల తెలంగాణ రాష్ట్రానికి రూ.21720కోట్లు, అందులో పది నెలల కాలానికే ఎలా వస్తాయో, దేని ఆధారంగా లెక్క కట్టారో మీరే చెప్పాలి. పోనీ ఈ ఐదు నెలల కాలంలో యాక్చువల్ గ్రాంట్స్ ఎన్ని వచ్చాయి? దాన్ని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అత్యాశతో రాసుకోవడానికి ఇది కరపత్రం కాదు, ఇది బడ్జెట్. దీనికి వాస్తవికత ఉండవలసిన అవసరం ఉంది. ఎంత లేదన్నా కనీసం రూ.15వేలకోట్లు లెక్కకి మించి రాసుకున్నట్లు అర్థమవుతోంది.

ట్యాక్స్ అండ్ నాన్‌ట్యాక్స్ రెవెన్యూల విషయానికి వస్తే – పది నెలల కాలానికి రూ.48602కోట్ల రాబడిని చూపించారు. ఇది కూడా గారడే. 31–10–2014కల్లా నాకు తెలిసి మొత్తం ఐదు నెలల్లో ట్యాక్స్ అండ్ నాన్‌ట్యాక్స్ రెవెన్యూ రూ.15వేల కోట్లకి మించి లేదనే మాటని మనవి చేస్తున్నాను. ఎంత బాగా కృషిచేసినా అనుకున్న ఐదు నెలల్లో రూ.25వేల కోట్ల వరకు రాబడి వస్తుందేమో గానీ అంత కంటె ఎక్కువ వచ్చే అవకాశం కనబడడం లేదు. ఆశావహ దృక్పథంతో ఆలోచించినా ట్యాక్స్ అండ్ నాన్‌ట్యాక్స్ రెవెన్యూస్ రూ.40వేల కోట్లు ఖచ్చితంగా మించదు. అంటే మీరు బడ్జెటులో చూపించిన దాని కన్నా రూ.8వేల కోట్ల తేడా ఉంది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే – రూ.17399కోట్ల ఫిస్కల్ డెఫిసిట్ చూపించడం, పది నెలల కాలానికి ఇంత మొత్తం అప్పులు తీసుకోవడం ఎలా సాధ్యం? మీ లెక్కల ప్రకారమే ఇది జియస్‌డిపిలో 4.79శాతం. You cannot draw more than 3% unless there are special reasons, Government of India, Reserve Bank of India permission ఇస్తే తప్ప డ్రా చేయడానికి వీలు లేదు. 4.79 శాతం ఎలా లెక్క వేశారో తెలియదు. ఎందుకంటే యఫ్‌ఆర్‌బియం యాక్ట్ ప్రకారం 3 % కి మించి అప్పులు చేయడానికి వీలులేదు. విపత్కరమైన పరిస్థితులుంటే then you can make a request to the Government of India, వాళ్లు ఒప్పుకుంటే తీసుకోవచ్చు. మరి రాష్ట్రంలో అంత దుర్భరమైన పరిస్థితులున్నాయా? లేకపోతే కేంద్రం నుంచి అలాంటి అనుమతులు సాధించారా? అలాంటి ఉత్తర్వులు ఏవైనా మీదగ్గర ఉన్నాయా? నాకు తెలిసి రూ.10987కోట్లకి మించి మీరు అప్పు చేయలేరు. ఈ రకంగా కూడా మీరు రూ.7వేల కోట్లు అధికంగా చూపించారు. వీటన్నింటినీ గమనిస్తే – రూ.30వేల కోట్ల రుణాలను లేనివి ఉన్నట్లుగా, రానివి వచ్చినట్లుగా చూపించారు. జనరల్ గ్రాంట్–ఇన్–ఎయిడ్‌లో రూ.15 వేల కోట్లు, ట్యాక్స్ అండ్ నాన్‌ట్యాక్స్ రెవెన్యూస్‌లో రూ.8వేల కోట్లు, బారోయింగ్‌లో రూ.7వేల కోట్లు – ఇది అంకెల గారడీ కాదా? నిజాలు తెలిసీ అబద్ధాలు చెప్పడం కాదా? వాటన్నింటి ఫలితం ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మీద పడుతుంది. దాని వల్ల రాష్ట్రం ముందుకు పోతుందా, వెనక్కి పోతుందా మీరు ఆలోచించాలి. సమైక్య రాష్ట్రంలో 12నెలల కాలానికి, 2013–14లో రూ.42185కోట్ల ప్రణాళికవ్యయం చేస్తే, పది జిల్లాల తెలంగాణాలో పది నెలల కాలంలో రూ.42 వేలకోట్ల

ప్రణాళికవ్యయాన్ని అంచనా వేయడం సమ్మశక్యంగా ఉందా? ఎవరైనా నమ్ముతారా? అసలు మీరు ఏమి చేస్తున్నారో తెలియకుండా చేస్తున్నారా లేక అంకెల గారడీలో సిద్ధహస్తులైన వారేమైనా సలహాలు ఇచ్చారా? ఎందుకంటే, ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ మినిస్టర్ రూ.28830కోట్ల గ్రాంట్ ఇన్ ఎయిడ్ చూపించారు. మీరు కూడా అదే బాటలో నడిస్తే తెలంగాణ ప్రజలు ఇబ్బంది పడతారనే మాటని మనవి చేస్తున్నాను. ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ - రెండు రాష్ట్రాల బడ్జెట్లలో చూపించిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ రెండూ కలిపితే రూ.50వేల కోట్లు దాటుతుంది. నిజానికి 2012-13లో ఉమ్మడి రాష్ట్రంలో మొత్తం వచ్చిన గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూ.7853కోట్లు కాగా, 2013-14లో రూ.8991కోట్లు మాత్రమే. మరి వీటిని కాకి లెక్కలనకపోతే ఇంకేమనాలి అధ్యక్షా! తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో, ఇద్దరు చంద్రుల నేతృత్వంలో రెండు రాష్ట్రాల బడ్జెట్లతో కలిపి రూ.172168కోట్ల రెవెన్యూ రాబడులను చూపించారు. సమైక్య రాష్ట్రంగా ఉన్నపుడు 2013-14లో ఇదే రెవెన్యూ రాబడులు రూ.110కోట్లు, అంటే ఇద్దరూ కలిసి రూ.62వేల కోట్లు ఎక్కువగా చూపించారు. ఒకే ఒక్క సంవత్సరంలో ప్రపంచంలో ఎక్కడైనా రెవెన్యూ రాబడి 60శాతం పైగా ఉంటుందా? అని మిమ్మలను అడుగుతున్నాను.అందుకే ఇది అసలు బడ్జెటే కాదని అంటున్నాం. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగా, రానిది వచ్చినట్లుగా కనికట్టు, గారడీ, మాయలు చేయడం కరెక్టు కాదు.

లక్షలాది మంది నిరుద్యోగ యువకులు, విద్యార్థులు ఎంతో ఆశగా ఎదురు చూసిన బడ్జెటు ఈ రకంగా నిరాశాజనకంగా ఉండడం నిజంగా దురదృష్టం . నిజాయితీ లేని ఈ బడ్జెటుపై చర్చించడం కూడా అనవసరం. ఏ ఆర్థికమంత్రైనా అంకెల గారడీ చేయడం సహజమే. మన ఆర్థిక మంత్రి ఎన్నికల గారడీతోబాటు ఆశల గారడీ కూడా చేశారు. అందరినీ బురిడీ కొట్టించే సాహసం చేశారు. ఇది కరెక్టు కాదు. టెక్నికల్గా బడ్జెటులో ఉండవలసినవన్నీ ఉన్నాయి. కానీ ప్రాక్టికల్గా చూస్తే మాత్రం ఏమీ లేవు. చిత్తశుద్ధి లేదు, పారదర్శకత లేదు, లాజిక్ లేదు, రీజనింగ్ లేదు. లక్ష్యాలకు కేటాయింపులకు మధ్య సమతుల్యం లేదు. చాలా వాటికి అసలు కేటాయింపులే లేవు. వందల మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా, నాలుగు కోట్ల ప్రజలు సమిష్టిగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి బడ్జెటులో ఉద్యమ స్ఫూర్తి లేదు. ఆర్థిక వేగం లేదు. నిజాయితీ లేదు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చలేనపుడు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచలేపుడు ప్రభుత్వాలకు ఏమి అర్థం ఉంటుంది? ప్రజలు మీకు అందించిన బంగారు తెలంగాణాని మీరు రత్నాల తెలంగాణ చేస్తారని ఆశపడుతుంటే మీరేమో తెలంగాణ తల్లి కన్నీరు పెట్టే విధంగా చేస్తున్నారనే విషయాన్ని చాలా బాధతో తెలియజేస్తున్నాను. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ రాష్ట్ర తొలి బడ్జెటు ఇంత పేలవంగా, తప్పుల తడకగా, నిరాశాజనకంగా ఉండడం నిజంగా చాలా బాధాకరం . నిజాయితీ లేని ప్రభుత్వాల జాబితాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేరే పరిస్థితి రాకుండా ఉండడానికి తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తూ, ఎవరు బాధ్యులో తెలుసుకుని, ఆత్మపరిశీలన చేసుకుని, దీన్ని సరిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉందనే మాటని మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: థ్యాంక్యూ సార్. ఇప్పుడు పాతూరి సుధాకర్ రెడ్డి గారు బడ్జెట్పై జరుగుతున్న చర్చలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, నాపేరు పాతూరి సుధాకర్ రెడ్డి. మెదక్, నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి శాసన పరిషత్ సభ్యునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. చాలా గర్వంగా అనిపిస్తోంది. ఎన్నో పోరాటాలు నిర్వహించి, 1969లో ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా, ఆరోజు పోరాటాన్ని చూసి, హైదరాబాదులో మారుమూల ప్రాంతమంతా కూడా తిరిగి, ఆరోజు చెన్నారెడ్డి గారి నాయకత్వాన తెలంగాణ కావాలనే కాంక్షతో పోరాటాలు నిర్వహించి, చివరికి శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారి నేతృత్వంలో తెలంగాణా సాధించినందుకు ఎంతో గర్వపడుతున్నాను.

అధ్యక్షా, మరొక విషయం ఏమంటే - ఆరోజు నిజాం ప్రభువు ఇదే హాల్లో , వారి ఆధిపత్యంలో సభ జరుగుతుంటే, ఆరోజు కొలువు తీరిన సభ్యులు 30మంది ఉన్నారట . ఈరోజు సభ కొలువు తీరుతుంటే మీ నేతృత్వంలో, మీ అధ్యక్షతన మేము 36మంది సభ్యులం మీకు అండగా ఉంటామనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

పోరాటాలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులను సంయుక్తపరిచి, ఆనాడు సకల జనుల సమ్మెకి నాయకత్వం వహించి, తెలంగాణ వచ్చేంత వరకు తెగించి పోరాటం చేసి, మీరు మాకు ఈరోజు సభలో అధ్యక్షత వహిస్తున్నందుకు మాటలు రావడం లేదు. ఉద్వేగంలో ఏమి మాట్లాడాలో తెలియడం లేదు అధ్యక్షా! మామూలు ఉద్యోగంలో చేరిన మీరు ఈరోజు ఈ శాసన పరిషత్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించడం మాకెంతో గర్వంగా ఉందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

మొదటి నుంచి మేమందరము ఊహించినట్లుగా ఈ సభలో ప్రత్యేకంగా నేను ఒక సాధారణ ఉపాధ్యాయునిగా ఇంత ఘనమైన, గౌర ప్రతిష్టలు కలిగిన సభలో మాట్లాడే అవకాశం కలుగుతుందని భావించలేదు. ప్రత్యేకంగా ఒక మామూలు వ్యక్తి, కరీంనగర్ జిల్లా, జమ్మికుంట ప్రాంతంలో జన్మించిన సాధారణమైన వ్యక్తి, మోటకొట్టి నీళ్లు తెచ్చిన వ్యక్తి, యాతం తోడి నీళ్లు తీసుకొచ్చిన వ్యక్తి మా ఈటల రాజేంద్రన్న. ప్రప్రథమంగా ఒక మహత్తరమైన బడ్జెటును ప్రవేశపెట్టారు. ఇది ప్రజల బడ్జెటే శీనన్నా! ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించిన బడ్జెటు ఇది. సాధారణ జనం ఏదైతే కోరుతున్నారో దానికి అనుగుణంగా బడ్జెటు కావాలనే ఆకాంక్షతో రూపొందించబడిన బడ్జెటు ఇది. ఈ సభలో ఎవరు ప్రసంగించారో మీకు తెలుసు. ఘన్‌పూర్‌లో పుట్టిన దళిత కుటుంబానికి చెందిన బిడ్డ మా రాజన్న. ఆ రాజన్న ఈరోజు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, బడ్జెటు ప్రసంగం చేస్తున్నపుడు వారి భాషలో, యాసలో మాట్లాడుతుంటే మాకు ఉద్వేగం కలిగింది. అబ్బ, రాజన్నంటే రాజన్నే అని అనిపించింది. ప్రసంగం అంతా కూడా ఈ బడ్జెటులో పొందుపరిచినందుకు ఎంతో సంతోషించామనే విషయాన్ని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

గతంలో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ఉండేది. అందులో మన తెలంగాణ మార్క్ కనబడలేదు. ఆ తెలంగాణ మార్క్ కనబడేటట్లుగా, ఆవిధంగా కేటాయింపులు ఉండేలా ఈ బడ్జెట్ రూపకల్పన చేశారు. మా శీనన్న జాప్యం అవుతోంది, జాప్యం అవుతోందన్నారు. తెలంగాణ బడ్జెట్ ఎలా వుండాలనే విషయం మీద గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఎంతో మంది నిపుణులతో ఆలోచన చేసి, ఏవిధంగా ప్రజల బడ్జెట్ ఉండాలో ఆలోచన చేసి రూపకల్పన చేయబడిన బడ్జెటు ఇది. మనకి ఏవేవి ప్రాధాన్యతలున్నాయో వాటిల్లో ఒక్క అంశం కూడా పొల్లు పోకుండా అన్నింటినీ పొందుపరిచారు. కేటాయింపులు సరిగా జరగలేదనే మాట చెప్పారు. మనకున్న వనరులను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా రూపకల్పన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. నిజానికి మనమందరమూ కలలు కంటూ వచ్చాం . ఎందుకంటే అత్యంత సంపన్న కుటుంబానికి చెందిన నిజాం కాలం నాటి పరిపాలన ఇప్పటికీ కూడా గుర్తుకు వస్తోంది. బడ్జెటులో ఈరోజు వ్యవసాయ రంగానికి సుమారు రూ.5వేల కోట్ల పైచిలుకు కేటాయించడం జరిగింది. వ్యవసాయ రంగానికి చెందిన రైతు బిడ్డ మా పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు. వారి ప్రాధాన్యతలను వివరించి వాటిని బడ్జెటులో రూపొందించడం జరిగింది. ఏ రకంగా చేస్తే వ్యవసాయం జర లాభసాటిగా ఉంటుందో రైతులను చైతన్యపరిచేలా, ఆ నమూనాలో ఉండే విధంగా ఇందులో పొందుపరచడం జరిగింది.

1.00 ప. శ్రీ పాతూరి సుధాకర రెడ్డి: దానిలో ఒక విషయాన్ని మనం గమనిస్తే, వ్యవసాయ రంగంలో మొట్టమొదటి నుంచి తెలంగాణ ప్రాంతం అంతా కూడా మెట్ట ప్రాంతం. ఇవన్నీ కూడా సారవంతమైన భూములు. ఆరోజుల్లో శివరామపల్లి నుండి మొదలుకొని కొత్తూరు వరకు అన్నీ కూడా ద్రాక్ష తోటలు ఉండేవి. కానీ, ఇప్పుడు అవన్నీ కూడా కొట్టివేసి ఒక్క పంట కూడా పండనటువంటి పరిస్థితులున్నాయి. అందుగురించి గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఆర్థిక మంత్రి గారు బాగా ఆలోచన చేసి, పట్టణ పరిసర ప్రాంతాల్లోని వెయ్యి ఎకరాల్లో మనందరం ఊహించనటువంటి రీతిగా విదేశాల్లోకి కూరగాయలు పంపించినట్లయితే ఎక్కువ గిట్టుబాటు ఉంటుందనే విషయాన్ని గమనించి గ్రీన్ ఫామ్ హౌజ్ పథకాన్ని ప్రవేశ పెట్టినటువంటిది మా ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా ఈ సంవత్సరం కరువు-కాటకాలతో సాగునీరు తక్కువగా ఉన్నందున ఉన్న నీరు ఎలా సద్వినియోగం చేయాలనే సంకల్పంతో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అగ్రికల్చర్ చేసుకునే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఎంతో సారవంతమైన భూములన్నింటిలో హార్టికల్చర్‌ను అభివృద్ధి పరిచే రీతిగా దానికి రావలసినటువంటి సబ్సిడీలను బడ్జెట్‌లో పొందుపరచినట్లుగా తెలియజేయడం జరిగింది. గతంలో మాదిరిగా పాత పద్ధతులు ఉన్నట్లయితే వ్యవసాయానికి అందరూ దూరం అవుతారనే ఆలోచనతో అలా కాకుండా దాన్ని మెకానిజంగా మార్చాలనే సంకల్పంతో అటువంటి అగ్రికల్చర్ పనిముట్లు కొనుగోలు చేయడానికి సబ్సిడీ ఇచ్చేటువంటి సౌకర్యం మా బడ్జెట్‌లో ఉన్నటువంటి విషయాన్ని తెలియజేస్తున్నాను.

విద్యుత్ విషయానికి వస్తే, ఎన్నికల సందర్భంలో కూడా తెలంగాణ వచ్చాక విద్యుత్ కష్టాలుంటాయని మొదటి నుండి దాదాపుగా 85 సమావేశాల్లో రైతులకు ధైర్యంగా మా ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. దానికి అనుగుణంగా ప్రజలు కూడా గమనించారు. మనం ఎన్ని మాటలు చెప్పినా ఈరోజు ప్రజల్లో మాత్రం వారి ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా విద్యుత్ కష్టం ఉంటుందని వారు తెలుసుకున్నటువంటి విషయాన్ని నేను తెలియజేస్తున్నాను. మన దగ్గర జెన్కో ప్రాజెక్టు ఏదైతో ఉన్నదో దానికి కావాల్సినటువంటి సబ్సిడీని బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. ఈరోజు మనకు కేవలం జల మరియు థర్మల్ విద్యుత్ మాత్రమే లభించే అవకాశం ఉన్నది. ఈ సంవత్సరం జల విద్యుత్‌ను ఉచితంగా పొందేందుకు అవకాశం లేదు.

బొగ్గుతో థర్మల్ విద్యుత్ తయారవుతుంది. కానీ, మనకున్నటువంటి బొగ్గునంతా కూడా సీమాంధ్రకు తరలించినటువంటి విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాబట్టి, ఈరోజు బొగ్గు లేనటువంటి పరిస్థితులున్నాయి. థర్మల్ ప్రాజెక్టుతో విద్యుత్తు ఉత్పత్తిని పెంచుకొందామంటే, బొగ్గు కొరత ఏర్పడే పరిస్థితి ఉంది. కాబట్టి ఆ విధమైనటువంటి విద్యుత్ కష్టాలున్నాయనే మాట ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో ఇదే సభలో ప్రప్రథమంగా మా రైతులకు భీమా సౌకర్యం లేదు, నాలుగు సంవత్సరాల నుండి మా పంటలు ఎండిపోతున్నాయి, మా పంటలకు సరైన గిట్టుబాటు ధర రావడం లేదు. కాబట్టి మా వ్యవసాయం అంతా కూడా కుంటుబడి పోయిందని, మాకు ఉన్నటువంటి వనరులు దెబ్బతిన్నాయని చెబుతూ, మాకు సబ్సిడీ రూపంలో ఇన్సురెన్స్ ద్వారా ఇన్‌పుట్ సబ్సిడీ రావాలంటే ఒక్క పైస ఇవ్వంపో అనే మాట ఇప్పటికీ చెవుల్లో గిర్రు, గిర్రు మంటుంది. కాబట్టి ఆ మాటలకు అనుగుణంగానే మా రాష్ట్ర ప్రభుత్వం రాగానే ప్రప్రథమంగా రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో రూ.425కోట్లను ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో ఇచ్చినటువంటి ఘనత మా ప్రభుత్వానిదే అన్న విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. రంగారెడ్డి (మైకు లేకుండా) : వాస్తవం మాట్లాడండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : (బాన్సువాడ) అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఎం. రంగారెడ్డి గారు చెప్పిన దానికి, బహుశా వారికి తెలిసి ఉండవచ్చు. గత ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి గారైన శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు 2009 నుండి 2014 వరకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. నీలం తుఫాను వస్తే రూ.890కోట్లు అక్కడ ఇచ్చుకున్నారు. వడగండ్ల వానతో పంటలు నష్టపోయినటువంటి తెలంగాణ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని వారిని అనేకసార్లు అడగడం జరిగింది. శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి గారి దగ్గరకు వెళ్లాం. వారి దగ్గరకు వెళితే అతను గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లమన్నారు. దానితో శాసనసభ సమావేశాలు జరుగుతుంటే ముఖ్యమంత్రి గారి కార్యాలయం ఎదుట కూర్చొని దర్నా చేస్తే, మా ముందు నుంచి వెళ్లిపోయారు గానీ, మమ్మల్ని పలకరించలేదు. 2009 నుండి 2014 వరకు దాదాపు 12.45లక్షల మంది రైతులకు 13లక్షల ఎకరాల్లో రూ.480కోట్లు పెండింగ్ ఉంటే ఈరోజు టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారికి చెప్పి వారు పదవీ బాధ్యతలు స్వీకరించిన తరవాత వెంటనే ఫైలు తెప్పించుకొని సంతకం చేసి ఈ రైతులందరికీ కూడా ఆయొక్క నిధులను వారియొక్క ఖాతాల్లో జమ చేయడం జరిగింది. అంతకంటె ముందు ఒక్క పైసాకు కూడా సంతకం పెట్టలేదు. అప్పుడు మేం చెప్పింది అంతా అరణ్య రోదనే అయింది గాని, ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. ఈ రూ.480కోట్లు ఇచ్చింది కూడా టిఆర్ఎస్ ప్రభుత్వమే. అదే విధంగా నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ రైతులకు సంబంధించి ఎర్ర జొన్నల విషయమై బకాయిలు పెండింగ్ ఉంటే, ఒక్క క్వింటాలుకు రూ.340/- ఇవ్వాల్సి ఉంటే, అవి ఇవ్వకపోయేసరికి గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చినటువంటి హామీ ప్రకారంగా రూ.11.50కోట్లు కూడా ఈ ప్రభుత్వమే ఈ ముఖ్యమంత్రి గారే ఇచ్చినటువంటి విషయాన్ని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి సభ్యులు ప్రసంగం చేసేప్పుడు అబద్ధాలనే పదాలను వాడకూడదు, ఆ పదాన్ని తొలగిస్తున్నాను. దాని స్థానంలో సత్య దూరం అనే పదాన్ని వాడాల్సిందిగా సభ్యులందరినీ రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ డి.శ్రీనివాస్ : సభ్యులు శ్రీ ఎం. రంగారెడ్డి గారు లేవనెత్తిన అంశానికి, గౌరవ మంత్రి వర్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు సమాధానమిచ్చారు. వారు అజిటేషన్ చేసిన మాట వాస్తవమే, ముఖ్యమంత్రి గారి కార్యాలయం ముందు ధర్నా చేసిన మాట వాస్తవమే. అది ప్రతిపక్షాల పని. ఇప్పుడు కూడా మీరు మా మాట వింటె మేము చేయం. లేకుంటె మేము చేయాల్సి వస్తుంది. అయినంత మాత్రాన ఏం సాధించాం. ప్రభుత్వంలో ఉండి అఫీషియల్‌గా వారు తెలుసుకునే విషయాలు వారు తెలుసుకుంటూనే ఉంటారు. ప్రతిపక్షాలు అజిటేషన్స్ చేస్తాయి. కానీ, చివరగా ఇరు ప్రాంతాలకు ఇచ్చింది మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వమే. వట్టి తెలంగాణాకే కాదు, ఇరు ప్రాంతాలకు కూడా ఇచ్చింది. ప్రభుత్వం అనేది it's a continuous process, కొన్ని నిర్ణయాలు నడుస్తున్న ప్రభుత్వం తీసుకున్నప్పటికీ, తరవాత వచ్చే ప్రభుత్వం implementation చేస్తుంది. ఇన్ని foundation stones వేస్తున్నారు. ఇవన్నీ మీరు సాంక్షన్ చేసినవేనా? కనుక ఇది continuous process, ఎవరు ప్రభుత్వంలో ఉంటే వారు పనులు చేస్తారు.

ఇప్పుడు గ్రామీణాభివృద్ధి శాఖ శ్రీ కె.తారక రామారావు గారిది. శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి మరియు శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్యాబినెట్‌లో నేను స్వయానా రెండు సార్లు చేశాను. డిఆర్‌డిఏ పిడిలకు ఉన్న గౌరవం మంత్రికి ఉండదు. ఎందుకంటే నేరుగా వారు చెక్స్ ఇస్తారు. ప్రతి రోజు వారితోనే అతడు ఉంటాడు. అయితే మీరు

చెక్‌లు ఇచ్చిన మాట వాస్తవం. దానికి ఎవరు ఏమి తప్పు పట్టడం లేదు. క్రెడిట్ అంతా మేమే తీసుకుంటామని అనడం లేదు. చేసింది మేము, పంచిపెట్టింది మీరు. అంతే తేడా.

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, శ్రీ డి. శ్రీనివాస్ గారికి నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. మీరన్నది కరెక్ట్ సార్. Institution is permanent, individual is not అనేది కరెక్ట్. ఖచ్చితంగా వ్యవస్థ శాశ్వతం తప్పు, వ్యక్తులు కాదు, అది వాస్తవం. శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు చెప్పిన దానికి ఉదాహరణగా నా నియోజక వర్గం నుండి ఒకటి చెబుతాను. నేను శాసన సభ్యుడిగా తొలిసారిగా ఎన్నికైంది 2009లో, 2009 నుండి 2014 వరకు నా శాసనసభ నియోజక వర్గమైన సిరిసిల్లా నియోజక వర్గంలో దాదాపు వరుసగా నాలుగు సంవత్సరాల పాటు వడగండ్ల వానలు పడ్డాయి. ప్రతి సందర్భంలో జరిగిందేమంటే మేము వెళ్లి వడగండ్ల వాన పడ్డ చోట రైతులను పరామర్శించడం ఆ లెక్కలు తీయడం. లెక్కలు తీసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడం జరిగింది. 2013వ సంవత్సరం వరకు కూడా ప్రభుత్వం నివేదికలు తెప్పించుకుంది కానీ, 2009 నుండి 2013 వరకు ఒక్క పైసా కూడా పరిహారం ఇవ్వలేదు. అవన్నీ కూడా పేరుకుపోయాయి.

ఆ సందర్భంగానే ఆనాడు నీలం, జెల్ తుఫాను వచ్చి మొత్తం రాష్ట్రవ్యాప్తంగా అటు ఆంధ్రాలో ఇటు తెలంగాణాలో ఇబ్బంది కలిగిన పరిస్థితుల్లో ఆనాడు శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉంటే, వారిని అడిగాము. అయ్యా ముఖ్యమంత్రి గారు మీరు ప్రాంతాల మధ్య వివక్ష చూపించవద్దు మీరు స్పందించాలని అడిగితే అక్కడ, ఆంధ్రాలో దాదాపు రూ.800కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారు. కానీ తెలంగాణాలోని కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ జిల్లాలో ఎక్కడా కూడా ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. దానికి నా నియోజక వర్గమే ఉదాహరణ. అయితే, మేము చెప్పేదల్లా ఒక్కటే, గడచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూ.450కోట్లు రైతులకు ఏవైతే బకాయి పడ్డదో, ఇవ్వాల్సి ఉండెనో వాటి గురించి ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వం నివేదికలు తెప్పించుకుంది తప్పు, వాటి గురించి స్పందించలేదు. ఆంధ్రాలో ఇచ్చారు తప్పు, తెలంగాణాలో ఇవ్వలేదు. ఈరోజు ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రిగారైన శ్రీ కె.చంద్రశేఖర రావు గారు ఆనాడు ఉద్యమ నాయకుడిగా డిమాండ్ చేసినా కూడా స్పందిచలేదు. అందుకే గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకటే జి.ఓ.లో గత కాలంలో బకాయిలుగా ఉన్నటువంటి రూ.480కోట్లు ఒకేసారి విడుదల చేసిన మాట వాస్తవం.

ఇంకొక విషయం అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో ఎర్రజొన్న రైతులు ఆందోళనలు చేస్తుంటే, వారి ప్రభుత్వం ఆనాడు రైతుల మీద కాల్పులు జరిపించింది. అదే రైతులకు రూ.11.92కోట్లను ఈ ప్రభుత్వం ఆ బకాయిలను చెల్లించిందని సగర్వంగా తెలియజేస్తున్నాను. వ్యక్తులు శాశ్వతం కాదు, వ్యవస్థ శాశ్వతం అన్నదానికి ఒప్పుకుంటాం. వారి ప్రభుత్వం నాలుగేళ్లుగా తొక్కి పెట్టిన బకాయిలను ఇవ్వకుండా సతాయించిన మొండి బకాయిలను ఈ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే చెల్లించి ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అని చెప్పిందని మా సభ్యుడు చెబుతున్నారు. అది గమనించాలని వారిని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, రైతులకు భరోసా ఇచ్చే ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వమనే మాట చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలు. ఎందుకంటే మేము రాగానే ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద రూ.480కోట్లు ఇచ్చాం. అదేవిధంగా ఎర్రజొన్న బకాయిలను చెల్లించడం జరిగింది. అవే కాకుండా ప్రపంచంలో ఎక్కడా లేనంత రీతిగా, గతంలో ఇచ్చినటువంటి రైతు రుణాల మాఫీ ఏదైతే ఉన్నదో వాటిని కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసింది. ఇప్పుడు మాత్రం మా హయాంలో ఎవ్వరూ చేయనంతగా ప్రప్రథమంగా ఎవ్వరూ ఇవ్వనటువంటి రీతిగా, మన భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎవ్వరూ చేయనటువంటి రీతిగా రైతులకు లక్షలోపు ఉన్నటువంటి రుణాలను రూ.4,250కోట్ల నిధులను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినటువంటి ప్రభుత్వం, మా ప్రభుత్వమని ఘంటాపథంగా చెబుతున్నాను. ఇంకా మూడు విడతలు, మూడు సంవత్సరాల్లో చెల్లిస్తామనే విషయం చెబుతున్నాం.

మా మిత్రుడు శ్రీ అరికెల నర్సారెడ్డి గారికి చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో తోటి ప్రభుత్వం ఉన్నది. ఆ ప్రభుత్వం రైతులకు ఒక్క పైసైనా ఇచ్చి ఆదుకుందా అని అడుగుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి (మైకు లేకుండా) : మీరెంత చేశారో, దానికన్న ఎక్కువగానే అక్కడి ప్రభుత్వం వారు చేశారు తప్పు, మీరు గొప్పలు చెప్పుకుంటే ఇక్కడ వినడానికి ఎవరు సిద్ధంగా లేరు. మీరు రూ.4,250కోట్లు ఇస్తే దానికి 25శాతం ఎక్కువగానే వారు జమ చేశారు. వారు కూడా ఇస్తున్నారు. నా పేరు వచ్చింది కాబట్టి నేను మాట్లాడడం జరిగింది.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : గతంలో ఎన్నికల సందర్భంగా చెప్పినటువంటి హామీలు ఏమిటంటే, ఎవరైతే పంట రుణాలు బ్యాంకుల నుండి తీసుకున్నారో, ఆ రుణాలన్ని మాఫీ చేస్తామనే మాట

చెప్పాం. కానీ, రైతుల యొక్క కష్టాలను గమనించినటువంటి మా ముఖ్యమంత్రి గారు కేవలం పంట రుణాలనే కాకుండా బంగారం కుదువబెట్టినటువంటి రుణాలను కూడా మాఫీ చేసినటువంటి ఘనత మా ప్రభుత్వానిది. మొన్న ఆదిలాబాద్‌లో సోయా విత్తనాలు మొలకెత్తలేదంటే తిరిగి విత్తనాలు ఇచ్చినటువంటి ఘనత కూడా మా ప్రభుత్వానిదే. అదే విధంగా మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కొరకు రూ.400కోట్లు ఇచ్చినటువంటి ఘనత మా ప్రభుత్వానిదే. తెలంగాణ రైతాంగం కొరకు ఏ ప్రాంతంలో ఏ పంట పండిస్తే లాభసాటిగా ఉంటుందనే విషయమై భూసార పరీక్షలు నిర్వహించి, పరీక్షల ఆధారంగా వారందరికీ సరైన గిట్టుబాటు ధర లభించే విధంగా సరైన పంటలు వేసుకునే విధంగా ఏర్పాటు చేసుకొనే సౌకర్యం కలుగజేస్తున్నాం.

తెలంగాణ రాష్ట్రంలో బీదరికం ఉండొద్దని ఎస్సీ/ఎస్టీల కొరకు, అలమటిస్తున్న దళితులను ఉద్ధరించాలనే ఉద్దేశ్యంతో మూడు ఎకరాలు ఇచ్చినటువంటి ఉదంతం ఆనాటి నుండి ఈనాటి వరకు వింటూనే ఉన్నాం తప్ప, ఒక్కనాడన్నా దళితులకు భూమి ఇచ్చినటువంటి ఉదంతం ఉందా? అధ్యక్షా. మీరే ఆలోచన చేయండి. ఎందుకొరకంటే, వ్యవసాయంలో బాగా మెలకువలు తెలిసినటువంటి దళితులు వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో మా ప్రభుత్వం దళితులకి మూడెకరాల భూమిని ఇస్తామని చెప్పాం. అందుకనే ఆగష్టు 15వ తేదీన గోల్కొండ సాక్షిగా మూడెకరాల స్థలం ఇచ్చామనే మాట తెలంగాణ ప్రభుత్వం చెబుతున్నది. ఇంకా నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగుతుందనే విషయాన్ని తెలియజేస్తున్నాము. ఏదైనా గ్రామంలో ఎస్సీ/ఎస్టీలు వ్యవసాయ నైపుణ్యం కలిగి ఉండి వారు భూమి లేకుండా ఉన్నట్లయితే, ప్రభుత్వ భూములు లేకున్నప్పటికీ ప్రైవేటు భూములు కొనుగోలు చేసైనా వారిని ఆదుకోవాలనే సంకల్పంతో వారికి ఈ బడ్జెట్‌లో నిధులను కేటాయించడం జరిగింది.

1.20 మ. ఇదే కాకుండా, ఎస్సీలకు కొత్తగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి పథకం. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఈ పథకం గురించి ఆలోచించలేదు. మేము కూడా ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలంటే చాలా భయంతో ఉండే పరిస్థితి ఉండేది. అందుకొరకు, ఆ విషయాన్ని మా ముఖ్యమంత్రి గారు గమనించి ఎవరైతే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సిక్కు మతస్థులున్నారో వారి ఆడపిల్లల యొక్క పెళ్లిళ్లను జరిపించే బాధ్యత మా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుంది. దానికనుగుణంగా ఒక్కొక్క ఆడపిల్ల పెళ్లికి రూ.51,000/లను ఇచ్చే కార్యక్రమాన్ని ఈ బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది. ఎందుకంటే ప్రతిపక్షనాయకులకు ఈ ప్రభుత్వం చేసే మంచి పనులు కనపడడం లేదు. ఎల్.ఓ.పి గారు మాట్లాడుతూ ప్రభుత్వం చేసే మంచి పనులన్నింటికి మేము సహకరిస్తామని అన్నారు. ఇన్ని కార్యక్రమాలున్నాయి.

ఈరోజు విద్యుత్తు విషయంలో కూడా విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి గతంలో విద్యుత్తుకు సంబంధించిన ఎన్ని ప్రాజెక్టులు ఆంధ్రాకు తరలిపోయాయో మీకు తెలుసు. ఇక్కడున్న బొగ్గును ఏ విధంగా తీసుకుపోయారో అనే విషయం మీకు తెలుసు. కాని, ఇప్పుడు నాణ్యమైన విద్యుత్తు రావాలంటే కేవలం గ్యాస్ ఆధారిత ప్రాజెక్టుల ద్వారానే నాణ్యమైన విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. అదే విధంగా, సూర్యరశ్మి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు ద్వారానే నాణ్యమైన విద్యుత్తు లభించే అవకాశం ఉంటుందని భావించి ఆ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి పాలమూరు జిల్లాలో సోలార్ ఎనర్జీని ఉత్పత్తి చేసే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఘనత మా తెలంగాణ ప్రభుత్వానిదేననే విషయాన్ని కూడా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మరొక విషయం, ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ అంకెల గారడీ అని చెప్పడం జరిగింది. అంకెల గారడీ చేసే ప్రభుత్వం కాదు మాది. ఇది నికార్సైన బడ్జెట్. నాకు మొదట నుండి బడ్జెట్ అంటే కూడా తెలియకపోయేది. నేను మలేషియాకు ట్రైనింగ్ కోసం వెళ్లాను. అక్కడ బడ్జెట్ మీద మంచి ప్రసంగం చేసి రాబడి ఎలా ఉంటుంది, పోకడ ఎలా ఉంటుందనే దాని మీద బాగా తర్ఫీదు పొందాను.

అందుకొరకే, ఎల్ఓపీ గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మనకు పన్నుల ద్వారా రూ.35,000 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేయడం జరిగింది. అదే విధంగా, కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్నుల నుండి రాష్ట్ర వాటా దాదాపు రూ.9,749కోట్లు అంచనా వేయడం జరిగింది. అదే విధంగా గనులు, అడవులు, మినరల్స్ ద్వారా వచ్చేది రూ.13,242 కోట్లుగా అంచనా వేయడం జరిగింది.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, సుధాకర్‌రెడ్డిగారు తెలంగాణ రాష్ట్రసమితి సభ్యునిగా మాట్లాడుతున్నాడా లేక ఆర్థికశాఖా మంత్రిగా జవాబు చెబుతున్నాడా అనేది నాకు అర్థం కావడం లేదు. ఎందుకంటే, సీక్రెట్‌గా ఉండవలసిన ఫిగర్స్ కూడా ఆయన చెబుతున్నాడు. We are free to talk anything. That is our democratic right. ప్రశ్నలు అడిగే హక్కు మీకున్నది, మాకున్నది. ఈ బడ్జెట్‌లో నేను రెండు, మూడు ప్రశ్నలడిగాను. వాటిని కూడా నేను మీకు పంపించాను. వాటికి జవాబును ఆర్థికశాఖామంత్రిగారు ఇవ్వాలి.

ఆయన ఇచ్చినపుడు దానికి మేము క్లారిఫికేషన్‌ను అడుగుతాము. కానీ, సభ్యులు మధ్యలో జవాబులిస్తే దానికి ట్రుచ్ఛిజ్జీడఉండదు. కనుక సభ్యులు ఎలా మాట్లాడాలో ఆ విధంగా మాట్లాడాలి. మీరు మమ్మల్ని క్రిటిసైజ్ చేసినా మాకు ఎటువంటి బాధ ఉండదు. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రయత్నాలు మీరు చేయండి.

శ్రీ కె. యాదవరెడ్డి : అధ్యక్షా, కంటెంట్సులో తప్పు లేదు. శ్రీనివాస్‌గారు ఇలా అంటున్నారని అనడం ఆయన మానుకుంటే సరిపోతుంది.

శ్రీ పాతూరి సుధాకరరెడ్డి : అధ్యక్షా, ఇంతవరకూ వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడం జరిగింది. దాని తరువాత మా ముఖ్యమంత్రిగారి స్వప్నం కె.జి. నుంచి పి.జి. దాకా ఉచిత విద్య. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే మంచి విద్యను అందించాలనే భావనతో మా ముఖ్యమంత్రిగారున్నారు. దానికి అనుగుణంగానే విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రూ.10,956కోట్లను ఈనాడు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అందులో ప్రధానంగా, ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఉండాలనే ఉద్దేశ్యంతో రూ. 9,335.13 కోట్లు కేటాయించే అవకాశం కలిగింది. అదేవిధంగా ఉన్నతవిద్యలో ఈరోజు మన రాజన్న ఇచ్చిన లెక్కలలో డ్రాపవుట్స్ రేట్ కూడా తెలంగాణ ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని నిరూపించడానికిఉంది.

తెలంగాణ ప్రాంతంలోని పిల్లలు బడికి దూరం అవుతున్నారు, వారు దూరం కాకుండా ఉండడానికి తగిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందనే విషయం కూడా బడ్జెట్ ప్రసంగంలో పొందుపరచడం జరిగింది. ఎందుకంటే, పూర్వపు రోజుల్లోనేను కూడా గమనించాను. మా ఊరిలో ఎవరైనా బడికి పోకపోతే మాత్రం స్కూల్‌లోని ఉపాధ్యాయుడు వెంటనే చప్రాసీని పిలిచి, ఏమయ్యా, అవతల ఉన్న రామయ్య పిల్లవాడు స్కూలుకు ఎందుకు రావడం లేదు, ఈ పాతూరు క్రిష్ణయ్య కొడుకు ఎందుకు రావడం లేదు అనే రీతిగా పిల్లలను పిలిపించుకొని మాట్లాడే విధానం మనందరికి తెలుసు. అటువంటి రీతిగా నేడు డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి లేక నివారించడానికి ఈ ప్రభుత్వం ఈరోజు ఎన్నో చర్యలు తీసుకుంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అందుకొరకే ప్రాథమిక విద్య అత్యంత ప్రాధాన్యం ఉండే రంగం కాబట్టి దాదాపు రూ.10,000కోట్లు విద్యాశాఖ ఖర్చు పెట్టే అవకాశం వచ్చింది. ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను సద్వినియోగం చేసుకునే రీతిగా ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నాం. ఈరోజు పాఠ్య పుస్తకాలను కూడా మార్చడం జరుగుతోంది. అదే విధంగా, పరీక్షల సంస్కరణలను కూడా తీసుకువచ్చి మంచి ఫలితాలు కలిగిన రాష్ట్రంగా రూపకల్పన చేయడానికి ప్రయత్నం జరుగుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఉదయమే కె జి టు పిజి అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి ఉచితంగా నాణ్యమైన విద్యను నిర్భందంగా అందించాలనే ఒక ప్రయత్నం చేస్తున్నాం. కాబట్టి ఆ పథకం న భూతో న భవిష్యత్ అన్న రీతిగా ఉండాలి కాబట్టి బాగా సమాలోచనలు చేస్తున్నాం. అందుకొరకే పెద్ద, పెద్ద విద్యావేత్తలతో సమాలోచనలు చేస్తున్నాము. విదేశాలలో ఉండేటటువంటి వారితో కూడా సంప్రదింపులు చేసే అవకాశం ఉన్నది.

గతంలో జరిగిన విషయం నాకు జ్ఞాపకం వస్తుంది, స్వర్గీయ శ్రీ ఎన్.టి రామారావు గారు శ్రీ కోనేరు రామకృష్ణారావు గారి అధ్యక్షతన ఒక కమిటీని వేసి విద్యా శాఖలో సంస్కరణలను తీసుకురావాలని ప్రయత్నం చేశారు. అదే మాదిరిగా ఇప్పుడు మా చంద్రశేఖరరావు గారు కూడా కెజి టు పిజీ వరకు ఉచిత విద్యను నిర్భంధంగా నాణ్యమైన విద్యను అందించాలనే తలంపుతోటి ఈ పథకాన్ని ప్రవేశపెడుతున్నామనే విషయాన్ని ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా, ఎస్సీల కొరకు కొన్ని విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగింది. ఈరోజు కల్యాణ లక్ష్మి అనే పథకంలో ఎస్సీల కొరకు రూ.150కోట్లను విడుదల చేసి ఈ సంవత్సరం నవంబర్ నుండే పెళ్లీడు కలిగిన ఆడపిల్లలు ఎవరైతే పెళ్లి చేసుకుంటున్నారో, ఎస్సీలకు రూ.150కోట్లు, ఎస్టీలకు రూ.80కోట్లు, మైనార్టీలకు రూ.100కోట్లు చెల్లించే అవకాశం కల్పించాము.

1.30 మ.

ఇటువంటి వినూత్నమైన, విప్లవాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వం యొక్క ఆలోచన ఉండాలి. మేము ప్రతిపక్షనాయకులను మొదటినుం ఒక్కటే కోరుతున్నాము, మీరంతా కలిసి వచ్చినట్లయితే మీరన్నట్లు తెలంగాణను, బంగారు తెలంగాణగా మాత్రమే కాదు, వజ్రాల తెలంగాణగా మార్చాలనే భావన మాలో ఉన్నదనే విషయాన్ని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా, సాంకేతిక విద్య మరియు ఉన్నత విద్యారంగంలో కూడా విప్లవాత్మకమైన మార్పులు రావాలి. గతంలో కూడా మనమంతా చూశాము. సాంకేతిక విద్యారంగంలో కొన్ని

లోటుపాట్లుండడం వల్ల నేడు సరైన వొకేషనల్ విద్యను అందించలేకపోతున్నాము. దానిపై మా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వృత్తివిద్యను పాఠశాల స్థాయి నుంచే ప్రారంభించినట్లయితే విద్యార్థులు మెట్రిక్యులేషన్‌కు చేరుకునేసరికి వారివారి వృత్తుల్లో ప్రావీణ్యతను సంపాదించడానికి అవకాశముంటుంది. మా ప్రభుత్వం చేసే విద్యా సంస్కరణల్లో ఈ అంశం కూడా ఒక భాగమని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను. సాంకేతిక విద్య కొరకు సుమారు రూ. 333 కోట్లు నేడు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్‌కు సంబంధించి కేవలం ఒక సంస్థ మాత్రమే మన రాష్ట్రంలోని బాసరలో ఉంది. బాసరలో ఉన్న ఆ విద్యా సంస్థను గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల మన తెలంగాణలో ఉన్న విద్యార్థులు ఆగమాగమయ్యే పరిస్థితి వచ్చింది. బాసరలో ఉన్న ఆ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఆ విద్యా సంస్థ నిర్వహణ ఏ విధంగా జరుగుతుందనే విషయాలను తెలుసుకోవడం కోసం విద్యాశాఖ మంత్రిగారితోపాటు మేము స్వయంగా బాసరలో ఉన్న ఆ విద్యాసంస్థను ఈ మధ్యనే సందర్శించడం జరిగింది. ఆ విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థుల యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా నిధులను బడ్జెట్‌లో కేటాయించడం జరుగుతుందని వారికి భరోసా ఇచ్చిన మాటను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆ సంస్థకోసం సుమారు రూ. 119.63 కోట్లు, పాలిటెక్నిక్ సంస్థలను పటిష్టపరచడానికి రూ. 100 కోట్లు ఖర్చు చేస్తున్నామనే విషయాన్ని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ క్రింద ఇంటర్ విద్యను మరియు పాలిటెక్నిక్ సంస్థలను పటిష్టపరచడానికి ఇతోధికమైన సహాయం అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తమరిద్వారా నేను సభకు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగింది కానీ వాటికి సరైన నిధులను కేటాయించలేదు. నేను ఎన్నో సంవత్సరాల నుంచి చూశాను, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సుమారు రూ. 170 కోట్లు కేటాయించిన ఘనత కేవలం మా ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను. నేను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లినపుడల్లా, 'సార్, మాకు గ్రాంట్లు లేవు, జీతాలు లేవు, మేము నానా అవస్థలు పడుతున్నాము' అనే మాటను వారు చెబుతూ వచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బోధించే ప్రొఫెసర్లకు, బోధనేతర సిబ్బందికి ఎటువంటి సమస్యలు లేకుండా, వారికి స్వతంత్ర ప్రతిపత్తి జరిగేవిధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రూ. 170 కోట్లు కేటాయించడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మరొక విశ్వవిద్యాలయం కాకతీయ విశ్వవిద్యాలయం. ఆ విశ్వవిద్యాలయానికి రూ.47.88కోట్లు రిలీజ్ చేస్తున్నాము. డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయానికి రూ.5.74కోట్లు, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి రూ.10కోట్లు, తెలుగు విశ్వవిద్యాలయానికి రూ.6.75కోట్లు, ద్రవిడ విశ్వవిద్యాలయానకి రూ.3.22కోట్లు, తెలంగాణ విశ్వవిద్యాలయానికి రూ.24.16కోట్లు, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి రూ.19.16కోట్లు, శాతవాహన విశ్వవిద్యాలయానికి రూ.12.41కోట్లు, పాలమూరు విశ్వవిద్యాలయానికి రూ.8.94 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం ఎన్నడైనా చూశారా? విశ్వవిద్యాలయాలను పటిష్టపరిచి, నాణ్యమైన విద్యను అందించి తద్వారా విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలను కల్పించాలనే తలంపుతో మాప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు ఇంత బడ్జెట్‌ను కేటాయించడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను.

ఇటువంటి కార్యక్రమాలేకాక నేడు చెరువుల గురించి కూడా ప్రస్తావించవలసిన అవసరముంది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్ననే చత్తీస్‌గఢ్ రాష్ట్రం వెళ్లినపుడు 12 మరియు 13వ శతాబ్దం, కాకతీయులనాటి కాలంలో చెరువులయొక్క పునరుద్ధరణ ఎలా ఉండేదనే విషయం ఆ ప్రాంతంవారికి తెలియజేస్తే, వారు కూడా స్పందించి ఆ విధంగానే చేయాలనే తలంపు వారికి కలిగింది.

అందుకొరకు నేడు చెరువులను పునరుద్ధరించడం కోసం సుమారు 9 వేల చెరువులను రూ. 2 వేల కోట్లతో పునరుద్ధరణ చేస్తున్నాము. ఆ రోజుల్లోమేము ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్కరం చొప్పున స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలను నిర్వహించి కాలువలు త్రవ్విన ఉదంతం నాకు జ్ఞాపకం వస్తోంది. మా ఇరిగేషన్‌శాఖా మంత్రి, శ్రీ హరీష్‌రావుగారు చెబుతూ వస్తున్నారు, "ఎవరైతే స్వచ్ఛందంగా చెరువుల పూడికను తీయించుకుని, ఆ మట్టినంతా వారివారి పొలాలకు పంపించుకుంటారో, ఆ విధంగా స్వచ్ఛందంగా ముందుకు ఎవరైతే వస్తారో వారి పేరును ఆ చెరువుకు పెడతామనే" మాటలు ఆ రోజులను గుర్తుకు తెస్తున్నాయని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అందుకొరకు నేడు చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం వస్తోంది. తద్వారా రైతులకు భరోసా కలుగుతుంది. చెరువుల పునరుద్ధరణ జరుగుతుందనే ఆశతో రైతులంతా ఎదురుచూస్తున్నారు. ఈ డిసెంబరు నెల నుంచి వచ్చే సంవత్సరం

మే నెల వరకూ ఈ కార్యక్రమం ఆటంకం లేకుండా కొనసాగుతుంది. దీనిలో ఎటువంటి అవినీతి జరగడానికి ఆస్కారం లేదు. అవినీతి లేకుండా, ఆశ్రిత పక్షపాతం మచ్చుకు కనపడకుండా సరైన టెండర్ విధానం ద్వారా చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని మేము చేపడుతున్నాము.

అంతేగాక, పాలమూరు జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు లాంటి ప్రాజెక్టులను ఎన్నో సంవత్సరాలనుంచి ఊరిస్తూ వస్తున్నారు. కానీ, మా ప్రభుత్వ హయాంలో ఆ ప్రాజెక్టులన్నీ సస్యశ్యామలం చేసి జలకళతో నిండే విధంగా జూరాల నుంచి పాకాలకు ప్రాజెక్టు నిర్మాణాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేయాలనే సంకల్పంతో ఆ ప్రాజెక్టులకు బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది.

ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. అందుకొరకే, మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలనే సంకల్పంతో రూ. 100 కోట్లు ఖర్చుచేస్తున్నాము. కేవలం 459 మంది అమరవీరులను మాత్రమే ప్రభుత్వ అధికారులు గుర్తించారు. వారికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున ఇచ్చినట్లయితే రూ. 45.9 కోట్లు మాత్రమే ఖర్చవుతుంది. ఇంకా రూ. 50 కోట్లకు పైగా నిధులు మిగిలే అవకాశముంది. ఇంకా ఎవరైనా గుర్తించబడని అమరులుంటే వారి కుటుంబాలను కూడా మా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. తెలంగాణ సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరుల కోసం రూ. 100 కోట్లను కేటాయించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను సభ దృష్టికి తమరిద్వారా తీసుకువస్తున్నాను.

మా గ్రామంలోనే చూసినట్లయితే, గుక్కెడు మంచి నీటి కోసం మహిళలు బిందెను పట్టుకుని కిలోమీటరు దూరం పైగా వెళ్లడం జరుగుతోంది. మహిళలెవరూ ఆ విధంగా బిందెను ఎత్తుకుని మంచి నీటికోసం కిలోమీటర్ల దూరం వెళ్లరాదనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు వాటర్‌గ్రిడ్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. గుజరాత్ రాష్ట్రం వెళ్లి అక్కడున్న పరిస్థితులను చూసిరమ్మని చాలామంది చెప్పారు. కాబట్టి, మా పంచాయితీరాజ్ శాఖామంత్రి గుజరాత్ రాష్ట్రాన్ని పర్యటించి వస్తే, అక్కడ ఒక్కటే పాయింట్ ద్వారా నీటి పంపిణీ జరుగుతోంది. కానీ, మన రాష్ట్రంలో సుమారు 26 పాయింట్లు ద్వారా నీటిపంపిణీ చేసి ప్రతి ఇంటికీ నల్లాల ద్వారా నీటిపంపిణీ చేసే విధంగా ఒక పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత మా తెలంగాణ ప్రభుత్వానిదే అనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను.

ఈ సంవత్సరంలో ప్రవేశపెట్టిన వివిధ పథకాలను స్పృశించాలనే ఉద్దేశ్యంతో, మాప్రభుత్వ విధానం ఏమిటో ప్రజలకు తెలియాలనే సంకల్పంతో అన్ని అంశాలకు తగురీతిగా బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తూ వచ్చాము. ఈ సంవత్సరం వాటర్‌గ్రిడ్ కొరకు రూ. 2 వేలకోట్లు ప్రతిపాదిస్తున్నాము. కాబట్టి దీనికనుగుణంగానే ఎక్కడెక్కడ పాయింట్లు పెట్టాలి, ఎక్కడ నుంచి నీటిని తీసుకురావాలనే విషయంలో ప్రాథమికమైన సర్వే పూర్తవుతుంది. కేవలం ఈ వాటర్ గ్రిడ్ ద్వారా మాత్రమేకాక ఏవైతే నీటి పారుదల సౌకర్యం ఉండే ప్రాజెక్టులున్నాయో ఆ ప్రాజెక్టులలో పది శాతం నీటిని కూడా నేడు త్రాగునీటికి ఉపయోగించే ఘనత మాప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను.

నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్న ప్రజలున్నారు. వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో అక్కడకి క్రిష్ణానీటిని తీసుకువచ్చి, ఆ నీటిని శుద్ధిచేసి ప్రజలకు అందించాలని మేము ఆలోచిస్తున్నాము.

రంగారెడ్డి మరియు మెదక్ ప్రాంతమంతా పారిశ్రామిక ప్రాంతం కాబట్టి ఆ జిల్లాల్లో ఉన్న నీరంతా కలుషితమై విషంగా మారే పరిస్థితి వచ్చింది. కాబట్టి ఆ ప్రాంతాల్లో నివసించే గ్రామస్తులందరికీ వాటర్‌గ్రిడ్ ద్వారా నీటిసరఫరా చేస్తామని ఈ సందర్భంగా తమరిద్వారా నేను సభకు తెలియజేస్తున్నాను.

పంటరుణాల మాఫీ విషయం గురించి కూడా గతంలోనే స్పష్టంగా తెలియజేయడం జరిగింది. చివరగా, సంక్షేమ రంగం విషయానికి వస్తే, ప్రపంచంలో ఎక్కడైనా ఉన్నదో లేదో తెలియదుగానీ మారాష్ట్రంలో మాత్రం సంక్షేమ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులన్నీ కూడా ఆ రంగానికే కేటాయించే పరిస్థితిని తీసుకురావడం జరిగింది. తెలంగాణ ప్రాంతం ఎస్.సి., ఎస్.టి.,బి.సి. మరియు మైనారిటీలు ఎక్కువగా ఉండే ప్రాంతం. మన రాష్ట్రంలో ఎస్.సి.లు 15.4 శాతం మంది ఉన్నారు. వారంతా పేదరికంలో మగ్గుతున్నారు కాబట్టి వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో కొన్ని విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి వారి సంక్షేమం కోసం ఒక పథకాన్ని అమలు చేయడానికి సుమారు రూ. 1000 కోట్లు ప్రతిపాదిస్తున్నామనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను. వారికి ఒక్కొక్కరికి మూడెకరాల స్థలం ఇచ్చే ఈ పథకానికి ఈ సంవత్సరం రూ. 1000 కోట్లు కేటాయిస్తున్నాము. రాబోయే 5 సంవత్సరాలలో రూ. 50 వేలకోట్లు ఖర్చు చేసి దళితుల్లో ఒక్కరు కూడా బీదరికంతో మగ్గడానికి వీలులేని రీతిగా వారంతా ధనవంతులు

అయ్యే విధంగా ప్రణాళిక రూపకల్పన చేస్తున్నామనే విషయాన్ని తమరిద్వారా నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఎస్.టి.ల విషయంలో వారి జనాభా శాతానికి అనుగుణంగా ఎస్.టి.సబ్‌ప్లాన్ ద్వారా నిధులను కేటాయించడం జరుగుతుంది. ఎస్.టి.లు నేడు 9.34 శాతం మంది మన రాష్ట్రంలో ఉన్నారు. వారికి రావలసిన వాటా ప్రకారం ఎస్.సి.సబ్‌ప్లాన్ క్రింద రూ. 7,579.45 కోట్లు, ఎస్.టి.సబ్‌ప్లాన్ క్రింద రూ. 4,559.84 కోట్లు కేటాయించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

'మా బి.సి.నాయకుడు ఛైర్మన్ అయ్యారు కానీ మాకేమి చేశారు' అనే మాటను చాలామంది అంటున్నారు. అందుకొరకే, బి.సి.లను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో జనాభాలో 45 శాతం ఉన్న బి.సి.ల అభివృద్ధి కొరకు ప్లాన్, నాన్‌ప్లాన్ వ్యయం క్రింద రూ. 2,022 కోట్లు కేటాయించిన ఘనత కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే అనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. జనాభాలో 14 శాతంగా ఉన్న మైనారిటీలను ఆదుకోవడం కోసం రూ. 1,030 కోట్లు కేటాయించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను.

మహిళల భద్రత విషయంలో, మొన్ననే ఢిల్లీలో, నిన్ననే ఇఫ్లూ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో కూడా మహిళలపై జరుగుతున్న అకృత్యాల గురించి చూసినాము. అటువంటి అకృత్యాలు తెలంగాణ రాష్ట్రంలో జరగకుండా, ప్రత్యేకంగా హైదరాబాదు నగరం విశ్వనగరంగా రూపకల్పన జరుగుతోంది కాబట్టి అన్ని దేశాల ప్రజలు హైదరాబాదు వైపు చూస్తూ ఉంటారు కాబట్టి హైదరాబాదులో మహిళలకు రక్షణ ఉంటుందనే రీతిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే, ప్రత్యేకంగా శ్రీమతి పూనం మాలకొండయ్యగారి అధ్యక్షతన మహిళల భద్రతకోసం ఒక కమిటీని నియమించడం జరిగింది. ఆ కమిటీ ఇచ్చిన సిఫారసులన్నింటినీ ఆచరణలో పెట్టడానికి విశేషమైన కార్యక్రమాలను రూపొందించడం జరుగుతోంది. ఆర్.టి.సి. బస్సులలో వారికి రక్షణను కల్పిస్తున్నాము. కేవలం హైదరాబాదులోనే కాక, జిల్లాల్లో కూడా మహిళలకు రక్షణ కల్పించే విధంగా షి టీమ్స్‌ను ఏర్పాటు చేసిన ఘనత నేడు ఎక్కడైనా ఉన్నదా అని సభ్యులంతా గమనించవలసిందిగా నేను తమరిద్వారా కోరుతున్నాను. ఆ షి టీమ్స్‌ను ఏర్పాటు చేయడం వల్ల మహిళలకు నేడు భరోసా వచ్చింది. కాబట్టి, మా రాష్ట్రప్రభుత్వం మహిళల భద్రత కోసం ఇటువంటి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటోంది. భవిష్యత్తులో మహిళల భద్రత కోసం మరిన్ని చర్యలు తీసుకుంటుందని నేను సభకు తెలియజేస్తున్నాను.

ఎవరూ ఊహించని రీతిలో 'ఆసరా' పథకాన్ని ప్రవేశపెట్టాము. వృద్ధులు మరియు వితంతువులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో, వారి కాళ్లమీద వారు నిలబడాలనే సంకల్పంతో నెలకు రూ.1000 లు ఇచ్చే పథకాన్ని తీసుకువచ్చాము. వికలాంగులకు కూడా సుమారు రూ.1500 లు ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టాము. అనేకమంది చేతివృత్తులవారు, వెనుకబడిన తరగతులకు చెందినవారు, గ్రామీణ ప్రాంతాల్లో బి.డి.కార్మికులు ఉన్నారు. పెన్షన్ పథకం ద్వారా వారిని కూడా ఆదుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను. వృద్ధులు మరియు వితంతువుల పెన్షన్ల కోసం రూ.1,315 కోట్లు, వికలాంగుల కొరకు రూ.77 కోట్లు కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

వైద్యం విషయానికి వస్తే, రాబోయే రోజుల్లో ప్రతి జిల్లా ప్రధాన కేంద్రంలో ఉండే జిల్లా ఆసుపత్రిని నిమ్స్ ఆసుపత్రి తరహాలో అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేయబోతున్నాము. ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించడమే ప్రధాన కర్తవ్యంగా భావించి ఆసుపత్రులన్నింటినీ బలోపేతం చేయాలనే సంకల్పంతో రూ. 2,282.86 కోట్లు నేటి బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

గతంలో ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1,277.39 కోట్లు మాత్రమే కేటాయించింది. మేము దానిని రివైజ్ చేసి రూ. 2,282.86 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అంటే, సుమారు 130 శాతం నిధులను అధికంగా ప్రజలకు వైద్యంకోసం కేటాయించిన ఘనత మా తెలంగాణ ప్రభుత్వానిదే అని తమరిద్వారా నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పద్మశాలీ కులస్తులంతా పవర్‌లూమ్ కార్మికులుగా పనిచేస్తున్నారు. వారు గతంలో కొన్ని రుణాలను తీసుకోవడం జరిగింది. వారిని కూడా ఆదుకోవడం కోసం రూ. 1 లక్ష లోపు ఉన్న రుణాలన్నీ మాఫీ చేయడం జరుగుతుందని బడ్జెట్ ప్రసంగంలో పొందుపర్చడం జరిగింది.

చిన్న, మధ్యతరహా పట్టణాలన్నీ మంచి అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో రూ. 374.73 కోట్లు ఖర్చు చేస్తున్నట్లుగా బడ్జెట్‌లో పొందుపర్చడం జరిగింది. అంతేగాక, జిల్లాలనుంచి హైదరాబాదు నగరం వచ్చే అన్ని రహదారులను నాలుగులైన్ల రహదారులుగా మార్చాలని, రహదారులన్నీ అద్దం మాదిరిగా కనిపించే విధంగా రాబోయే రెండు సంవత్సరాలలో రూ. 10 వేల కోట్లతో ఆ రహదారులను నిర్మించడం జరుగుతుందని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రస్తుత సంవత్సరంలో వాటి కోసం రూ. 4 వేల కోట్లు కేటాయిస్తున్నాము.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ఆదుకోవడానికి మరియు బలోపేతం చేయడానికి సుమారు రూ. 250 కోట్లు నేడు

విడుదల చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తమరిద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. మొత్తం రూ. 400 కోట్లు ఖర్చుచేసి తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థకు వెయ్యి కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నామనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

మరొక విషయం, వర్షాలు ఎక్కువగా పడుతూండడం, అడవులు ఎక్కువగా ఉండడం మన బాల్యంలో మనమంతా చూశాము. అడవులు ఎక్కువగా ఉండడం వల్ల అప్పట్లో వర్షాలు బాగా కురిసేవి. గత 60 సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న ప్రభుత్వాల వల్ల ఎక్కడా కూడా అడవులు లేకుండా పోయాయి. అందుకొరకే, వర్షాలు కూడా లేకుండా పోయాయి. 'హరిత హారం' అనే పేరుతో తెలంగాణాలో పచ్చదనాన్ని పెంచేందుకు వచ్చే నాలుగు సంవత్సరాలలో 230 కోట్ల మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నాము.

ఈ పథకం కోసం రూ. 300 కోట్లతో కార్పస్ ఫండ్‌ను ప్రతిపాదిస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకూ ఫారెస్ట్ కాలేజి లేదు. హైదరాబాదు, వరంగల్, ఖమ్మం మరియు మహబూబ్‌నగర్ జిల్లాల్లో అడవి ఉన్నప్పటికీ కూడా ఒక్క ఫారెస్ట్ కాలేజి కూడా లేదు. కాబట్టి, ఈ సంవత్సరం ఫారెస్ట్ కాలేజి కొరకు బడ్జెట్‌లో రూ. 10 కోట్లు ప్రతిపాదించడం జరిగింది.

1.50 మ. అదే విధంగా, సాంస్కృతికవైభవం మా తెలంగాణ రాష్ట్రానికి వచ్చిందంటే అది ఆటపాటలతో వచ్చింది. ఈరోజు కళాకారుల వైభవాన్ని తలచుకుంటే, అది ఎంత చెప్పినా తక్కువే. వారందరినీ సరైన రీతిలో ప్రోత్సహించాలనే సంకల్పంతో వరంగల్ మరియు హైదరాబాదులలో తెలంగాణ కళా భవనాలను ఏర్పాటు చేసుకుంటున్న విషయాన్ని మీకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. వరంగల్‌లో కాళోజీ సాంస్కృతిక కేంద్రానికి రూ.17కోట్లు ప్రతిపాదిస్తున్నాం. హైదరాబాదులో గల ఇందిరాపార్కులో 11 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తెలంగాణ కళా భవన్‌ని నిర్మించాలని నిర్ణయించిన విషయాన్ని మీకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ సాంస్కృతిక సారధి అనే ఒక కొత్త పథకం ద్వారా సుమారు రూ. 11కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

మనం ఎక్కడికి వెళ్లినా చూశాం. శ్రీ వేంకటేశ్వరస్వామి మహిమ ఉన్న తిరుపతి-తిరుమల అభివృద్ధి చూశాం, దుర్గమ్మ తల్లి గుడి ఉన్న విజయవాడ అభివృద్ధి చూశాం అలాగే శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి ఉండే విశాఖజిల్లా, సింహాచలం అభివృద్ధి చూశాం. ఆ దేవాలయాలన్నీ ఏవిధంగా అభివృద్ధి చెందాయో చూశాం . కానీ మన ప్రాంతంలో ఒక్క గుడి కూడా అభివృద్ధి చెందలేదు. అందుకే మన తెలంగాణాలో ప్రతిష్ఠాత్మకమైన యాదగిరిగుట్ట గురించి ఆలోచన చేసిన ప్రభుత్వం మాది. టిటిడి తరహాలో యాదగిరిగుట్టను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అక్కడ 400ల ఎకరాలలో నృసింహ అభయారణ్యం పేరుతో పార్కులను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని తీసుకుంటున్నాం. ఈ దేవాలయానికి సంబంధించి ఈ బడ్జెటులో రూ.100 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

ఇక గృహ నిర్మాణం విషయానికి వస్తే – ఒక వినూత్నమైన రీతిలో ప్రతి ఇంట్లో రెండు పడక గదులు, ఒక కిచెన్, ఒక హాల్, ఒక టాయిలెట్ ఉండే గృహ నిర్మాణ కార్యక్రమం చేశాం . ఒక్కొక్క ఇంటికీ రూ.3.5లక్షలను కేటాయించాం. ఈ సంవత్సరం బడ్జెటులో దానికి రూ.1000కోట్లు ప్రతిపాదించాం. ఈరోజు విద్యుత్ రాయితీకి సుమారు రూ.3వేల కోట్లు ఖర్చు పెట్టాం . అధ్యక్షా, ఎన్ని విషయాలని చెప్పాలి, టైము సరిపోవడం లేదు. ఎంత చెప్పినా కూడా ఒడవని పుస్తకం ఇది. ఒక వినూత్నమైన రీతిలో బడ్జెటును రూపొందించడం జరిగింది.

అధ్యక్షా, ఉద్యోగుల విషయం మీకు తెలియంది కాదు. మీరే ఉద్యోగ సంఘ నాయకులుగా ఉంటూ వచ్చారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తెలంగాణ ఉద్యోగులందరికీ ఇన్సెంటివ్ ఇంక్రిమెంటు ఇస్తామని చెప్పడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు ఆగస్టులో ఉద్యోగులకు ఇంక్రిమెంటు ఇచ్చాం, సెప్టెంబరులో డి.ఏ. ఇచ్చాం, అక్టోబర్‌లో హెల్త్ కార్డులు ఇచ్చాం. నెల నెలా ఈవిధంగా ఉద్యోగులకు ఇస్తూ వచ్చాం. ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఇది. భవిష్యత్తులో ఉద్యోగుల సదుపాయాలను మెరుగుపరిచే చర్యలు తీసుకుంటాం. వచ్చే పిఆర్‌సి పరిస్థితి చూస్తే – ఇదేమి పిఆర్‌సి అని ఉద్యోగులు ఆశ్చర్యపోయే పరిస్థితి ఉంటుంది. ముక్కున వేలు వేసుకునే పరిస్థితి ఉంటుంది. గతంలో ఇచ్చిన ఫిట్‌మెంటుతో – ఇప్పుడు ఇవ్వబోయే ఫిట్‌మెంటును పోల్చుకుంటే అబ్బా ఇంత బాగా ఇచ్చారని అబ్బురపడిపోయే పరిస్థితి ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్: నవంబర్10, 2014న ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 1.55p.m. to meet again at 10.00 a.m. on Monday, 10th November, 2014.)

* * *

“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”